


పుష్పులమర్తి మాధవరావు శాస్త్రి
ఉపాధ్యాయుడు - సంస్కృత పాఠశాల,
తెనాలి





ప్రకాశకులు :
శ్రీ నవీన కన్యకాపరమేశ్వరి దేవస్థానము కమిటి
తెనాలి

[వెల ౦-౪-౦

భారతీ ప్రెస్, తెనాలి.

1941

మాతః శ్రీ విమర్శ

శ్రీదేవీచరణసహస్రపత్రశ్రీ

శ్రీవరివస్యాలక్ష్మి



గ్రథయిత

జమ్ములమడక మాధవరామశర్మ

శ్రీ

వీర భారతి

విశ్వమంతయు దేవీవిలాసములో శోభించుచున్నది. దేవీస్వరూపము నానాస్వభావములలో భాసించుచున్నది. ప్రపంచమంతయు నేదేని విధమున పరాశక్తి నారాధించుచున్నది. శ్రీదేవీతత్త్వమును భారతమహాపురుషులు హృదయమున ధరించినారు. బహిరావిష్కర మనుసరించుకొనినారు. విశ్వమునం దారోపించికొని యారాధించినారు. ఇతర దేశీయులు భారతీయులవలె శక్తిప్రభావవిశేషముల నవగాహము చేసికొనలేదు. భారతదేశమునందు వస్తుసముదాయమంతయు దేవీస్వరూపముగా భావింపబడుచున్నది. దేవ్యాయతనము లనేకములు వెలయుచున్నవి. భారతదేశమున నానావిధముగ పూజాసంప్రదాయములు శోభించుచున్నవి.

ఆంధ్రదేశమునందలి భక్తులనేకులు దేవీతత్త్వము ననేక విధముల నుపాసించుచున్నారు. వారందరును ధన్యులు. ఇతరులకును ధన్యత్వము నాపాదించుటకు దేవ్యుపాసకు లొనర్చిన విశిష్టచిహ్నము లనేకములున్నవి. అట్టి దేవిమందిరముల నారాధించి భక్తిభావముల నతిశయముగ చేసికొనినవార లనేకులున్నారు.

విశ్వరూపోపాసకుల వంశమంతట శ్రీ పరమేశ్వరి ప్రత్యక్షగా సాక్షాత్కరించినది. ప్రత్యక్షస్వరూపమున శోభించిన శ్రీదేవిని ప్రత్యక్ష మారాధించుచున్నారు. ఆరాధింపజేయుచున్నారు. చివరి సంపద్విభవములతో శ్రీ ప్రత్యక్షపరమేశ్వరిపూజలు తెలుగునాట విరాజిల్లుచున్నవి. వీని శోభా సమృద్ధివలన నాటి భవ్యజనులును దేవీశ్రద్ధ యుతులై

చినదనుట సత్యదూరముకాదు. ఇందు వైశ్యులుత్సుకు లగుట హేతువు. వారిపై లోకము కృతజ్ఞభావమును సూచింప వలయును. అట్టి వైశ్యశ్రేష్ఠులకు నాధన్యవాదములు.

ఆంధ్రదేశములో శ్రీకన్యకాపరమేశ్వరీ మహోత్సవము లతివైభవముగా జరుగుచున్నవి. మా యూరు (తెనాలి)పట్టణమున జరుగు మహోత్సవములందు విశిష్టతయున్నది. ఆవిశేషమును జూచి సంతసించువార లనేకులున్నారు. ఇచటి యుత్సవములు ఆదర్శప్రాయమున నున్నవి. కొందరు వీని ననుసరించు చున్నారు.

తెనాలి కన్యకాపరమేశ్వరీ మహోత్సవములు సర్వసామాన్యముగా దేవీశ్రద్ధను సంపాదించుచున్నవి. పరమేశ్వరి ఆలయమునకు సంబంధించిన సత్రము సన్నిహితముగా నుండుట, అందు దేవీప్రభావ ప్రసారములను విశదముచేయు వివిధోపన్యాసములు కావింపబడుట, వేలకువేలుజను లపారముదము వహించుచున్నారు. ప్రస్తుతము దేవీభక్తులగుున వైశ్యప్రముఖులు దేవీమందిరమును సత్రమును పూర్వాధిక మనోహరముగా జేసి కన్యకామహోత్సవముల జేయుంచు చున్నారు. ఈవిషయమున అచటి కమిటీవర్గమును అందలి కార్యదర్శులును నిర్వాహకులును ప్రశంసింప దగియున్నారు. శ్రీదేవీమహాత్మ్యమును వెల్లడించు విశిష్టపూజలు వైశ్యభక్తులచే జేయింపబడుచున్నవి.

శ్రీదేవీదీక్షానమస్యా భావనానుత్తరాధికారిత్వమును సంపాదింపజేసిన శ్రీశ్రీశ్రీ ౧౦౦౦౮ జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీమహాంతాచార్య మహాస్వామి పాదుల మహా

దేశనాకటాక్ష ప్రసృతి ఆశ్రీ విమర్శప్రకాశభావమున హేతువు. వినేయుల వినయభావమున స్తోత్రస్మరణీయపాదులు మహాదేశికోత్తముల మనుబీజములు బీజము. తదంతర్గ్రమే మను సమున్మిషితముగా నేనుత్సుకత్వము వహించితిని.

ఇచటి ప్రశ్న్యధర్మనియుక్తుల ప్రోత్సాహము ననుసరించి పరమేశ్వరీ సన్నిధానమున నవరాత్రములందు నేను శ్రీదేవీ వరివస్యావిశేషముల నుపన్యాసరూపమున జెప్పితిని. అవి గ్రంథరూపముగా నుండవలయునట మా యనేకసామాజిక మిత్రులకోరిక. ఆయుపన్యాసముల సారాంశము 'శ్రీ' రూపము వహించినది. దేవీభక్తుల సందర్భాటులో నుండునట్టి దేవీస్థానపు కమిటీవారు దీని ముద్రణవిషయభారమును సానుకంప్య పడి నావిమర్శకు ప్రకాశమిచ్చినచేత సత్త్వమును విశదముచేసినారు. కమిటీవారి యుక్తి సత్సంకల్పము ఆదర్శప్రాయమై విశిష్టభావమును ప్రకటము చేయుచున్నది. శ్రీకన్యకాపరమేశ్వరీదేవి యుక్తోధ్యాని సంపూర్ణవ్యక్తులను సంపాదింపజేయుగావుత మని సాంజలిస్తై సంప్రార్థనము చేయుచున్నాను.

శ్రీభాగవతీపరస్పర సామరస్యము లోకసభ్యాస్వాద్యము. మా 'శ్రీ' కి మా యూరి ననాలి 'భారతి' ... కాలమున వరకని సంపనంపదనిచ్చినది. 'భారతి' శ్రీ ప్రకాశమున ...గాస్మృతమని ... సమరసముగు విషయమువారి ననుగమించిన నాసంతోషము.

వృష. భాద్రపద
కృష్ణ షష్ఠి శుక్రవారము
12—9—1941

శ్రీ మాధవరామ శర్మ.

మా యీ శ్రీ ప్రకాశనమున్మేషమునకు

౧ అస్మన్మహాదేశికులు జగద్గురు శ్రీకల్యాణానంద భారతీ మహాంతాచార్య మహాస్వామి పూజ్యపాదుల కటాక్ష ప్రసృతి

౨ శ్రీదేవీనిత్యానుగ్రహము

౩ అస్మదీయమగు ఆత్మశ్రీసంస్కారము

౪ మా పితృపాదుల వాత్సల్యభరము

౫ శ్రీదీక్షాదక్షుల సంవాదభరవరభాషితములు

౬ ధార్మికపత్రికల కల్యాణసందేశములు

౭ తాంత్రికగ్రంథార్థములు

౮ అస్మద్గురుచరణసముపదిష్టతంత్రవ్యాఖ్యానములు

౯ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవీనిలయ ధర్మపాలనాధికారనియుక్తులు తెనాలి వైశ్యసమ్మాదయులు అను నవకము మూలాధారము

ఆదరముతో శ్రీ గ్రంథప్రకాశకులు శ్రీ విషయమునగల సకలాధికారములను మాయాయత్తము చేసినారు. మఱల శ్రీ ముద్రణమభిలషించువారు నన్నడుగవలయును.

శ్రీ మాధవరామ శర్మ
వైస్ ప్రిన్సిపాల్,
సంస్కృతకళాశాల, తెనాలి.

శ్రీ

[illegible]

తెలియుటకు ఏకోన్ముఖములగును. పరదేవీస్వరూప రహస్యము తెలిసినప్పుడే పరమానందము ప్రాప్తించుట ప్రమాణికులలో ప్రసిద్ధమై యున్నది. ప్రపంచమున గోచరమగునట్టి పదార్థమంతయు బ్రహ్మస్వరూపమే. సాధకుల చిత్తావలంబమునకై పరమాత్మ అనేక విభూతులను కల్పించి యున్నాడు. సర్వవిభూతులందును పరబ్రహ్మ సమానముగనే భాసించును. దర్పణము మణి జలము మొదలగు ఉపాధుల శుద్ధితారతమ్యానుసారముగా బ్రహ్మస్ఫురణములో కూడ తారతమ్యము భాసించును. ఉపాధిభేదమున ప్రతిబింబము భిన్నమైయుండుట సహజధర్మము. ఈ తరతమభావము ఉపాధిగతమే కాని బ్రహ్మగతము కాదు. ఆ బ్రహ్మస్ఫురణ తారతమ్యము ననుసరించి విభూతులలో తారతమ్యముత్పన్నమగుచున్నది. ఇత్యాది పరమార్థశాస్త్ర సిద్ధాంతము. ఆ యా ఉపాధులతో కూడుకొనిన బ్రహ్మచైతన్యము లోకమునకు ఉపాస్యము. వైకుంఠకైలాసములను ఉపాధిగా పొందిన శివకేశవాదులు ఉపాస్యులగుదురు. గుణత్రయముయొక్క సామ్యావస్థను ఉపాధిగా చేసికొని శ్రీభగవతి మహామాయాస్వరూపిణి సర్వోత్తమ విభూతియై రాజిల్లుచున్నది. ఆ భగవత్ విభూతిని ఉపాసించుటయే ముఖ్యము. ఈ విషయమై ఆగమశాస్త్రములలో విస్తృతములగు విశేషములున్నవి. ఈ విధముగా అఖిలభారతవర్షమున దేవి ఉపాసనా సంప్రదాయము అత్యంతము ప్రాచీనమై యున్నది. ప్రబలమై ప్రకాశించుచున్నది. అంతేకాదు శైవ వైష్ణవాది

(శ్రీ)

సంప్రదాయములలో కూడ శక్త్యుపాసన అఖండరూపముతో అనుస్యూతమై యున్నది. సూక్ష్మదృష్టితో పరిశీలించినచో ఈవిషయము విస్పష్టము కాగలదు. ప్రస్తుత విషయమును సాంగోపాంగముగా ప్రతిపాదించుటలో పురాణ తంత్రాది గ్రంథములు అనేకములుగా ప్రసిద్ధములై యున్నవి.

పరమేశ్వరుని ఆనందమయమైన శక్తియొక్క స్వరూప బోధకములైన మంత్రములు వేదములో అనేకములు గలవు. ఈ అఖండానంద స్వరూపమును సృష్టిగావించెడు శక్తికి 'అదితి' అని రహస్యనామముంచబడినది. ఆ అదితియే సర్వదేవతలకు కన్పడుచున్నది. ఆ అదితి గంధర్వ మనుష్య పితృదేవతాగణము లకు సంపూర్ణభూతమాతగను (శ్రీ) నామముగా చెప్పబడుచున్నది. ఆ (శ్రీ)శక్తి విశేషము ప్రకృతి సావిత్రి గాయత్రి సరస్వతి మొదలగు నామములచే స్పష్టము చేయబడినది. ఆ అదితి స్వరూపమును విస్తరించి ప్రకాశింపచేయు పుత్రులను ఆదిత్యు లని పేరు. ఆ అదితికి దితి సహోదరి. ఆ అదితి పుత్రులు దేవతలు. అదితి దితి స్పర్ధ. దైత్య విరోధులు ఆదిత్యులు. అసుర విరోధులు సురలు. ఇట్టి సంకేతముల ద్వారా శక్తి పాతమును పొందగల వారియొక్కయు శక్తి పాతము లను విచ్ఛేదము చేసికొనువారియొక్కయు పురాణ ములు నవీనముగా వర్ణింపబడినవి. సర్వాంతమున సర్వ శక్తులకును అదితియందే మాతృభావము కల్పింపబడినది సారాంశముగా గ్రహింపవచ్చును. వేదమంత్ర సమన్వయముతో చమత్కృతితో సూక్తములో శక్తి సాధ్యమైన విధముగా

శ్రీ

భావము చక్కగా చిత్రింపబడినది. ఇక ఋగ్వేదమున శ్రీ శక్తివాదమును స్థాపించునట్టి సూక్తము లనేకములు కలవు. యజుర్వేదమునకు సంబంధించిన అగ్నిచయనాఖ్య కాండములో యజ్ఞవేదికపై ఇష్టకములను పరచునట్టి మంత్రములలో శ్రీ విభూతి చెప్పబడుచున్నది. ఈ జగత్తును ఉత్పాదించునట్టి సర్వస్థానీయమగునట్టి విచిత్ర చిచ్ఛక్తిని సుమతిపదముచే చెప్పనగిన విశ్వజ్యోతిను నేనే. అగ్నిశక్తి ఏకవిధమే. ఆయినను బహువిధమైనది." "ఈ అగ్నిముఖములో అచటి సంవిధాన రమణీయత భాసించుచున్నది. బ్రహ్మాండంతటను అజ్ఞానాంధకారము ఆవరించినది. అప్పుడు పగలురాత్రుల భేదము లేదు. అప్పుడు నామరూపాత్మకము అది వ్యక్తము కాలేదు. అసత్పదార్థమును లేదు. కేవలము బ్రహ్మయే శాంతశివస్వరూపమున స్థిరమైయుండెను. అప్పుడు జగమునంతను ఉత్పాదించునట్టి పవిత్రమహాప్రాణమగు అక్షర తేజము ఉన్ముఖమైనది. దానినుండి సనాతనప్రజ్ఞ అనగా స్ఫురణ ప్రకటమైనది. ఈ విషయము శ్వేతాశ్వతరోపనిషత్తులో చెప్పబడుచున్నది. ఛాందోగ్యములో కూడ పరబ్రహ్మమునందు లీనమగుట శ్వేతకేతూద్దాలక సంవాదములో చెప్పబడినది. వేదముల సంహితలలో దేవతామయి యగు శక్తియొక్క స్పష్టమగు ఉపాస్యత్వము ప్రకటితమైనది. బ్రాహ్మణములలో ఆరణ్యకములలో బ్రహ్మచైతన్యముయొక్క శుద్ధశక్తి గాయత్రి సావిత్రి సరస్వతి మొదలగు నామములతో వ్యవహరింపబడినది. బ్రహ్మస్వరూపమును గాయత్రీ మంత్రగాన ద్వార

మును రక్షణచేయు శక్తికి గాయత్రి అని పేరు. ఆ ఆదిత్యుని
తేజస్సును భర్గస్సులో వ్యవహరించుచుందురు. గాయత్రీ
దేవియే భరణ రమణ గమనము [illegible] భర్గ[illegible]
తేజోమయము [illegible] మొదలగు నామములచే వ్యవహా-
రింపబడినది. విశ్వమాతయు ఆ దేవియగుటచే ఉపాస్యమగుచున్నది.
అందువలన గాయత్రి సావిత్రి యగుచున్నది. ఆ దేవియొక్క
బ్రహ్మానందము [illegible] ప్రసాదించునట్టి సరస్వతీ
నామమును సమకూర్చి[illegible]నది. ఆ బ్రహ్మశక్తి [illegible]
మగు ఆనందము [illegible] బ్రహ్మస్వభావ [illegible]
ప్రకటన చేయునది అగుటచే సచ్చిదానందము [illegible]
చున్నది. గాయత్రి దేవి [illegible] బ్రహ్మశక్తి [illegible]
నదిగనుకను [illegible]
వేదత్రయ సార[illegible]

శ్రీ [illegible]
దా[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
వేదాంత శాస్త్రమున [illegible]
నాదములు [illegible] శాస్త్రము[illegible]
చిన పారిభాషిక నామములు. [illegible] శాస్త్రము[illegible]-
శబ్దబ్రహ్మవాదములను [illegible] వాదమునను [illegible]

మాధవ

ములు. బీజబిందు నాదాంశములను సూచించునది పరాశక్తి. ఈసంపూర్ణ ఆకృతికి అధిష్ఠానదేవత యగు దేవి త్రిపుర యనబడుచున్నది. దీని సర్వాంశ వివరణము ప్రస్థానమును శ్రీవిద్యలో సుస్పష్టము. ఈ త్రిపురధామములలో అధిష్ఠానముగా నున్న పరాదేవియే ఆరణ్యక గ్రంథములలో సుభగ సుందరి అంబిక మొదలగు నామములచే వ్యవహరింప బడుచున్నది. ధర్మార్థ కామములను ఐశ్వర్యధర్మయశః శ్రీజ్ఞానవైరాగ్యములను దివ్యగుణములను ప్రధానము చేయునదియగుట సుభగ యనబడును. ఉపాసనావర్ణన మొనరించునట్టి సౌభాగ్యకాండ అథర్వవేద భాగముగా చెప్పబడుచున్నది. అచట నున్న మంత్రములలోని మూలార్థము యజ్ఞవిద్యావిషయముముగా నున్నప్పటికి వాని ఆధ్యాత్మికార్థము దేవి ఉపాసనా విషయికముగనే యున్నది. ఆమంత్రములతో సంబంధముగల పరశురామ కల్పసూత్రము ఆ అనుష్ఠానపద్ధతిని సూచించును. ఇట్టివనేకములు ఉపలబ్ధము లగుచున్నవి. జగదుత్పాదనము చేయు బ్రహ్మశక్తికి త్రిపుర యని పేరు. పరవస్తుబోధను కల్గు చేయునది అగుటవలన ఈనామము సార్థకము. శ్రీ విద్య అని రెండవ పేరు. బ్రహ్మచైతన్య స్వభావధర్మమగు శ్రీ శక్తిని బోధించునట్టి ఉపనిషత్తు లనేకములు కలవు. త్రిపుర త్రిపురాతాపిని దేవి బహ్వృచభావన సరస్వతీ హృదయ సీతాసౌభాగ్యలక్ష్మి కాంతితార అద్వైతభావ అరుణకాల శ్రీ విద్యాలంకారము లనెడు ఉపనిషత్తులు శ్రీ స్వరూప ప్రతిపాదకములు. కాళికాల శ్రీవిద్యాతారకములు

తంత్రశాస్త్రము గురించిన విమర్శలు సుప్రసిద్ధము [illegible]గా
విమర్శకులు తలచుచున్నారు. తదితరోపనిషత్తులవలె కాక [illegible]
ములు బ్రాహ్మణములందు నిక్షిప్తమైయుండి అవి వేదభాగము
లనుటలో సందేహము లేదు. త్రిపురతాపినీ ఉపనిషత్తులో
శ్రీవిద్యా పంచదశాక్షరీ మహామంత్రము ప్రతిపాదింపబడినది.
దేవీపూజలోని స్థూల సూక్ష్మ రూపములు అందు వివరింపబడి
నవి. గాయత్రీమంత్రమునకు శక్తిపరముగా అర్థమొసంగ
బడుట ప్రతిపాదింప బడినది. శ్రుతి ప్రతిపాదితములగు ఉపనిషత్తు
లలో సాక్షాత్కారముగా గోచరించు [illegible]. శ్రీవిద్యా
పంచదశీ మహామంత్రము నిర్దేశించబడిన శక్తి సాంప్ర
దాయములోని కాదిహాది విద్యాభేదములు - [illegible]
వివేచించుట [illegible]
[illegible] శ్రీవిద్యా
[illegible]
[illegible] శ్రీ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
సరము. [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]

వికి నాల్గు పాదములు కలవు. వానినన్నిటిని బుద్ధిమంతులగు బ్రాహ్మణుడు తెలియగలడు. కాని మూడు పాదములు గుహ గుప్తములై యున్నవి. మిగిలిన నాల్గవపాదమును మాత్రము మానవప్రాణి తెలియును. ఈవిధముగా ఋగ్వేదమునందు అనేక వివరణలు కలవు. మంత్రశాస్త్రమునందుగూడా వాక్కు, బ్రహ్మశక్తి పరాపశ్యంతి మధ్యమావైఖరులని నాల్గుపాదములు. మొదటిమూడును బుద్ధిమంతులకుగూడా గుహలలో గుప్తములై యున్నవి. వైఖరీవాణి మాత్రము మనుష్యులకు ప్రత్యక్షమగును. అర్థముకన్న వేరుకాని శక్తి సూక్ష్మమైన వాగ్దేవి. వ్యాకరణశాస్త్రములోని శబ్దబ్రహ్మ [illegible] శక్తికి పర్యాయపదము. శక్తిని సంగ్రహించుచు సౌభాగ్యభాస్కరాదులు అనేకవిధములగు సూత్రగ్రంథములు వెలువడినవి. బౌధాయన కల్పసూత్రములో శాక్తాచార విచారములు విస్తృతముగా చెప్పబడియున్నవి. మూలదత్త సంహితలోనున్న [illegible] శ్లోకములను పరశురాముడు సూత్రించినాడని చెప్పబడుచున్నది. పరశురామ కల్పసూత్రము శాక్తవిధాన రహస్యములను స్పష్టముచేయు ఉత్తమగ్రంథము. శాక్తసిద్ధాంతము [illegible] నట్టి అగస్త్యనిశక్తిసూత్రములు భగవచ్ఛక్తిసూత్రములు నాగానంద శక్తిసూత్రములు ప్రత్యభిజ్ఞాన శక్తిసూత్రములు శాక్త మీమాంసా దర్శనము శ్రీ విద్యారత్న సూత్రములు, శాక్త వాదమునకు సంబంధించిన సూత్రగ్రంథములుగా గ్రహింప తగియున్నవి. పైననిరూపించిన వైదికసూత్ర గ్రంథములను భాస్కరాచార్యాదుల భాష్యములును శ్రీతత్త్వమును తెలియ చేయునవియై ప్రసిద్ధిపొందియున్నవి.

శ్రీ

తంత్రగ్రంథములందు ప్రధానముగా శ్రీవిద్యా [illegible]
గోచరమగుచున్నది. పరమేశ్వరీస్వరూపము తంత్రగ్రంథము-
లందు ప్రధానముగా [illegible]
మహిమ చెప్పుచున్నది. శ్రీ[illegible] ఆగమశాస్త్ర-
ములయందు ఆవిర్భావము [illegible]
పత్తులలో పంచా[illegible] విద్యా[illegible]
బింబము [illegible]
ఆమ్నా[illegible]
[illegible]
విద్యా[illegible]
ఆచారనియమ[illegible]
చెప్పుచున్నారు. ఆ మార్గమునను[illegible]
రాగా బ్రహ్మవిద్య ప్రతి[illegible]
లందు [illegible]
రము[illegible]
మున బ్రహ్మవిద్య ప్రకటమగును. [illegible]
[illegible] ఆగమ ప్రతి[illegible] చెప్పబడెను. [illegible]
[illegible] స్వరూప[illegible] ఆగమ [illegible]
చున్నది. [illegible]
కాండద్వారా [illegible] స్వరూప[illegible]
జ్ఞానకాండద్వారా కేవల మోక్షస్వరూపము [illegible]
చున్నది. కాని [illegible] ఆగమములు [illegible]
ఏకార్థమును సంపాదించి వ్యవహా[illegible] సూత్రములను పరమార్థమును

మానవ

మును సంపాదించును. సామాన్యముగా ఆగమ గ్రంథములు ఆ యా దేవతలయొక్క ప్రధానవాదములను నిరూపించుచున్నవి. శైవ వైష్ణవ గాణాపత జైన బౌద్ధములు తమ తమ ఆగమ గ్రంథములతో నిరూపణముపొంది యున్నవి. అయినప్పటికి వాని యన్నిటియందును శ్రీ శక్తివాదము రూపాంతరమున ప్రవేశముపొంది కన్పడుచున్నది. శ్రీశాక్తమెచట ప్రధానముగా నిరూపింపబడినదో దానికి తంత్రమని పేరు. తంత్రగ్రంథములందు ఈక్రింది విశేషములు కూడ విస్పష్టము చేయబడును.

ఆ యా దేవతను సంబంధించిన స్వరూపము గుణము కర్మము మొదలగువానియొక్క పరిచింతనముండును. ఆ యా దేవతల మంత్రోద్ధారమును స్పష్టము చేయబడును. ఆ మంత్రానుసారముగా యంత్రము దేవతాధ్యానము దేవతోపాసనను సంబంధించిన పటలము పద్ధతి కవచము నామసహస్రము స్తోత్రము నియతరూపముతో నుండును. ఇట్టి తంత్రము లనేకము లున్నట్లు తెలియుచున్నది. కాని ఇప్పటికాలమున కొంతయే ఉపలబ్ధమగుచున్నది. తంత్రములలోని అభ్యాసములు సంప్రదాయములు మంతవ్యములు. సృష్టి ఆరంభము నుండి గురు శిష్య పరంపరలోనని గుహ్యోపదేశముగా నున్నవి. వీనికి ఆత్యంతికవినాశము కలుగదు. యుగధర్మానుసారమున తంత్రముల ఆదేశ మాది గురువులవలన సిద్ధగురువులవలన మానవులకు శ్రీ గురువులద్వారా ప్రకటనమగుచుండును. తన తల్లియొక్క జారత్వము తనకు తెలిసియున్నను పుత్రుడు

గుప్తముగా నుంచుదురుగాని స్పష్టమొనరింపరు. అట్టి తాంత్రి కులును తగిన అధికారి లేకపోయినచో తంత్రోపదేశమును ఉప దేశింపరు. సత్సంప్రదాయమున ఉపదేశముపొందిన శిష్యుడు తన సాధనసిద్ధిక్రమమున సిద్ధపదమును పొందును. అంతమున పూర్ణాభిషిక్తుడగును. సత్యయుగమునందు దేవతలకు హైమ వతీ ద్వారమున బ్రహ్మవిద్య ఉపదేశింపబడినది. త్రేతా యుగమునందు వశిష్ఠవిశ్వామిత్ర జనక పరశురామాది మహాత్ముల ద్వారా బ్రహ్మవిద్యోపదేశము కల్గినది. ద్వాపరయుగమున శ్రీకృష్ణుడు ఆగమవిద్య నుపదేశించినాడు. ఇప్పటి ఈ కలియుగమందు శ్రీపూజ అనేక వ్రతములు ఒనరింపవలసి నవిగా తెలియుచున్నది.

శక్తివిషయికమగు ఆగమశాస్త్రము మూడు సాధనా ములలో విభాగింపబడి చెప్పబడుచున్నది. సత్వరజస్తమోగుణముల ఆధారముగా ఆగమములని తంత్రములని డామరములని చెప్ప బడుచున్నవి. ఆ యా విభాగమందనేక గ్రంథములు కలవు. చతుష్షష్టితంత్రములందు అనేక వ్యావహారికములైన విద్యలు పారమార్థికవిద్యలును చెప్పబడుచున్నవి. ఈ తంత్రముల విచా రణలో వైదికము వైష్ణవము శైవము దక్షిణము వామము సిద్ధాంతము కౌలము అనఘ ఆచార భేదములు చెప్పబడు చున్నవి. వీనన్నిటిలోను అద్వైతసిద్ధాంతము శాస్త్రప్రద్యోతముగా నున్నది. తాంత్రికవిశేషములు సామయికములని కౌలములని మిశ్రములనియు విభాగింప బడుచున్నవి. సామయికములు వశిష్ఠ సనక శుక సనందన సనత్కుమార సంహితలుగా

మాధవ

శ్రీ

ఉన్నట్లు తలచుచున్నారు. ఈ విధింటిని ఆధారముగా చేసికొని భగవత్పాద శంకరాచార్యులు శ్రీవిద్యోపాసనము [illegible] మొనరించినట్లు తెలియుచున్నది. అవన్నియు [illegible] లభ్యములగుట లేదు. వైదికాచారము [illegible] చారము చివరిది. శక్తిపూజలో ప్రతి [illegible] ముఖ్యములైన [illegible] ములు అముఖ్యములని కొందరి సిద్ధాంతము. [illegible] పంచమకారములతో సంబంధించి యున్నది. [illegible] లేకనే చేయవలసిన ఆచారములు [illegible] హేతువులు. అవి నిందార్హములు. [illegible] నకు సంబంధించిన నిబంధనలు [illegible] అనేకములున్నవి. పైన చెప్పబడిన గ్రంథములకు భాష్యములు [illegible] వ్యాఖ్యానము లనేకములు కలవు. [illegible] శక్తివాద విశేషములు సులభముగ యున్నవి. [illegible] పొందిన అనేక మహాసీయులు మనోహరములగు స్తోత్రము లను ప్రకటించియున్నారు. వానియందును శ్రీ తత్త్వము తెలియతగి యున్నది. మార్కండేయ పురాణమును [illegible] కూర్మాది పురాణములలో శక్తివాదము విపులముగా [illegible] చున్నది. శ్రీ దేవీభాగవతము విస్పష్టముగా శక్తి [illegible] గోచరము చేయుచున్నది. ఇవియే కాక ప్రాచీన గ్రంథముల నన్నిటిని పరిశీలించి రచింపబడిన గ్రంథము లనేకము లున్నవి. ఉత్తరామ్నాయ విషయికమగు కాశ్మీర శైవాద్వైత గ్రంథ ములలో శక్తివాదము స్పష్టముగా కన్పడుచున్నది. [illegible] తంత్రాలోకము పరాత్రింశిక ప్రత్యభిజ్ఞాసూత్రము మాలినీ

శ్రీ

విజయము కామకళావిలాసము స్పందకారిక మొదలగునవి శక్తి తత్త్వబోధక గ్రంథములు. సిద్ధాంతము సామాన్యముగా సత్కార్యవాదము ననుసరించి యున్నది. ఈవాదము నందు [illegible] అనగా శక్తి పరిణామము ఆధారము చేసికొని ప్రవర్తించినదని చెప్పుట సిద్ధాంతమున్నది. ఆధునిక గురువులు సత్కార్యవాదమును మరల ప్రతిష్ఠాపించిరి. శ్రీ తత్త్వ చింతామణి గ్రంథమున ఈ సిద్ధాంతము [illegible] శ్రీ [illegible] స్పష్టముగా నున్నది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అనుసారి [illegible] యున్నవి.

[illegible] శ్రీ శక్తి [illegible] యున్నది. [illegible] [illegible] శక్తి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యున్నవి. [illegible] [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తంత్రములు [illegible] [illegible] [illegible] ఉపాసించిరి. ఈ [illegible] భారతదేశమందున శాక్త సంప్ర

దాయ

శ్రీ

దాయము మాత్రము ఇంకను రమణీయమగు రూపముతో నిలచి యున్నది. తంత్ర గ్రంథములందు శాక్తతంత్రములే ప్రసిద్ధములై యున్నవి. అన్ని దేవాలయములందును సవి శేషముగా నున్నవి. మహాశక్తియొక్క సగుణోపాసనాప్రాశస్త్య మును ప్రపంచమునకు భారతదేశము చాటి చెప్పినది. నేటికిని ఈ ఒక్క దేశమునందే శక్తి విద్యారహస్యము సజీవమై యున్నది. నిఖిల ప్రపంచమునకు ఉపాసనాశక్తిని ప్రసాదింపు గలది భారతదేశమొక్కటియే అనుట సత్యవచనము.

భారతీయపురాతత్వములను సంబంధించిన విషయముల వలె శక్తి ఉపాసనా విశేషముకూడ రహస్యముగా చెప్పబడి యున్నది. శక్తిని దేవీరూపమున ఉపాసించుట హిందూ గ్రంథములందు తరువాతికాలమున ప్రారంభమైనదని కొందరు అనుకొనుట అప్రమాణికము. మొహంజదారో హరప్పా మొదలగు స్థలములలో భూగర్భమున పరిశోధించి చూడగా అతిప్రాచీనకాలమునుండి భారతవర్షమున ప్రచారమందున్న మహాదేవీ ఉపాసనాపద్ధతి తెలియవచ్చును. భారతీయుల శక్తి వాదముతో సమానముగా ఈజిప్టునందు మిశ్రదేశమున స్పష్టముగా నున్నది. బ్రహ్మతత్వ మెట్టి సూక్ష్మమో అట్టి శక్తితత్వముకూడ సూక్ష్మమై యున్నది. నిర్విశేషమై యున్నది. ఈతత్వమును తెలియచేయుటకే అనేక విషయ ములు ప్రసరింపబడి యున్నవి.

మహాశక్తియొక్క స్వరూపమును తెలిసికొనుటకు మూడుపదార్థములను తెలియవలయును. శక్త శక్తి శబ్దములు

ఈ మూడును తెలియతగియున్నవి. సమర్థమగు దానికి శక్తము అని పేరు. సామర్థ్యమునకు శక్తియని పేరు. సమర్థము తన సామర్థ్యమును వినియోగించునో అది శక్యమగుచున్నది. అగ్ని దహనకర్మ శక్యము. శక్తము అగ్ని. అందలి దాహకత్వము శక్తి. తృణము మొదలగు నట్టివానిని గాల్చుట దహనకర్మ శక్యము. కాగా శక్తమనగా కారణమని శక్తియోగ్యతయని శక్యము కార్యమని తెలియవచ్చును. పృథివ్యాది పంచభూతములందును స్థావరజంగమాది సర్వపదార్థములందును శరీరేంద్రియములందును ఎట్టి కార్యమునకైనను యోగ్యత ఆవశ్యకము. ఏవస్తువైనను శక్తిరహితముగ యుండదు. అగ్ని చలిని పోగొట్టు శక్తికలదై యున్నది. జలము దప్పిదీర్చు శక్తి కలదై యున్నది. ఇట్లే సూర్యచంద్రులు నక్షత్రములు పర్వతములు వృక్షములు సర్వములు కూడ ఉపయోగపడును. చీమ మొదలు గజమువరకు స్తంబాదిపర్యంతము తమతమ శక్తితో పనిచేయుచు యున్నది. అగ్ని మండించు శక్తికలదై యున్నది. కర్పూరమునందు మండునట్టి శక్తి యున్నది. సంక్షిప్తముగా ఒకొక్క కార్యమునకు కారణము భిన్నభిన్న శక్తులను కలిగియున్నది. ఘటమునకు మట్టియే కారణము. దానియందు నానావిధ సూక్ష్మ సలిల శక్తులు ఒకే కార్యమును సాధించుచున్నవి. అట్లే ఈ విశాల బ్రహ్మాండమున ఏవస్తువును చూచినను శక్తి విరహితము కన్పడదు. సర్వవస్తువులందు నుండునట్టి శక్తియేమి? ఏవస్తువైనను శక్తిరహితముగ ఎల యుండుటలేదు? ఈ ప్రశ్నలకు సమాధానము చెప్పుదును అన్నిటను వ్యాపించియున్న

శక్తి ఒకటికలదని గ్రహింపవలయును. ఆనుశక్తియే సర్వ
పదార్థములందును కాచుకొనియున్నది. ఇదియే మూల
ప్రకృతియని బ్రహ్మయని పరమాత్మయని మాయయని అనేక
విధముల చెప్పబడుచున్నది ఇట్లు చెప్పబడునదియే మహాశక్తి.
శక్తియను నామము ప్రతిమానవునకును అనుభవమునందున్నది.
శక్తి శక్తము రెండును పరస్పరము భిన్నములని కొందరం
దురు. అభిన్నమని కొందరివాదము. భిన్నాభిన్నములని
వేరొకరివాదము. ఈవిషయమున ఆస్తిక దర్శనములందున
ఏకమతములేదు. శక్తియనునది ద్రవ్యగుణములు కావని
తార్కికులు చెప్పెదరు. శక్తిస్వరూపము సామాన్యముగా
లౌకిక ప్రత్యక్షవిషయము కాదు. కొన్ని కొన్ని విశిష్టకార్య
ముల ద్వారా ఆ స్వరూప మూహింపవలసియున్నది. ఈ
మహావిపుల విశ్వమునకంతటికిని సృష్టికర్త కారణము. ఆతడు
శక్తుడు. ఈ ప్రపంచనిర్మాణమునకు సమస్తమగు యోగ్యత
పరమాత్మయందున్నది. అదియే శక్తి. అట్టిశక్తి స్వరూపమాత్మ
అతిరిక్తముకాదు. ఒకేపదార్థము దృష్టిభేదము ననుసరించి భిన్న
భిన్నముగా కన్పడవచ్చును. పరమేశ్వరునకును పరమే
శ్వరశక్తికిని ధర్మధర్మి భావమున్నది. పరమేశ్వరుడు ధర్మి.
శక్తి ఆతని ధర్మము. ధర్మధర్ములకు భేదము లేదు.
అఖండమగు పరబ్రహ్మతత్త్వము ప్రపంచవిలాసమునకు ఉన్ము
ఖమై యున్నప్పుడు పరమేశ్వరశక్తిగా వ్యవహరింపబడును.
మోక్షఫలము నిచ్చునదై నివృత్తికి ఉన్ముఖముగా నున్న
ప్పుడు పరబ్రహ్మగా చెప్పబడుచున్నది. పరమాత్మసచ్చిదా

నందమయుడు. పరమాత్మశక్తియు సచ్చిదానందస్వరూపిణి. పరమేశ్వరునుండి శక్త్యావిర్భావము పొందగా త్రిలోకములు చతుర్దశభువనములు నుత్పన్నము లగుచున్నవి. ఆ శక్తి తిరోభావముపొందగా జగత్తు అభావరూపమగుచున్నది. వేదశాస్త్రములందు శక్తిపద ముపయోగింప బడినదని నిరూపింపబడినది. దేవి పరాశక్తి. ఈశ్వరి మూలప్రకృతి అనియు చెప్పబడుచున్నది. విజ్ఞానానందఘనమైన బ్రహ్మతత్వము అవ్యాహతము సూక్ష్మము గుహ్యము అగుటవలన ఆరూపము నానాప్రకారముల చెప్పబడుచున్నది. శ్రద్ధాపూర్వకముగా విజ్ఞానానందస్వరూపమైన మహాదేవిని ఉపాసింపవలయును. సమస్తజగద్రూపమై భాసించునది శక్తియే. అన్నిటియందును వ్యాపకమైయుండుటవలననే అది మహాశక్తియని పరాశక్తియని చెప్పబడుచున్నది. ప్రపంచమంతయు త్రిగుణాత్మకమై యున్నది. అట్లైనపుడు త్రిగుణాత్మకమైన తత్వమునే ఉపాసింపవలయును. పరాశక్తి త్రిగుణములతో కూడుకొని యున్నది. బ్రహ్మనిర్గుణము. అది ఉపాస్యముకాదు. అదిఅంతరము విజ్ఞేయము. శక్తి ఒక్కటియే ఉపాస్యము. శివకేశవాదుల నెవరెవరి నర్చించినను మహాశక్తినే ఆరాధించినట్లు అగును. గుణమయముగా నుండునట్టి ఏ దేవతారాధనమైనను శక్తియొక్క ఆరాధనమే యగుచున్నది. మహాశక్తియందు శబ్దవిధానము ననుసరించి స్త్రీత్వము భాసించునప్పటికి అచట ఏనియమమును లేదు. పరాశక్తి స్త్రీ యనికాని పురుషుడనికాని ఉపాసింపబడును.

శ్రీ

ఉపాసనచేగాని మానవుడు తరింపడు. మానవుని ఉపాసనవలన శక్తియొకటి సిద్ధమగుచున్నది. శక్తి అనేకవిధముల నుండవచ్చును. ఈవిషయముస్పష్టమే. ఆ యా శక్తులను సంపాదించుటకు ఆ యా దేవతల నారాధించుట లోకప్రసిద్ధము యున్నది. ఏశక్తియేని మహాశక్తియే అగుచున్నదని నిగూఢార్థము. "పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే" అను వచనానుసారముగ పరమేశ్వర సంబంధమైన ఆత్మశక్తి అనంతరూపములతో అవభాసించుచున్నది. ఉపాసకుల సౌలభ్యమునకు ఆ మహాశక్తి యొక్కటియే అనేకనామములతో చెప్పబడుచున్నది. ఆత్మశక్తి మహావిద్య పరాశక్తి త్రిపురసుందరి లలిత భట్టారిక మహాకాళి మహాలక్ష్మి మహాసరస్వతి మొదలగు నామములతో శక్తివిశేషమే నిరూపింప బడుచున్నది. శక్తి నుపాసించువారలకు శక్త్వము సిద్ధించును. నామరూపరహితమైన తత్త్వమును సాధకుడుపాసింపజాలడు. ఉపాసనఅనునది అంతరంగ కార్యము. అంతరంగము గుణమయము కావున గుణాత్మకమైన తత్త్వమే ఉపాస్యమగుచున్నది. పరమాత్మ తత్త్వము నిర్గుణము నిర్గుణాత్మకమని గ్రంథములు చెప్పుచున్నవి. అట్టిది ఉపాస్యము కాజాలదు. గుణరహితమునుండి గుణసహితముత్పన్నమగుటలో అఘటనఘటనా సమర్థమగు పరాశక్తియే హేతువు. ఆ పరమాత్మశక్తి వలన గుణమయమగు సృష్టికలుగగనే నామరూపము లావిర్భవించినవి. ఆత్మతత్త్వమునుండి వెలువడిన నామము మహామంత్రము. అది మొదటిసృష్టి. ఆత్మసృష్టి శక్తిరూపము పొందుచున్నది. కాబట్టి శ్రీశక్తి మంత్రము దేవతయని గ్రహింప

వచ్చును. నామమునకు రూపములేదు. రూపరహితమునుండి స్వరూపము వెలువడును. ఇందును ఆత్మశక్తియే హేతువు. శబ్దము సృష్టిప్రణాలికను కూడుకొని నానావిధమగు ధ్వన్యాత్మకత్వము పొందును. ఈధ్వని తత్వమంతయు పరమేశ్వరీ విలాసమే. సృష్టిప్రణాలికలో కూడుకొనిన శబ్దము రేఖారూపము పొందినది. ఆవిశ్వరూపముఅగు నాదమున బిందువు సముత్పన్నమై ఉచ్ఛ్వాసత్వముపొంది నానావిధసృష్టికి హేతువగుచున్నది. శబ్దముయొక్క గమనిక తరంగరూపముగా నుండునని ప్రమాణికులు చెప్పుచున్నారు. కదంబకోరకన్యాయమున సముద్రతరంగన్యాయమున ధ్వని ప్రవాహమును తాత్వికులూహించుచున్నారు. మొగ్గలవలె రేకులవలె కోణాకారములతో అనేక విధమున ఉచ్ఛ్వాసబిందువు మారుట సుప్రసిద్ధము. కావున శబ్దమునకు సృష్టిలోని ప్రణాలికలో బిందువు వృత్తము దళములు కోణములు ఏర్పడును. ఇవన్నియు రేఖల సముదాయములో సిద్ధము లగుచున్నవి. ఇట్లుద్భవముపొందిన శ్రీ తత్వము యంత్రరూపమును పొందుచున్నది. కావున పరమేశ్వరీశక్తి సర్వ మంత్రాత్మికము సర్వ యంత్రాత్మికము అగుచున్నది. నానావిధ రేఖల యొక్క తగిన ఆకారవిన్యాసము సుస్పష్టమగు రూపములు పొందును. ఆరూపమునందు దేవత అనుగతమైయున్నది. ఆరూపము ఏకరూపముననే ఉండునని అనుకొననక్కరలేదు. అనంతరూపములచట నావిర్భవించును. ఆమహాదేవి అనంతరూపాత్మికయై శోభించుచున్నది. సర్వ విద్యాత్మిక సర్వ తంత్రాత్మిక అయిన పరాదేవియొక్క విచిత్ర

మాధవ

విలాసము అత్యంతము హృదయంగమము. శ్రీ శక్తి శ్రీ విద్య అత్యంతము గంభీరము. అద్దాని యోగ్యత నిరూపించుట శక్యము కాదు. శ్రీ విద్యాంతర్గతములైన అనేక విషయము లున్నవి. వాని నిరూపణము లేక శ్రీ విద్యను నిరూపించుట అశక్యప్రాయము.

శ్రీవిద్యయే లలిత రాజరాజేశ్వరి మహాత్రిపురసుందరి బాల పంచదశి షోడశి మొదలగు నామములతో విఖ్యాతమై యున్నది. వీనియన్నిటికిని మూలతత్వ మొకటియే. ఈ చెప్పబడినవన్నియు అవస్థాభేదమునకు పరిచాయకములు. అనంత సంఖ్యాకములగు మంత్రములు కలవు. వానియందు కొన్నిటికి మహావిద్యలని పేరు. మహావిద్యలు పదియని ప్రసిద్ధి. దశ మహావిద్యలలో షోడశీవిద్యయే శ్రీ విద్యగా చెప్పబడు చున్నది. సాధారణముగా ఉపాసకులందరును తమ ఉపాస్య దేవతయే సర్వప్రధానమని సర్వ శ్రేష్ఠురాలని పరబ్రహ్మస్వరూపిణి యని అభిమానింతురు. ఈ భావనతో చూచినచో కాళి తార షోడశి మొదలగునవన్నియు సమానవిద్యలే. కావున విశేష నిరూపణమునకు ఆవశ్యకత లేదు. తమ తమ ఉపాస్య దేవతను సర్వప్రధానముగా తలచుట ఆయా దేవతాభక్తులకు సము చితమే. తదనుసారముగా కాళీభక్తునకు మహావిద్యలలో కాళీవిద్య సర్వశ్రేష్ఠముగా భాసించుట అనుచితము కాదు. కాని శ్రీ విద్యా ప్రాధాన్యవిషయమున విషయమింకను వేరుగా నున్నది. శ్రీ విద్యయొక్క మహాత్వము వాస్తవికము. అది కేవల భక్తికల్పితము కాదు. దశమహావిద్యలలో కాళీ

శ్రీ

విద్య తారావిద్య షోడశీవిద్య సర్వప్రధానములు. ఈమూడిటి నుండి తొమ్మిదివిద్య లుత్పన్నములైనవి. ఈతొమ్మిదియు వీనికి పూరకమైన విద్యయు కలసి దశమహావిద్య లగుచున్నవి. మూలభూతమగునది ఏకవిద్యయే. సర్వమూలభూతమైన విద్యయే శ్రీవిద్య యనబడుచున్నది. ఇదియే బ్రహ్మవిద్య. ఇదే బ్రహ్మమయీ విద్య. కాళీతారాదివిద్యలును షోడశీవిద్యయగు శ్రీవిద్యతో సంబంధించియున్నవి. కావున మొత్తముమీద దశమహావిద్య లందు శ్రీవిద్య సర్వప్రధానమని అంగీకరింపవచ్చును.

శ్రీవిద్యాశబ్దమున శ్రీత్రిపురసుందరీ మహామంత్రము. ఆ మంత్రమునకధిష్ఠాత్రియగు దేవత ఈ రెండును తెలియ బడుచున్నవి. సామాన్యముగా శ్రీశబ్దమునకు లక్ష్మి అని అర్థము. శ్రీవిద్యాప్రభావమును వర్ణించునట్టి గ్రంథము ననుస రించి చూడగా మహాత్రిపురసుందరియే శ్రీశబ్దమునకు ముఖ్యార్థమని తెలియుచున్నది. శ్రీలక్ష్మి మహాత్రిపురసుంద రిని చిరకాల మారాధించినది. అనేక వరదానముల పొందినది. తాను కేవలము శ్రీశబ్దముచే ఖ్యాతిని పొందవలయుననియు లక్ష్మి కోరుకొనినది. అప్పటినుండి శ్రీశబ్దమునకు మహాలక్ష్మి సిద్ధమైన అర్థముగా గ్రహింపబడుచున్నది. కాగా మహాలక్ష్మి అను అర్థము శ్రీపదమునకు గౌణము. శ్రీ అనగా మహాత్రిపురసుందరి దేవత. ఆమెను ప్రతిపాదించు విద్య అనగా మంత్రము శ్రీవిద్య అనబడుచున్నది. వాచ్య వాచకములకు భేదములేదు. కావున ఆమంత్రమున కధిష్ఠాత్రి యైన దేవతయు శ్రీవిద్యగా చెప్పబడుచున్నది. సామాన్య

ముగా శ్రీశబ్దము శ్రేష్ఠత్వమును బోధించును. గ్రంథాదిని వ్రాయు
నపుడు మొదట శ్రీశబ్దమును ప్రయోగించుట సంప్రదాయ
యున్నది. శ్రేష్ఠత్వములోని తారతమ్యానుసారముగా మూడు
నాల్గైదారు పర్యాయములు వరకు శ్రీశబ్దమును ప్రయోగించవ
వచ్చునని శాస్త్రములు ప్రమాణములుగా నున్నవి. ఇప్పటి
కిని ఆయా సంప్రదాయ ప్రవర్తకాచార్యులను ఐదారు వరకు
శ్రీప్రయోగ మొనరించుచున్నారు. కావున శ్రీశబ్దము
శ్రేష్ఠతను పూజ్యతను సూచించునది యని గ్రహించవచ్చును.
పరబ్రహ్మ సర్వశ్రేష్ఠుడు. బ్రహ్మవాచకమగుటను శ్రీశబ్దము
సూచించును. ఎవరెవరియందు విశేషముగా బ్రహ్మ
కళ అవభాసించునో వారు శ్రీశబ్దపూర్వకముగా వారి వారి
నామములచే వ్యవహరింపబడుచున్నారు. శ్రీవిష్ణు శ్రీరామ
శ్రీదుర్గ శ్రీకృష్ణ శ్రీగురు మొదలగు పదములలో ప్రకా
శము గోచరమగుచున్నది. సర్వాకారబ్రహ్మాత్మకమగు ఆద్య శ్రీ
శక్తి త్రిపురేశ్వరి సాక్షాత్ పరబ్రహ్మస్వరూపిణి యగుట
వలన కేవల శ్రీశబ్దముచే కూడ చెప్పబడుచున్నది. ఈ శ్రీ
అమృతా సతాం మొదలగు శ్రుతియు పరబ్రహ్మస్వరూపిణి
యగు శ్రీవిద్యను స్తుతిచేయుచున్నది. విశిష్టదేవతలను
ఆరాధించినచో పశుపుత్ర ధనధాన్యస్వర్గాది ఫలములు
సంప్రాప్తములగును. ఇట్లు ఆ యా దేవతల విశేషములను
చెప్పునట్టి శాస్త్రములు బోధించుచున్నవి. శ్రీవిద్యోపాస
కులకు లౌకిక ఫలమును సంప్రాప్తమగును. దానితో పాటు
ఆత్మజ్ఞాన ఫలమును కల్గును. అథర్వణ వేదపు ఉపనిషత్తులలో

శ్రీ

"పాంశాంకుశ ధనుర్బాణాసనానాం వేద సహోక్తసంభవం" అను వచనములో శ్రీవిద్యోపాసకునకు మోక్షప్రాప్తియను మగు ఫలమును లభించునని చెప్పబడియున్నది. ఆత్మ జ్ఞానికి సంప్రాప్తమగునట్టి మోక్షసిద్ధి శ్రీ ఉపాసకునకు కూడ నిశ్చయముగా లభించునని పరమార్థము. కావున ఫలైక్యమునుబట్టి శ్రీ విద్యయే బ్రహ్మవిద్యయని నిర్ద్వంద్వ ముగా సిద్ధాంతము చేయవచ్చును.

కొందరిట్లనుకొనవచ్చును. శ్రీ శంకరాచార్యుల వారిచే అనుసరింపబడి ఉపదేశింపబడిన "ఆత్మానాత్మ వివేచనా" అనుపదనానుసారముగా శ్రవణమనననాదుల నా చరించి నివృత్తిమార్గమును ప్రసరించుటయే ఉచితము. శ్రీ విద్యో పాసనాత్మకమగు కర్మకాండయందు ఏల ప్రవృత్తి కలుగవలయును? అని. ఇందుకు సమాధానమును క్రింద వివరించుచున్నది. ఆత్మజ్ఞాన ప్రాప్తికి శ్రవణమనననాదులు చెప్పబడుట సత్యమే. అయినప్ప టికి అవి అత్యంతము కష్టసాధ్యములై యున్నవి. అవి నిర్వికార వైరాగ్యమార్గములు. కోటికొకడుగాని సామాన్యుడు గాని తదధికారి కాజాలడు. తన పూర్వపుణ్యవశమున తాను సౌభాగ్య వశమున సద్గురుసన్నిధానమునందు సాంగ్యసంప్రదాయములో శ్రీ విద్యోపాసన లభించినట్టిన సామాన్యమానవుడు కూడ తన ఉపాసనా బలిమిచే శ్రీమాత శ్రీమహారాజ్ఞి కృపచే భిన్నముకానట్టి గురుకృపవలన శీఘ్రముగనే ఆత్మజ్ఞాని కావ చ్చును. శ్రవణమననమార్గమునందు ఒకప్పుడు పతనశంక యున్నది. శ్రీవిద్యోపాసనామార్గమున శ్రీగురురూపమున

మాధవ

శ్రీ

తన శక్తివిలాసముద్వారా బ్రహ్మవిష్ణు మొదలుగాగల యా
పేరులను పొందుచున్నారు. వారు ఆదిశక్తుల సాన్నిధ్యముచే
సృష్టిస్థితిలయ నిగ్రహానుగ్రహ రూపములగు పంచకృత్యములను
సంపాదించుచుందురు. బ్రహ్మాదులు తమతమ వారి శక్తు
లతో రహితులై అసమర్థులైనప్పుడు వారు ప్రేతములని చెప్ప
బడుచున్నారు. వారియందును బ్రహ్మ విష్ణు రుద్రులు
ఈశ్వరుడును ఈశాన్యుడును పాదములు. పైని సదాశివుడు
ఫలకముగా నుండును. మహాకామేశ్వరాంకస్థితయగు మహాకామే
శ్వరి ప్రకాశించుచుండును. కామేశ్వరీదేవికి నాల్గుభుజములు.
ఆ నాల్గుభుజములందును పాశము అంకుశము ఇక్షుధనుస్సు
పంచపుష్పబాణము లుండును. ఇట్టి రూపమును
ధ్యానింపవలయును. ఇట్టి స్థూలరూపమును ధ్యానించి
నప్పటికి వాస్తవస్వరూపము ఈవిధముగా తెలియవలయును.
36 తత్వములందు రాగము అనగా ప్రీతి అను తత్వము పాశము.
ఆరాగమును శ్రీమాత పాశరూపమున ధరించినది. క్రోధమే
అంకుశము. సంకల్పవికల్పాత్మకమగు క్రియారూపమైన
మనస్సు ఇక్షుధనువు. శబ్దస్పర్శరూపరసగంధములు పుష్ప
బాణములు. పాశము ఇచ్ఛాశక్తియని, అంకుశము జ్ఞానశక్తి
యని, బాణధనుస్సులు క్రియాశక్తి స్వరూపములని చెప్పం
బడుచున్నవి. పూర్వము చెప్పిన విధమున మహాకామేశ్వరుని
అంకమునందు పాశాంకుశాదులను ధరించిన పంచబ్రహ్మాస
నాసీనయైన మహాత్రిపురసుందరిని పూజించుట బహిర్యాగ
మనబడుచున్నది. అదియు అనేకపద్ధతులలో అనేక ప్రకార

ములలో విహితమైయున్నది. అంతర్యాగమే రహస్యపూజ
యనబడుచున్నది. రహస్యపూజావిశేషము గురుసన్నిధా
మున సంప్రదాయ విశేషముగా తెలియదగియున్నది. అట్టి
సంప్రదాయ విశేషముగా తెలుసుకొనిన ఆ అంతర్యాగమును
ప్రతిదినమునను ఏకాంతమున నుండి చిచ్ఛక్తిని ఆరాధించు
సాధకుడు సాధనలో సిద్ధుడగును. భక్తిని ఉపాసనాసౌభాగ్యము
కొరకు ఆత్మశక్తి యగు శ్రీవిద్యా స్థూలమును సూక్ష్మమును పర
మని మూడువిధములు ప్రసిద్ధమగుచున్నది. పరదేవతయొక్క
స్థూలమగు రూపము మంత్రస్వరూపమైన ఉత్తమసాధకులకు
ప్రత్యక్షమగును. ఇట్టి అనుభవము నిరంతరాభ్యాసము
లతో సాధించుకొన్నట్టి నిరతిశయ సౌందర్యము కలుగ గోచర
మగును. లోకోత్తరానందమయమగు తేజోరాశిగా ఉన్న ఆ
రూపమును సాధకుడు తన నేత్రములతో చూడగలడు. తన
హస్తములతో పాదములు స్పృశింపగలడు. పుణ్యవంతుడైన
సాధకులకు మంత్రాత్మకమగు రూపము గోచరించును.
అట్టి మహనీయులకు కర్ణేంద్రియమును వాగింద్రియమును
మంత్ర ప్రత్యక్షము కల్గును. మంత్రమయము అగు దేవత మంత్ర
వర్ణములలో అవభాసించును. దేవతయొక్క శరీరావయవ
ములను మంత్రవర్ణములలో భావించి మంత్రాత్మక స్వరూపము
కల్గియున్నట్లు గోచరము చేసికొని సాధకుడు ధన్యుడగును.
మంత్రధ్వని శ్రవణమున కర్ణేంద్రియమును మంత్రోచ్చారణ
మున వాగింద్రియమును ధన్యమగును. సర్వమంత్రములకును
మూలభూతమైన మాతృకా సరస్వతీరూపము మంత్రాత్మక

మాధవ

రూపమని చెప్పబడుచున్నది. మూడవది వాసనాత్మకమగు రూపము. మహాపుణ్యాత్ములైన సాధకులు మనోరూపమగు ఇంద్రియముతో ఆరూపమును గ్రహింతురు. ఆత్మశక్తి యగు జగన్మాతకు చైతన్యము స్వరూపము. ఆత్మచైతన్యము మనస్సుచే అనుభవింపబడును. ఉత్తమమధ్యమాధమరూపులగు అధికారుల తారతమ్యములనుబట్టి ఉత్తమమధ్యమాధమ రూపములైన ఈరూపములు ఉపాసనలో చెప్పబడుచున్నవి. వీనికిని అతిరిక్తముగా పరమేశ్వరీ రూపము కలదు. అది వాఙ్మనస్సుల కతీతము. కేవలము ముక్తులగువారే అనుభవమగు అహంతా రూపమున దాని ననుభవింతురు.

ఆత్మశక్తిరూపిణి అగు దేవత శ్రీవిద్య. ఆమంత్రమును ఉపదేశించిన సిద్ధగురువు శ్రీవిద్యామంత్రము ఈ మూటియందును అభేదబుద్ధిని భావించుట ముఖ్యమగు ఉపాసనా పద్ధతి. అభేదభావన సంపూర్ణమైనప్పుడు పరమసిద్ధి లభించును. అది శ్రీనాథాదుల గురుసంప్రదాయ క్రమభావము శ్రీవిద్యా గురువులందు సంక్రమించిఉండును. అట్టివారియందు శ్రీవిద్యాభేదము సిద్ధప్రాయమై యున్నది. అట్టిగురువుతోటి అభేదమును భావించినప్పుడు శిష్యుడుకూడ శ్రీవిద్యతోటి అభేదమును పొందగలడు. శ్రీవిద్యతోటి అత్యంతాభేదము సిద్ధించుటకొరకు గురుకృప అత్యంత మావశ్యకము కావున గురువుతోటి అభేదమును భావించుట నితాంత మావశ్యకమై యున్నది. ఘటకలశకుంభపదములు సమానార్థకములు. అట్లే గురుమంత్ర దేవతాపదములన్నియు ఏకార్థవాచకములని

చెప్పబడుచున్నది. శ్రీవిద్యలో పంద్రెండు సంప్రదాయము లున్నవి. శ్రీవిద్యోపాసకులు పంద్రెండుగురు ప్రసిద్ధులు: మనువు చంద్రుడు కుబేరుడు లోపాముద్ర మన్మథుడు అగ్ని సూర్యుడు ఇంద్రుడు స్కందుడు శివుడు, క్రోధ భట్టారకుడు. ఈతడే దుర్వాసముని. వీనియందు ప్రత్యేకముగా వేరువేరు సంప్రదాయములు కలవు. లోపాముద్రా మన్మథ సంప్రదాయములు ఇప్పుడు ప్రచలితములై యున్నవి. వానియందుకూడ మన్మథ సంప్రదాయము అనగా కామరాజవిద్య సర్వతో ముఖ్యమై యున్నది. కామదేవుడు నిర్వ్యాజమగు ఆరాధనచేసి శ్రీ మాతను ప్రసన్నను చేసికొనినాడు. ఇతర దుర్లభములగు వరములను ఆమె ఆతని కిచ్చినది. అందరి ఉపాసకులలో కామ రాజవిద్యకు శోభనత్వమును కూడా ఆమె ప్రసాదించినది. అప్పటినుండియు కామరాజవిద్య విశేష ప్రచారము పొందినది. కామరాజవిద్య కాదివిద్య అనబడుచున్నది. లోపాముద్ర విద్య హాదివిద్య యనబడును. రెండును పంచదశవర్ణాత్మక ములే. తత్సంప్రదాయములందు కామేశ్వరాంక నిలయయగు కామేశ్వరీపూజామంత్రములలో కాదిహాది విద్యాయుక్తమైన మంత్రయోజన ప్రసిద్ధమై యున్నది. మిగిలిన మనుచంద్రాది పదివిద్యలు ఆమ్నాయపాఠమునందే యున్నవి. ప్రసిద్ధమైన ఉపాసనాపద్ధతిలో వానికి విశేషోపయోగము లేదు.

శ్రీ కామరాజవిద్యయే శ్రీవిద్య. ఈవిద్యకే త్రిపురావిద్య యనిపేరు. త్రిమూర్తులకన్నను పురాతన మగుటచే త్రిపుర యనబడుచున్నది. గుణత్రయాతీతమై త్రిగుణములను నియ

మాధవ

మించునదిగా నుండునట్టి శ్రీశక్తి త్రిపురాసంబంధమును. త్రిపురాశబ్ద మునకు అనేక విధములగు అర్థములు ప్రసిద్ధముగా యున్నవి. ఇడా పింగళా సుషుమ్నా నాడులు త్రిపుర సంబంధమును. మనః బుద్ధి చిత్తములను పురములలో నివాసము చేయు దేవి త్రిపుర యనబడును. త్రిమూర్తులకు జనని యగుటచే త్రిపుర యని చెప్పబడును. వేదత్రయమునకు దేవత యగుటవలనను శ్రీ త్రిపుర యనబడును. మహత్ప్రళయమందు త్రిలోకము లను తనయందు లీనము చేసికొనినది అగుటచే త్రిపురయనియు వ్యవహరింపబడును. త్రిపురాదేవి శక్తిత్రయాత్మిక. ఆమెకు ఇచ్ఛాశక్తి శిరోభాగము, జ్ఞానశక్తి మధ్యభాగము, క్రియాశక్తి అధోభాగము ఇట్లు సంకేతపద్ధతిలో ఆస్వరూపము గ్రహింపబడుచున్నది. త్రికూట నివాసిని యగుటయు త్రిపురాదేవి యనబడును. అవస్థాత్రయము త్రిపురయనబడుచున్నది. అవస్థాత్రయమందు భాసించునట్టి ఆ మహాదేవి త్రిపురాశబ్దవాచ్య. మాతృమేయమానములు కూడియుండుటనుకూడ శ్రీశక్తి త్రిపురయనబడును. త్రిపురాదేవియే ఆత్మశక్తి అగ్నిజ్వాలప్రజ్వలించి అంగారసమష్టియందే ఆవిర్భవించి శాంతమగునట్లు సమస్త మాతృమండలశక్తి సంఘట్టరూపిణి మహాచైతన్యాత్మికయగు శ్రీ స్వరూపము ఎచటనుండి ఆవిర్భూతమగునో ఎచటెచట అంతర్భూతమగునో ఎవరికి మనసుగాని ఏయుక్తివలనగాని కన్పడదు. ఆత్మశ్రీస్వరూపమగు శ్రీవిద్య తనలీలచే ఎప్పుడు శరీరమును ధరించునో అప్పుడే వేదశాస్త్రములు ఆ నిరూపణము చేయును. ఆమహాశక్తి చిచ్ఛక్తి

పేరుతో చెప్పబడినది. ఆదేవి లీలావిగ్రహముయొక్క మాహా
త్మ్యము అనంతము. ఇతరదేవతాధ్యానముకన్న శ్రీవిద్యాధ్యాన
మందు విశేషమున్నది. సర్వదేవతల ధ్యానమునందు వరా
భయముద్రలుండును. ఆయాదేవతలు తమతమ భక్తులకు
వరాభయములిచ్చుటలో భావము స్పష్టము చేయుదురు. తన
అభీష్టములను సంపాదించి తన భయములను పోగొట్టునట్టి
దేవతనే సాధారణముగా భక్తుడు ఆరాధించును. శ్రీ విద్య
యన్ననో బ్రహ్మమయీదేవత. సర్వజగత్కల్యాణమునకు
ఆదేవి ఆవిర్భవించినది. అట్టి మహాదేవికి వరాభయప్రదాన
విశేషము నాటకీయముగా ప్రదర్శించుటలో ఆవశ్యకత ఏమి
యున్నది? శంకరభగవత్పాదుని స్తోత్రమున ఈఅర్థముకలదు.
"మాతా! నీకన్న ఇతరులు తమహస్తములందు వరాభయదాన
ముద్రలను ధరింతురు. తల్లీ నీవొక్కతెవే వరాభయదాన
ముద్రాభినయము చేయవు. కాని నీభక్తులకు వరాభయములు
లభించు చున్నవి. మాతా! భక్తసముదాయమునకు భయము
నుండి రక్షించుటవాంఛాసమధికమైన ఫలమునిచ్చుటకు సర్వ
లోకశరణ్యురాలవైన నీచరణములే శరణములై యున్నవి".
ఇతర దేవతలు తమ చేతులతోనిచ్చు ఫలములను బ్రహ్మ
మయీదేవతయగు మహాదేవి తన శ్రీచరణములచే ప్రసాదించు
చున్నది. శ్రీ విద్యకు సంబంధించిన లీలావిగ్రహములు అనం
తములుగా నున్నవి. ఇంద్రాదిదేవతలయొక్క గర్వపరిహారము
నకై శ్రీమాత కుమారీ రూపమున ప్రకటితమైనది. సర్వాకా
రమైన పరబ్రహ్మ విష్ణువు శివుడు. వీరలయొక్క సృష్టిస్థితి

మాధవ

సంహారాత్మకమైన కార్యమునందు సహాయము చేయుటకై పర
మేశ్వరి సరస్వతి లక్ష్మి పార్వతి రూపమున ఆవిర్భవించి త్రిమూ
ర్తులను వివాహమాడినది. అందుచే పరమేశ్వరి త్రిరూపలనబ
డును. ఒకప్పుడు మర్త్యలోకమునందు మానవులు యజ్ఞయాగా
దులొనరింపలేదు. ఇంద్రాది దేవతలు చింతనమొనర్చసాగిరి.
బ్రహ్మ ఆదేశానుసారముగా దేవతలు శ్రీమహాలక్ష్మిని ఆరా
ధించిరి. శ్రీమహాలక్ష్మి తనపుత్రుడగు కామదేవుని దేవకార్య
మున సహాయమునకై పంపినది. కామదేవునకు భూలోకపతి
వీరవ్రతునకు ఘోరయుద్ధము జరిగినది. కామదేవుడందరిని
జయించినాడు. వీరవ్రతుడు ఓటమిపడను ఒగ్గుకొనుటకు
శంకరు నారాధించెను. శంకరానుగ్రహమున త్రిశూలాత్మక
మగు బాణము వీరవ్రతునకు లభించినది. అప్పటి యుద్ధములో
ఆబాణమున కామదేవుడు హతుడైనాడు. లక్ష్మి త్రిపురాదేవి
అనుగ్రహమున అమృతద్వారమున అతని బ్రతికించినది. శంకర
ప్రభావమున తనకు పరాజయము కలిగినదని కామదేవుడు
శంకరునిపై ద్వేషము వహించెను. దేవిని ఆరాధించి శంకరుని
హరించుటకు కామదేవుడు ప్రతిజ్ఞ పట్టినాడు. త్రిపురాదేవిచే
పంపబడిన శ్రీగౌరీదేవి అచట సాక్షాత్కరించినది. శంకరుని
గొప్పతనమును చెప్పి అతనితోటి స్పర్థ ఉచితముకాదని గౌరీ
దేవి చెప్పినది. కాముడు తనపట్టుదలను విడువలేదు. గౌరి
కోపించి నీవు శంకరునివలన దగ్ధమగుదువు అని శపించెను.
మహాలక్ష్మి అదివిని పతినిందవలన నీవును దగ్ధమగుదువు అని
గౌరిని శపించెను. పిమ్మట లక్ష్మి గౌరి ఇద్దరును యుద్ధమొనర

ర్చిరి. ఒకరొకరి ప్రహారములవలన మూర్ఛితులైరి. సరస్వతి మధ్యస్థత వహించినది. యుద్ధము శాంతమయ్యెను. శివుని జయించుటకు కాముడు మహాలక్ష్మివలన సౌభాగ్యాష్టోత్తర శతనామస్తోత్రము నుపదేశము పొందెను. అతడు మందర గుహలో ఆరాధించినాడు. దేవి ప్రసన్నయై స్వప్నమున కామదేవునకు దాచబడిన పంచదశీవిద్య నుపదేశించినది. మూడు దివ్యవర్షములు ఏకాగ్రతతో కామదేవుడు శ్రీదేవిని ఆరాధించినాడు. భగవతి ప్రసన్నయై సాక్షాత్కరించినది. తన ధనుశ్శరములనుండి ధనుశ్శరములను ఉత్పన్నము చేసి కామదేవుని కిచ్చినది. కామా! నీవిప్పటినుండియు అజేయుడ వయ్యెదవు అని ఆమె అనుగ్రహించినది.

దక్షయజ్ఞమున పతినిందనువిని గౌరి భస్మమైనది. పిమ్మట హిమవంతునకు కూతురైనది. శివతపోభంగమును చేయుటకు మన్మథుడురాగా గౌరీసన్నిధానమున శివుని నేత్రాగ్ని మన్మథుని దహించినది. ఇట్లనేకవిధముల లీలా విగ్రహములు పరమేశ్వరికిని రూపింపబడినవి. వానిలో కొన్ని విశేషములు మున్ముందు చెప్పబడును.

నానావిధమైన భావనాపరంపర చిరప్రయాసమైనప్పుడు గాని మననము చేయుసామర్థ్యము కల్గదు. చక్కగా మననశీలు డైన మానవుడు తత్వాంశమును గ్రహింపగలడు. ఆత్మ శ్రీ భావసంపదను అవగాహము చేసికొనుటకు ఈ క్రిందివిధ మునకూడ భావించుట సముచితము. లోకస్వభావమంతయు ద్వివిధముగ నున్నది. ప్రవృత్తి స్వభావము నివృత్తి

శ్రీ

స్వభావము. ప్రవృత్తియు నివృత్తియు రెండును ప్రపంచమును సూత్రానుబద్ధము చేసినవి. నివృత్తియే సర్వవిధముల సర్వజీవులకు ఆకాంక్షణీయము. దాని ననుసరించియే ప్రతి మానవుని ప్రవృత్తియు ప్రచలిత మగుచున్నది. ప్రవృత్తిమార్గమునందు చక్కగా ప్రసరించినగాని సద్గతి కల్గదు. ప్రవృత్తి సామాన్యముగా రెండు విధములుగా నుండును. ఒకటి దైవము. రెండవది ఆసురము. ఆసుర ప్రవృత్తి యందు కూడ ద్వివిధత్వమున్నది. ఆస్తికమైన ప్రవృత్తి ఒకటి. నాస్తికమైన ప్రవృత్తి వేరొకటి. సామాన్యముగా ప్రవృత్తి యంతయు కామనాపూర్వకముగా నుండును. ఇష్టసాధనతా జ్ఞానము లేకపోయిన యెడల మానవుడు దేనియందును ప్రవర్తింపడు. కామన నానావిధమున నుండును. కామనాభేదమునను ప్రవృత్తి భేదము కల్గును. మానవుని ప్రవృత్తియందు అనేక విధములగు నుపాయము లపేక్షితములు. ఉపాయభేదము వలన వ్యాపారభేదము సిద్ధమగుచున్నది. కామనాసిద్ధి యగునప్పుడే దేవతానుగ్రహము కలుగును. అట్టి అనుగ్రహ సంపాదనకు మానవుడు ప్రయత్నింపక తప్పదు. ఆ ప్రయత్నమే ఉపాయమని సాధనమని తంత్రమని చెప్పబడుచున్నది. తంత్రగ్రంథము లన్నియు బ్రహ్మాండ శేషభూతములు. తంత్రములు బహురూపములై యున్నవి. అనేక తంత్రములందు చెప్పబడిన విధానము లౌకిక మానవునకు అనుష్ఠానశక్యములు కావు. ఏదియేని నియతానుష్ఠాన మావశ్యకము. అనుష్ఠానమందు నియతత్వమును సంపాదించుటకు గురుసమ్మతి

నుగు అర్థమునే కర్తవ్యముగా తలచవలయును. మానవు
నకు సహజముగా సుఖాకాంక్ష ఉండును. దుఃఖ నివృత్తియు
మానవుని కభిలషితము. అది స్వాభావిక ప్రవృత్తి. సుఖము
కల మానవుడు సుఖమును ప్రసాదింపగలడు. నిత్యసుఖ
సంపూర్ణమైనట్టి పరమేశ్వరుని అనుగ్రహమును సంపాదించుటకు
మానవుడు తంత్రోక్త సాధనను స్వీకరింపవలయును. సహజ
ముగా మానవప్రాణికి జన్మసిద్ధమైన స్వభావ పరిశుద్ధత
ఉండును. ఆ స్వాభావిక పరిశుద్ధియే దేవతానుగ్రహమునకు
అర్హతను సంపాదించును. అట్టి యోగ్యత క్రమక్రమముగా
అభివృద్ధిపొందుట సహజము. దాని నభివృద్ధి పొందించు
కొనుటకు మానవు డనేకవిధముల ప్రయత్నము మొనరింప వలసి
యున్నది. అట్టి ప్రయత్నములచేత పరిష్కృతమైన జన్మసంసిద్ధి
దేవతాస్వరూపమును అంతరంగములో అవభాసింపచేయును.
ఇది ఆస్తికమగు భావము. దేవుడు కలడని వేదాదులు ప్రమా
ణములని తన కవి మార్గప్రదర్శకములని నిశ్చయించినప్పుడే
కలుగవలసిన ఫలము కల్గును. శ్రద్ధావిశ్వాసములుకల జీవుడే
ఉత్తమగతిని పొందుట కర్హుడు. ఆతడే లోకసంగ్రహ మొనర్ప
గల ధీశాలి. తాను తరించి ఇతరులను తరింపచేయ గలడు.

పరమేశ్వరుని స్వభావము స్వరూపస్థితి ఎట్టిదో నిశ్చ
యింప జాలము. వాగగోచరమైనట్టి ఆతత్త్వము ప్రవృత్తి
ననుసరించి తెలియవలయును. ప్రకృతియే పరమేశ్వరుడు
కాడు. అయినను పరమేశ్వరుని తెలియచేయుటకు ప్రకృతియే
సమర్థము. కావున మానవుడు కేవలము ప్రకృతిపరాయణుడు

కాక ప్రకృతిలక్ష్యభూతుడైనట్టి పరమేశ్వరుని అన్వేషింపవలసి
యున్నది. అట్టి యాతని అన్వేషణలో ప్రకృతిని అనుసరిం
చుట తప్పదు. ప్రకృతియే పరమేశ్వరి. పరమేశ్వరుని
అంశమే ప్రపంచగతిని పొందినదని కొందరు సమ్మతింతురు.
శాక్తవాదులును ఈనిర్ణయమునకు దూరస్థులుగారు. పరమే
శ్వరునకన్న పరమేశ్వరికి భేదములేదు. ఒకేవిధమగు తత్త్వము
సర్వరూపగతి విచిత్రతనుబట్టి వేరువేరుగా చెప్పబడుచున్నది.
భేదాభేద సిద్ధాంతము శాక్తదర్శనమునం దూహింపవచ్చును
ఆత్మాంశము జగద్రూపమున వివర్తించినదని గ్రహింపవచ్చును.
సర్వసామాన్యముగా గోచరమగునట్టి చేతనాంశమంతయు ఆత్మ
యని జడాంశమంతయు ప్రకృతియని గ్రహింపవలయును.
నామరూపములు ప్రకృతియందేయున్నవి. ప్రకృతిసంబంధి
నామరూపములకు నామత్వ రూపత్వములను సంపాదించునది
నిత్యచేతనమగు పరమాత్మతత్త్వమే. కేవల జడమునకు స్పం
దించు శక్తిలేదు. కేవల చేతనమునకు జగద్రూపత్వము
నొందు స్వభావములేదు. ఈ రెండింటి కలయికలో బ్రహ్మాం
డము లన్నియు సంభవించినవి. నిఖిలవిశ్వములోని పదార్థము
నందైనను జడచేతనముల పరస్పర సమన్వయము కన్పడు
చున్నది. సమీకృతమగు శక్తియే స్త్రీశక్తిగా చెప్పబడును.
ఉభయాత్మకమైన అఖండతత్త్వము సర్వోపాస్యస్వరూపిణి
మహాదేవి అనబడును. ప్రకృతి పదమునకు ప్రకృష్టమగు కృతి
అని అర్థము. సృష్టియందు ప్రకృష్టమగునది ప్రకృతి యగుచు
న్నదని పరమార్థము. ప్రకృతి త్రిగుణాత్మకమై యున్నది. అందు

సత్వరజస్తమోగుణములు కలవు. ప్రకృతిపదములోని అక్షర
త్రయము క్రమముగా గుణత్రయముచెప్పునని కొందరు నిర్దేశిం
చుచున్నారు. సృష్ట్యాదియందును ఉండుటనుబట్టి ప్రకృతి
యనియు వ్యపదేశింపవచ్చునని పెద్దలు పలుకుచున్నారు.
ప్రకృతి స్త్రీస్వరూపిణిగా ఆత్మ పుంరూపముగా నిర్దేశించుట
అందరకు విశదమైయున్నది. ఉపాస్య దేవస్వరూపము స్త్రీ
పుంసాత్మకమగు లింగమైయున్నది. "పుం రూపం వా స్మరేద్దేవి స్త్రీ
రూపం వా విచింతయేత్ అథవా నిష్కలం ధ్యాయేత్ సచ్చి
దానంద లక్షణం" దేవీస్వభావమును పుంరూపమున ధ్యానిం
పవచ్చును. స్త్రీరూపమున ధ్యానింపవచ్చును. రెండిటి
నతీతముగనైన ధ్యానింపవచ్చును. ఆ దేవీస్వరూపముమాత్రము
సచ్చిదానంద లక్షణము. "నత్వం పుమాన్ నచాంగనా చి
త్స్వరూపిణి! నషండోపి తే. నాపి భర్తురపి తే త్రిలింగ
తా త్వాం వినా నతపి స్ఫురతీదం" దేవి! నీవు పురుషుడవు కావు.
అంగనవు కావు. షండత్వమును నీకు లేదు. పరశివునకును
స్త్రీపుంనపుంసకత్వము లేదు. నీవు వినా అతనికి
స్వరూపప్రకాశమే లేదు. నీవు చిత్స్వరూపమవు. ఈవిధ
మున పరమేశ్వరీయరూపము నిర్ణీతమగుచున్నది. కాబట్టి పర
మేశ్వరిని ఉపాసించువారు స్త్రీల నుపాసించెడివారని లోక
మనుకొనుట పొరపాటు. లోకమున పురుషులనబడువారి
యందు కేవల పుంస్త్వము లేదు. స్త్రీలనబడువారియందు
కేవల స్త్రీత్వము లేదు. స్త్రీలయందలి చైతన్యాంశము
పురుషత్వమును సూచించును. పురుషులలోని జడాంశము

(శ్రీ)

స్త్రీత్వమును సూచించును. జడమునకే నామరూపములు లున్నవి కావున శరీర విలాసమంతయు ప్రకృతి సంబంధమని స్త్రీ స్వభావమని గ్రహింపవలయును. దీని కన్నింటికిని ఆత్మయే స్వరూపసంపాదన మొనర్చుచున్నది. కాబట్టి అనిర్వాచ్య విశుద్ధ చేతనమే సద్రూపమగు ఆత్మ. ఉభయముల సమరసాత్మకమైన ఉపాస్యదేవి త్రిపురసుందరి అని చెప్పబడుచున్నది. పరమేశ్వరుడు త్రిపురుడు. ఆతని శరీరము మూడువిధములైనది. ఊర్ధ్వ భాగము బ్రహ్మ. మధ్యభాగము విష్ణువు. అధోభాగము శివుడు. ఇట్టి ఆపరశివుడు త్రిపురుడు. ఆతని సుందరి త్రిపుర సుందరి. బ్రహ్మ విష్ణు మహేశాత్మకమైన మూడు పురము లకు అధిష్ఠానదేవియై విరాజిల్లుచున్నది. కావున మహాదేవి త్రిపురసుందరి యనబడును. మేరుశిఖరాగ్ర భాగమున త్రికూటమున విరాజిల్లునదియై ప్రకాశించుటను బట్టియు త్రిపురసుందరి యగుచున్నది. మానవుని శరీరమందంతటను దేవీవిలాస మనుగతమై యున్నది. పాదాదినాభ్యంతము ఒకటి కంఠాంతము రెండవది. కంఠాది సహస్రారాంతము మూడవది. ఈమూడును పురములు. వీనియందు సంచరించు దేవి యగు టచే త్రిపురసుందరీదేవి అనబడును. అంతియేకాక జాగ్ర త్స్వప్న సుషుప్త్యవస్థలలో భాసించునది యగుటను త్రి నామము సముచితము. మాతృమేయ మానాత్మకమగు తత్వము ఆపరమేశ్వరియందుండుటచేతను త్రిపురసుందరీ నామము సార్థకమగుచున్నది. నాదాత్మకమైన విజ్ఞానము ధ్వని రూపమగుట అదియే వేదమగుట దాని వికాసక్రమము నను

సరించి మంత్రయంత్ర దేవతాసిద్ధి కల్గుట నిరూపితప్రాయము. తత్ప్రాప్తికొరకై తంత్రములను తదుక్తసాధనములను స్వీకరింపవలయును. కేవల తాంత్రిక విధానము సముచితముకాదు. కేవల వైదికమునందు ఉపాసనా విశేషములు తగినట్లుగా నిరూపితములై లేవు. కావున తాంత్రికములకు వైదికత్వమును సంపాదించి స్వీకరించుట ఉచితమగు విధానము. వైదిక తాంత్రికకర్మలకే లోకసంగ్రహకత్వ మున్నది. అనుసరించు వారిని తరింపచేయు సామర్థ్యమున్నది. ఒకప్పుడు దేవాసుర సంగ్రామమున బ్రహ్మప్రభావమువలన దేవతలు విజయము పొందిరి. అది తమ ప్రభావమేనని వారు అహంకరించిరి. ఆ అహంకారము నణచుటకు ఒకభూత మచటకు వచ్చెను. అగ్ని వాయువులు కనుగొనుటకు ప్రయత్నించి విఫలులైరి. ఇంద్రుడు ప్రయత్నించెను గాని భూతము కన్పడలేదు. అతడు లజ్జితుడై విమర్శశక్తి నారాధించినాడు. హైమవతి సాక్షాత్కరించినది. ఆమె చెప్పినపిమ్మట ఇంద్రునకు ఆత్మావబోధ కల్గినది. ఈ విధానమున నట్టి ఆత్మబోధకై అంతఃశక్తులను వికసింప చేసి కొని త్రిపురసుందరి నారాధింప వలయునని గ్రహింప వలయును. శ్రీశక్తి నుపాసించుటకు విశేషము లపేక్షితములు. ఆయావిశేషములను సంప్రదాయములందు గ్రహింపవలయును. సంప్రదాయపరిశుద్ధి లేకపోయినచో ఉపాసనకు రాణింపు కలుగదు. లోక సంగ్రహము సిద్ధింపదు. ఆదికాలమునుండి అనూచాన సిద్ధముగా సంప్రదాయము ప్రవర్తించుచున్నది. దానిననుసరించుట సాధకున కవశ్యకర్తవ్యము. సంప్ర

మాధవ

శ్రీ

దాయాగతమైన విద్యయే ఉపకరించునది యగును. అవి
చ్ఛిన్నమగు గురుశిష్యపరంపర సంప్రదాయము మానవజాతిను.
అసాంప్రదాయికముగా విద్య లలవడవు. ఒకవేళ ఎట్టివిధాన
మునైన విద్య సంప్రాప్తమైనను అది ప్రభావ సంపద కలది
కానేరదు. భారతగ్రంథమునందు అసాంప్రదాయికముగా
సిద్ధమైన వేదవిద్య ఫలప్రదము కాజాలక పోయినదని సూచిం
చుటకు అనేకగాథలు వర్ణింపబడినవి. సద్గురు సన్నిధానము
నందు యోగ్యశిష్యత్వము కల మానవుడు విద్యను గ్రహింపవ
లయును. అందును శ్రీవిద్యావిషయమై సంప్రదాయమునకెంతో
అత్యంత మవసరము. శ్రీవిద్యాగోష్ఠిలో శక్తిపాత మొకటి
ప్రధానముగా చెప్పబడుచున్నది. అది గురువునుండి అవిచ్ఛిన్న
పరంపరానుగతమై శక్తిప్రసారమున్నట్లు మాంత్రికులు చెప్పు
చున్నారు. మధ్యలో సంప్రదాయము విచ్ఛిన్నమైపోయినచో
శక్తిపాతము అడ్డుపెట్టబడును. అందువలన ఆయా విద్యా
ప్రయోజనములు కలుగనేరవు. కావుననే విద్యోపాసనచేయు
వాడు యత్నమున మంత్రమును దాచియుంచవలయుననియు
ధీమంతుడై గురుపాదుని స్పష్టముగా చెప్పుకొనవలయుననియు
సంప్రదాయవిదులు పలుకుచున్నారు. యోగ్యమగు సత్సంప్ర
దాయము నేటికాలమున భారతదేశమందు విలుప్తమగుచున్న
దనుట లజ్జాకరము. అసాంప్రదాయికములగు ఉద్గ్రంథము లతిశ
యించుటవలననే లోకమున భిన్నమర్యాద లేర్పడినవి. వాని
నన్నిటిని సంప్రదాయ పరిపూతమొనర్చినచో చక్కగా లోక
సంగ్రహము కలుగగలదు. సంప్రదాయరహస్యము విస్పష్ట

ముగా తెలియుటకు గురువరేణ్యుని అన్వేషింపవలయును. తన ప్రాక్తన పుణ్యపరిపాకమును యోగ్యగురుసేవ లభించును. సామాన్యమానవుడు కేవల బుద్ధిప్రజ్ఞతో గురువును అన్వేషింపగ జాలకపోవచ్చును. అయినప్పటికి ఆతనికి సంప్రదాయసిద్ధమార్గమునున్నచో ఉత్తమగురువాసుని అనుగ్రహము స్వప్నమునందు ఉపలబ్ధమగును. ధనముచేగాని అభిమానముచేగాని గురువును నిర్ణయింపరాదు.

శ్రీవిద్యాబోధకమైన సంప్రదాయ గ్రంథములలో గురుస్వరూపము అనేక విధముల నిర్దేశింపబడుచున్నది. గురువు, ఆచార్యుడు, ఆరాధ్యుడు, దేశికుడు, స్వామి, మహేశ్వరుడు, శ్రీనాథుడు, దేవుడు, భట్టారకుడు, ప్రభువు, యోగి, సంయామి, తపస్వి, అవధూత, సిద్ధుడు, కౌలికుడు, సాధకుడు, భిక్షుడు మొదలగు నామములతో గురుదేవుని శాస్త్రములు నిర్దేశించుచున్నవి. అంధకారము నిరోధించువాడు గురువని శబ్దార్థము. గురుపదములోని రెండక్షరముల మొదటియక్షరమునకు అంధకారమనియు, రెండవయక్షరమునకు నిరోధకుడనియు అర్థము. అవిద్యాస్వరూపమగు అజ్ఞానము అనాదికాలము నుండి మానవుని ఆవరించియున్నది. అట్టి అవిద్యాంధకారము పోగొట్టువాడే గురువగుచున్నాడు. పాపములను దహింపచేసి సిద్ధులను సంపాదింపచేసి జ్ఞానమును ప్రకాశింపచేసి స్వరూపస్థితిని సంపాదించు మహనీయుడే గురువగును. గుహ్యరూపమగు అర్థమును బోధించుటనుబట్టియు, సిద్ధ్యాదిరూపుడగుటను, గురువగుచున్నాడని ప్రామాణికులు నిర్వచింతురు. గుర్వా

(శ్రీ)

దులను స్మరణచేయునపుడు శ్రీ పూర్వకముగా స్మరింపవలయునని సంప్రదాయ నిర్ణయము. శ్రీ గురువును పేరుతో నెన్నడు నుచ్చరింపరాదు. తన నామమును తనగురునామమును పరమేష్ఠి నామమును అన్నపేరును భార్యపేరును శిష్యనామమును తన జ్యేష్ఠకుమారుని నామమును తానుచ్చరింపరాదని శాస్త్ర సందేశము. అట్లే తన ఇష్టదేవతామనువును పరుల చెంతను స్పష్టము చేయరాదు. ఈ పైచెప్పబడిన వ్యక్తులు తనకు సర్వవిధముల ప్రేమాస్పదులు. సర్వనామములు సర్వవ్యవహారములు తనతో సంబంధించిన నిఖిలమును ఆవ్యక్తికి సంబంధించినవని తన ఊహ. కావున ఒకే నామమును వ్యవస్థాపనముగాక. సర్వనామములచే చెప్పతగిన భావసామాన్యముగాక తన ఇష్ట భావమే గోచరింపవలయుట ఇందు ముఖ్యనిర్ణయము. అందును శ్రీవిద్యోపదేష్ట అయినట్టి గురుపాదుని విషయమున ఈ నియమము అత్యంతము పాలనీయము. గురుదారాపుత్రాదులను నిందింపరాదు. వారియందు సర్వవిధముల ఏద్వేషమునైనను సహింపవలయునునట ఇచట పరమార్థముకాదు. తనకిన విషయముల నన్నిటికంటెను ఏ విధానము నవలంబించి తాను శ్రీగురువును సేవించెనో ఆవిధానమునందే ముఖ్యభావము నుంచుకొనవలయును. ఏమాత్రమును అందు న్యూనత్వమును కలుగచేసికొనరాదు. అని పరమ తాత్పర్యము. తన గురువును నిందించువారిని తాను సహింపరాదు. శ్రీగురుభక్తియే ప్రధానమని చెప్పుటకై అనేకవిధములగు అర్థవాదలు ప్రశంసావచనములు చెప్పబడినవి. గురునిందకుని చంపినచో పర

శివైక్యము కల్గునని గ్రంథములందున్నది. అచటి ఆ వాక్యము నకు గురునిందను తాను వినరాదు అనియే తాత్పర్యము. బుద్ధిమంతుడగు మానవుడు గురువును ప్రకాశముగా చెప్పుకొనవలయును. ప్రకాశము చేసికొనకపోయినచో తనకు దోషము వాటిల్లును. గురుసంప్రదాయాను గతము కానట్టి విద్యకు రాణింపులేదు. గురువు సాక్షాదీశ్వరుడు. తన గురువు ఏ మంత్రము నుపదేశించుచున్నాడో ఆ మంత్ర మునందు ఆ గురువు సిద్ధిని పొందినవాడై యుండును. మంత్రసిద్ధిని పొందిన మానవుడు మంత్రదేవతా స్వరూపుడు. కావున గురువును పరశివుడని భావింపవలయు. గురువుని మర్త్యునిగా తలచరాదు. గురుసన్నిధానమునందున్నప్పుడు ఇతరులను పూజింపరాదు. గురురూపమున శివాకృతిని శిష్యుడు గ్రహింపవలయును. గురుదేవతాత్మలకు ఐక్యభావన చేయుట శ్రీవిద్యాసాంప్రదాయమునందుత్తమభావము. తనకు సర్వవిధముల ఆరాధ్యముగనుక పరమశివుని గురురూప మున భావింపవలయును. ఉత్తమమైన భావనాపద్ధతిలో పరి పక్వమగు అంతరంగము కలవాడే విద్యాగ్రహణ సమర్థు డగుచున్నాడు.

దీక్షనిచ్చుటకు సమర్థుడగు మానవుడే గురుపీఠమున నుండదగువాడు. శిష్యునకు దీక్ష మంత్రాధికారము నిచ్చు చున్నది. దీక్షలు నానావిధములుగా చెప్పబడుచున్నవి. శాక్తశాంభవాది దీక్షలనిచ్చుటలో శక్తిపాతమొనరించుటలో సమర్థుడగువాడే శ్రీవిద్యాదేశికుడగును. జాగ్రదాది పంచ

మాధవ

కమును తెలియునాతడే గురువు. సర్వావస్థలందును ఏకరూపానుగతమై భాసించునట్టి ఆత్మానంద వేదనమును తెలియునాతడే ఉత్తమదేశికుడు. లక్ష్యానుసంధానమును మంత్రానుసంధానమును నాదానుసంధానమును చేయగలిగినవాడే శ్రీగురువు. పరాపశ్యంతీ మధ్యమా వైఖరీ నాదములను వాక్సృష్టియమును స్పష్టముగా నెరుగజాలినవాడే శ్రీవిద్యోపాసకుడు కాగలడు. యోగశాస్త్ర ప్రసిద్ధములైన మూలబంధ ఉడ్యాన బంధ జాలంధర బంధములను స్పష్టముగా ఎరుగజాలినయాతడే మంత్రమహేశ్వరు డగుచున్నాడు. మంత్రముల ప్రయోగోపసంహారవిధులను స్పష్టముగా ఎరిగియున్నవాడే గురుపదమును వ్యపదేశింపనర్హుడు. యంత్రమంత్రతంత్రసాధనలందున పరిపూర్ణ ప్రజ్ఞావిలాసితుడై వానిపరమార్థమునంతయును తెలిసికొనజాలినవాడై స్వార్థాహంకారములు లేక ప్రవర్తించు మానవుడు శ్రీగురుపీఠమునందు శోభితుడగును.

శిష్యునకును అనేక లక్షణములు నిర్దేశింపబడినవి. పరమార్థసాధనయందు పట్టుదలగల్గి స్వార్థము లేక ప్రయత్నించు సాత్త్వికగుణసంపన్నుడు శిష్యుడు కాదగును. ముముక్షుడుగా మానవుడు తనయందు శిష్యత్వమును పరిశోధించుకొని తత్క్షణమున జాగరూకుడై ప్రవర్తించి గురూపసదన మొనరింపవలయును. ఉత్తమగురు సన్నిధానమందు యథావిధిగా మంత్రదీక్షను స్వీకరింపవలయును. మంత్రము నారాధించువాడు మంత్రి అగుచున్నాడు. మంత్రమును అనేకవిధముల మానవులు సాధింపవచ్చును. కాని ఉత్తమగురు సన్నిధిని

శక్తిపాతపూర్వకముగా గ్రహించుటయే ఉత్తమవిధి. పుస్తకముల మంత్రమునుచూచి గ్రహించి జపించుట ఉచితము కాదు. ఎవరికో ఉపదేశించు మంత్రమును చాటుననుండి గ్రహించి జపించరాదు. శ్రీకృష్ణుడర్జునునకు గీత నుపదేశించెను. ధ్వజాగ్రముననున్న హనుమంతుడు గురువాజ్ఞ లేకనే ఉపదేశమును స్వీకరించినాడని పిశాచమగునట్లుగా శపింపబడినట్లు కథలు చెప్పుచున్నవి. స్వప్నమునందు మంత్రములభ్యమైనను గురుసన్నిధానమునుండియే స్వీకరింప వలయునని శాస్త్రనిర్దేశమగుచున్నది. అప్పుడే సంప్రదాయ పరిపుష్టి ఉండునట్లు గ్రహింపవలయును. సంప్రదాయపరిపూతములు కానట్టి మంత్రములను జపించినను అట్టియాతడు మరల ఇతరుల కుపదేశించుటకు గురుపీఠమున విరాజితుడగుటకు అర్హతగలవాడు కాడు. తనయందలి విద్యలకు గురువు లేక పోయినచో హానియున్నది. గురువులేని యాతడు గురుమండల సంపూజితయైన శ్రీదేవి నారాధించుటకు యోగ్యుడు కాడు. శ్రీచక్రమునందు గురుస్థానము ప్రత్యేకముగా నిర్దేశింపబడియున్నది. గురుసంప్రదాయ విహీనుడు శ్రీ చక్రారాధన మొనర్చుటకు అర్హుడు కాడు. ప్రతి మంత్ర జపమునందున్ను ప్రతి యంత్రారాధనమందును గురుపూజ ప్రధాన విహితమై యున్నది. గురురహితుడు ఆవిధానము ననుష్ఠించుటకు అర్హుడు కాజాలడుగదా, అదియుకాక మంత్రదీక్షలో శక్తిపాతము ముఖ్యముగా ఎన్నబడుచున్నది. గురువు లేక పోయినచో శక్తిపాత విధానము జరుగదు. ఉత్తమసాధకుడగు

సంప్రదాయమునందు తెలియతగియున్నది. మంత్రామ్నాయములతో కూడుకొనియున్న ఈదీక్షారహస్యములు సవిశేషముగా తెలిసినప్పుడు సాధకునకు ధన్యత్వము కల్గును. ఇట్టి దీక్షలను తాను గ్రహించుటకు గురుపాదసేవన మపేక్షితము. దీక్షారహితుడైన సాధకునకు యోగ్యత్వము లేదు. ఒక గురుసన్నిధానమున మంత్రమును స్వీకరించి దీక్షను గ్రహించులోపున ఆగురువు గతించినచో గురుపుత్రుని సన్నిధానముననైన దీక్షను స్వీకరింపవలయును. గురుపుత్రునకు దీక్ష నిచ్చు అర్హతలేకపోయినచో గురుసన్నిహితులగువారి సన్నిధానముననైన దీక్షను గ్రహింపవచ్చును. లేదేని ఆసంప్రదాయమునసే అవశ్యము దీక్షనుస్వీకరింపవలెను. దీక్షాగ్రహణమునకై ఎన్నియేని ప్రదేశముల నన్వేషింపవలయునని ప్రయత్నింపవలయునని, సంప్రదాయగ్రంథములు చెప్పుచున్నవి, ఎట్లైన దీక్షగైకొనుట శ్రీవిద్యోపాసకునకు ముఖ్యకర్తవ్యము. దీక్షాహీనుడు ఎట్టివాడైనను యోగ్యుడు కాడు. దీక్షితుడైన చండాలుడైనను యోగ్యుడుగా తెలుపబడు చున్నాడు. చండాలునకును దీక్షయున్నదనుట కేవలము అర్థవాదముకాదు. చండాలునకును వానియర్హతానుసారముగా దీక్షయున్నది. అనేకయువతులు దీక్షితలై శ్రీవిద్యోపాసనచేసినట్లు శ్రీదేవి అనుగ్రహముపొందినట్లు ప్రసిద్ధముగానున్నది.

దీక్షాసమయమున సాధకునిశరీరమందు కుండలినీశక్తి జాగరణముకల్గును. ఈవిశేషమే శక్తివేధ అనబడుచున్నది.

ఆతని దేహమందున్న షట్చక్రములు వికాసము పొందును. సుషుమ్నా నాడియందు శక్తిసంక్రాంతి కల్గును. ఈవిశేషమే శక్తి వేధ అనబడుచున్నది. శక్తివేధను సంపాదించి శిష్యుని గురువు తనభూమికయందు ప్రతిష్ఠితుని చేయుచున్నాడు. "మమ వ్రతే తే హృదయందదామి, మమచిత్త మనుచిత్తంతేఅస్తు మమ వాచం ఏకమనాజుషస్వ బృహస్పతిస్త్వానియునక్తు" గర్భస్థ మగు శిశువునకును దీక్షావిధి యున్నది. ప్రహ్లాదుడు లీలా వతీ గర్భమున దీక్షితుడైనాడు. సుభద్రాగర్భమున అభిమ న్యుడు పద్మవ్యూహ విభేదమున మంత్రదీక్షాదీక్షితుడైనాడు. సాధకాత్మకు ఈదేహమంతయు గృహము. పాంచభౌతిక మగు ఈదేహము తల్లిదండ్రులచే సంపాదింపబడుచున్నది. "నవద్వారేపురే దేహీ హంసోలేలాయతే బహిః" నవద్వార మయమైన ఈ దేహమునందు దేహిఅనబడు ఆత్మ సంచరించు చున్నాడు. శ్రీశక్తి నారాధించుటకు పాంచభౌతికమైన దేహప్రభావము సమర్థముగాదు. ఉత్తమమగు విద్యామయ శరీర మపేక్షితము. అట్టిదేహమును సంపాదించుటకు గురు పాదాశ్రయణము అవశ్య కర్తవ్యము. చక్కని గృహమును సంసిద్ధము చేయుటకు సమర్థుడైన ఒక ఇంజనీయరు కావలసి యున్నది. ఆకర్మాధ్యక్షుని పర్యవేక్షణమున సౌధము సుందర మగును. అట్లే శరీరసౌధసుందరత్వమునకు శ్రీగురువను కర్మా ధ్యక్షు డవసరము.

మానవునకు వంశము ద్వివిధముగా నున్నది. ఒకటి కుటుంబమునకు సంబంధించినది. వేరొకటి విద్యావంశము.

విద్యావంశమే మానవునకు ప్రధానము. ఆహారాదులందే మానవునకు మానవత్వము కల్గుచున్నది. మోక్షజ్ఞానము సిద్ధమగుచున్నది. మోక్షమార్గమునుండు బోధించునట్టి మంత్రగురువు విలక్షణుడు. పురుషార్థసాధనసమర్థమగు స్వానుభవమును మంత్రగురువు సంపాదించుచున్నాడు. "విద్యాగురువే గురువు కావలయును" అనునట్టి నియమము లేదు. దేవహూతి కపిలసంవాదము చూడగా తనకన్న తెలివిచే తక్కువవాడు విద్యాగురువు కావచ్చును అని తెలియుచున్నది. కపిలుడు తన తల్లియగు దేవహూతికి తత్త్వసంగ్రహము నుపదేశించినాడు. సంసారతరణమునకు గురుపదద్వంద్వము సమాశ్రయణీయము. భారతదేశమున ప్రాచీనకాలమునుండి గురుశిష్యుల మర్యాదలలో గురుకులముల గౌరవము ప్రసిద్ధికెక్కినది.

ప్రాతఃకాలమున నిద్రనుండి మేల్కొనగానే "సహస్రదళమందు గురుపదపద్మద్వయమును భావింపవలయును. ఆత్మయోగ ప్రణాళిక ననుసరించి తనకుండలినీశక్తిని పరమశివుడగు గురువునందు సంయుక్తము చేయవలయును. మానసపూజ నాచరింపవలయును. గురుమంత్రమును జపింపవలయును అని సంప్రదాయ విశేషములు చెప్పుచున్నవి. గురుసన్నిధానమున యథావిధిగా మంత్రదీక్షను పొంది సాధకుడు ఉత్తమార్హతను సంపాదింపగలడు. ఉత్తమదీక్షను పొందిన మానవునకు కాలక్రమమున దేవీదీక్ష సంప్రాప్తమగునని తంత్రసారాదులలో చెప్పబడినది. శ్రీ దేవీస్వరూప ప్రతిపాదనముచేయు మహామంత్రము గురువనుగ్రహమువలన

పొందినపిమ్మట సాధకుడు యథావిధిగా జప మొనరింప వలయును. జపము చేయు సాధకునకు ప్రభావవిశేష మున్న దని భావించుటకు జాపకోశ వ్యాఖ్యానము చెప్పుచున్నది.

జప మొనరించువానికి శుద్ధి ముఖ్యావసరము. పరిశుభ్రముగ జపస్థానమున యథావిధిగా ఉపవిష్టుడై జపింపవలయును. ఆ యాస్థానమున సముచితములైన చిత్రపటముల నుంచవలయును. ఆసనవిధానమునకు ప్రత్యేకనియమములు ఉన్నవి. సామాన్యముగా చేలాజినకుశోత్తరమాసనముగ ఆసనవిధానమును బోధింపబడుచున్నది. ఆస్తరణ లేని భూమియందు కూర్చొని జపింపరాదు. తిరుగుచు నడచుచు పడుకొని జపించుట సముచితము కాదు. జపసాధనకు తగిన నియమాది విధానములను అవలంబింపవలయును. ఆస్తరణ లేని భూమియందు కూర్చొని జపించుట నిషిద్ధమగుచున్నది. జాపకుని భారమును భూదేవి మోయజాలదు. ఆస్తరణముగా నుంచు పట్టె చాపలోని కుశాది విశేషములు నిర్దేశింపబడినవి. పట్టువస్త్రము నాస్తరణముగా చేసి జపించినచో యౌగికశక్తులు వికాసము పొందును. సామాన్య శక్తిగల సాధకులు వ్యాఘ్రాసనమున కూర్చొనజాలరు. ఇట్టి ఉత్తరోత్తరావస్థను సూచించు విషయము లున్నవి. ఆస్తరణమున ఉపవేశించుటయందును స్వస్తికాద్యాసనములు విధింపబడుచున్నవి. యథావిధిగా నిత్యానుష్ఠాన మొనరించిన పిమ్మట జపము చేయవలయును. జాతిసంప్రదాయ విహితములగు అనుష్ఠానవిశేషములను విడచి జపించు సాధకునకు అనుకూలఫలసిద్ధి లేదు. తన విహితకర్మను



త్యజించి ఎంతగా జపమొనరించినను ఫలముగలేదు. యథా విధిగా తన నిత్యానుష్ఠానము సంపూర్ణమైన యనంతరము జపవిధానమునకు ప్రయత్నింపవలయును. ఏ యే ఫలములకు ఏ యే దిక్కుగా కూర్చొనవలయునో నిర్దిష్టనియమము లున్నవి. ఉత్తరదిక్కు ముక్తిప్రదము. ప్రాచీదిశ సిద్ధిప్రదము. పశ్చిమదిశ భోగప్రదము. దక్షిణదిక్కు ఆభిచారికవిధానముల కుపయోగించునదియగును.

సంఖ్యారహితముగా జపమొనరింపరాదు. తాను చేయబోవునట్టి జపమును మొదటనే సంకల్పమునందు సంఖ్యతో చెప్పుకొనవలయును. "నేనీపూట ఇంత జపము చేయుదును" అనెడు నిశ్చయముండవలయును. జపమధ్యసమయమునందు దిక్కులు చూడరాదు. ఇతరులతో మాటలాడరాదు. తన లక్ష్యమును మరల్పరాదు. తాను చేయు జపమును సంఖ్యానించుటకై మాలను స్వీకరింపవలయును. స్ఫటికమాల, రుద్రాక్షమాల, తులసీమాల ఇవి ఉత్తమములు. ఆజపమాలనైనను సంప్రదాయనియమాను సారముగా సంస్కరించి గ్రహింపవలయును. మాలాధారణమునందు సంఖ్యాసమయమందును అనుసరింపదగిన విశేషములు సంప్రదాయైకవేద్యములు. ఇట్లు మాలలేకున్న తన కుడిచేతియందలి వ్రేళుల పర్వములతో సంఖ్యానము చేయుపద్ధతియు కలదు. అకారాది క్షకారాంత వర్ణమాలను ఆవృత్తిచేయుచు లెక్కపెట్టుటయు ఒక ఉత్తమసాధన. ఆవర్ణమాలానుసారముగా నిర్దేశింపబడిన విధు లనేకములున్నవి. వీని

యందు సృష్టిప్రక్రియ, సంహారప్రక్రియ కలదు. సామాన్యముగా జపవిధులలో సృష్టిసంహారప్రక్రియలను రెంటిని పాటించుట సముచితము. తాను భావించు ఆయావర్ణములను ఇష్టదేవికి సంబంధించిన ప్రత్యవయవము లందారోపించుకొని జపించుటయు ఒక ఉత్తమప్రణాళిక. శ్రీదేవీరూపమును వర్ణమయముగా భావించుటలో నానావిధానము లనుసరించుదురు. ఇట్టియే సాధక తన భావనలో భాసించిన దేవీరూప గతములైన అవయవములు వీని ధ్యానించుచు జపసంఖ్యానము చేయుటయు ఉత్తమవిధానము. దేవీ స్వరూపమును వర్ణమయముగనే భావించి ఆయావర్ణవిన్యాసముతో సంఖ్యానించుటయు ఒక మహోత్తరవిధానము. ఇట్లు సంప్రదాయ సమయములలో తెలియవలసిన విశేషము లున్నవి.

సాధకుడు ఏ మంత్రమునైనను జప మొనరింప వలయును. అందును సాధకులు ప్రసన్నమంత్రములు జప మొనరించుటలో సంఖ్య ఎంతగా నుండవలయును? అను విషయమున నానావిధ భేదములున్నవి. ఒక్కొక్క మంత్రమునకు ఒక్కొక్క నియతమగు సంఖ్యలో సిద్ధియున్నట్లుగా గ్రంథములు చెప్పుచున్నవి ప్రతిదిన మొనరించు జపసంఖ్య ఎంతగా నుండవలయును? అను ప్రశ్నకు ఆయా సంప్రదాయములే సమాధానమును చెప్పుచున్నవి. అయినను ఈవిషయము నిచట గ్రహింపవలయును.

మంత్రజపమున సాధకునకు అంతరంగ సంస్కారము కల్గుచున్నది. ఆ సంస్కారమునకు ముందుగా నాడీపరిశుద్ధి

మాధవ

కలుగును. దీనివలన యోగికి శక్తులు విశేషము పెరుగు
చున్నవని అనుభవజ్ఞులు చెప్పెదరు. సాధకుని శిరస్థాన
మున సహస్రారచక్రము న్నది. ఆ చక్రము సహస్రదళము
లతో నుండు పద్మమువలె యున్నది. మహాత్ములు కోరి
కల్గిన సంస్కారము దేహమును గట్టి సహస్రాని ధ్యానములతో
సంబంధము పొందుచున్నది. కావున సహస్రార పద్మములోని
దళసంఖ్యానుసారముగా సహస్రసంఖ్యకనామ జపము చేయుట
ఒక విధానమై యున్నది. కావుననే అకారాది క్షకారాంత
వర్ణమాలను పదిపర్యాయము లావృత్తము చేసి యోగులు
సహస్రారసంఖ్యకు సరిపుచ్చుకొను చున్నారు. శ్రీదేవీ
నామావళిసహస్రసంఖ్యతో నుండుటయు సహస్రసంఖ్యకు గల
ప్రాధాన్యము గోచరమగుచున్నది. ప్రతిపూటయు సహస్ర
జపమొనరింపవలయుట విహితమగుచున్నది. అంతగా చేయు
టకు సమర్థులు కానివారు శతసంఖ్యాక జపము ను చేయవల
యును. "త్రిశతంశతమేవవా" అను వచనమిందుకు ప్రమా
ణము. అష్టోత్తరశతజపము చేయుట ఒక విధానమై యున్నది
శివకేశవాదులకు సంబంధించిన నామావళియు శతసంఖ్యతో
ఒప్పారుచున్నది. సాధకుడు ప్రతిదినమును ౨౧౬౦౦ శ్వాస
నిశ్వాసములను విడుచుచున్నాడు. రెండువందల సంఖ్యతో
దాని విభాగింపగా ౧౦౮ సిద్ధమగుచున్నది. ఇట్లా పర్యాయ
మునకొక అష్టోత్తరశతము చొప్పున ఉదయము శతపర్యాయ
ములును సాయంసమయమున శతపర్యాయములను జపమొన
రించినచో శ్వాససంఖ్యా సమానాకారమున జపమొనరించి

మాగన

నట్లగుచున్నది. ఈయర్థమును హృదయమున భావించి సాంప్రదాయికులు షష్టి శేషమును నిర్దేశించి యుందురు. ఇచట నీయర్థమునుకూడ భావింపవలయును. శ్రీదేవీపాదద్యుతులు మేళనము పొందియున్నవి. అందు ఆగ్నేయకళలు ౧౦౮. మానసమునగు ప్రసవమును అగ్నిదేవు డందు జాటుచున్నాడు. కావున దేవీభావనచేయువారలకు తత్పాదద్యుతుల సంఖ్యా సమానాంకాధికమును జపపూర్వకము నిర్దేశించుట సూచించు చున్నది. దేవీపాదద్యుతులలో సూర్యకళలు ౧౨౮ కాక పోయినను శేషమును భావించవలయును. మాలినీవిజయోత్తర తంత్రమందు సూర్యాకృష్టి విద్య ఉపదేశింపబడినది. సూర్యమండలాంతర్వర్తిని అగు శ్రీదేవీస్వరూపమును ధ్యానించుచు ఆఆ కృష్టివిద్యను ఆరాధింపవలయునని సామయికుల అభిప్రాయము. ఆవిద్యాసాధనప్రణాళిక ఆతంత్రగ్రంథమందు స్పష్టముగా నిర్దేశింపబడినది. మొత్తముమీద నట్టి సాధనకు ఉత్తమసాధకుడు ౧౨౮ దినములు ప్రయత్నింప వలసియున్నదని యిచటి నిర్దేశము. కావుననే సాంప్రదాయికులు కొందరు వర్ణమాలననుసరించి జపించుటలో ఆదిక్షాంత ముచ్చరించి అ, క, చ, ట, త, ప, య, శ, లను ఉచ్చరించి, ఋ, ౠ, ఌ, ౡ కలిపి ౧౬ స్వరముల కలిపి శ, య, ప, త, ట, చ, క, అ, ఉచ్చారణ చేయుచు క్షాదిగా అంత ముచ్చరింతురు. ఇట్లు సంఖ్యాసవిశేషములున్నవి. కొందరంతటి సంఖ్యతోనైన జపము చేయజాలక ఏబదిపర్యాయములు కొందరును నక్షత్ర సంఖ్యతో ౨౭ పర్యాయములు కొందరును పదిపర్యాయ

మాధవ

ములు కొందరును చేయుచున్నారు. ఇవ్యాపి ప్రశంస నీయములు కావు. కాని జపసంఖ్యాన పద్ధతులలో తారతమ్యము లేదు. ఆయా అధికారికి ఆయావిధాన ముత్తమము. అధికారి విశేషమునుబట్టి విధానములందు విశేషము నూహించుట అసముచితము కాదు. వర్ణమాలానుసారముగా జపముచేయుట యుత్తమమని తలచవచ్చును. తదనుసారముగ చేయు జపములలో అనేకవిశేషము లున్నవి. వానిలో కొన్ని వివరింప బడినవి.

దేవీరూపమునందు వర్ణవిన్యాసమును భావించుటయే కాక సాధకుడు తన దేహాగతముగకూడ వర్ణములను భావించి జపింపవచ్చును. తన దేహమున సుషుమ్నానాడిగాం దను గతమైయున్న చక్రములందు వర్ణభావనచేయుచు జపింప వచ్చును. ఇట్లే వర్ణమాలానుసారముగా జపించు విధాన మున కల విశేషములను సంప్రదాయ పరిపాటిలో తెలియ వలయును.

న్యాసము

జపము చేయుటకు ముందుగా సంకల్ప గురుధ్యాస, న్యాస, ధ్యేయ ప్రార్థనాది విశేషము లనేకము లున్నవి. న్యాసవిధానములేక జపమునకు పూనుకొనరాదు. మంత్రాక్షరములను భావనాపథమున భావింపచేసికొని తదక్షర

సంఖ్యానుగుణముగా ఆవృత్తులతో జపించుటయు ఒకవిధానము. ఇట్లు మంత్రాక్షరములను భావనచేసిన తనదేహమున ఆయా అవయవములందు న్యాసముచేయుట న్యాసవిధి అనబడును. ఆ యా న్యాసవిధానమువలన సాధకునిశరీరము మంత్రమయమగుచున్నది. మంత్రమయమగు తనువును వహించినప్పుడే ఆయా మంత్రమును జపించుటకు అర్హుడగుచున్నాడు. జపాంగముగా పూజాంగముగా పారాయణాంగముగా న్యాసము చేయవలయుట సంప్రదాయధర్మము. న్యాసవిధానముకూడ దేవీభావనలో ప్రాధాన్యము పొందియున్నది. తాంత్రికవిధానములలో కూడకొనిన న్యాసవిధులు ప్రత్యేకముగా తెలియతగినవైయున్నవి. జపాంగముగా న్యాసముచేసికొనినపిమ్మట జపమధ్యమందు సాధకుడు లేచిపోరాదు. దానివలన మంత్రమయశరీరమునకు భంగపాటు కల్గునందురు. గర్భస్రావమువలె జపమధ్యమున లేచుట మహాపాపకార్యమని పెద్దలభావము. ఆ జపమధ్యసమయమున (శ్రీ) గురుసన్నిధానమునకు వచ్చినచో తన ఆసనమునుండి లేచి అచటనే నిలువబడుట సంప్రదాయధర్మము. గురువుకాక ఇతరులెవరువచ్చినను ఆసమయమున నమస్కరింపరాదు. (శ్రీ) దేవీభావన చేయువానికి ఇతరులెవ్వరును ప్రధానులుకారు.

శ్రీ

జపము

జపవిధానము లనేకము లున్నవి. వానిలో క్రింది కొన్ని ప్రకారములు భావకులకు మనోహరములుగా నుండ వచ్చును. ఇచటి విశేషము విపులముగా మాతృసంగ్రహము నుండి తెలియవచ్చును. నిత్యజప మవశ్యకర్తవ్యము. ఆపత్కాలమున కూడ దీనిని విడువరాదు. ఆశౌచాదికము సంప్రాప్తమైన సమయమునకూడ జపమును మాని వేయరాదు. ఉపదేశము పొందినపిమ్మట దినమునకు పదిపర్యాయములు తక్కువ కాకుండునట్లుగా అవశ్యము మంత్రమును జపింపలయును. "జాతాన్ త్రాయత ఇతి జపః" ప్రపంచధర్మమున ఉత్పన్నమైన మానవుల నందరను పరిపాలించునది కావున జపమను నామము సార్థకము. 'యజ్ఞానాం జపయజ్ఞోస్మి' అని కృష్ణభగవానుని వచనము. దీనివలన జపయజ్ఞమునకుకల ప్రాధాన్యము విస్పష్టమగుచున్నది. సర్వయజ్ఞములకన్న జపయజ్ఞము సులభమగునది కావచ్చును. జపయోగావలంబకునకు మహాప్రతిభలు సిద్ధించును. వేదమంత్రమును ఆశించుటయే తపమని పరిగణించుచున్నారు. శౌనకుని ఋగ్విధానము ఈ విషయముల తెల్పుచున్నది. నియమానుసారముగా నిత్యజప మనుష్ఠించు సాధకునకు నిత్యదోషములు దూరీకృతము లగును. ప్రసన్నత సంప్రాప్తమగును. ధర్మశ్రద్ధ కల్గును. ప్రత్యవాయ వినాశమే నిత్యమునకు ఫలము.

శ్రీ

ఎప్పుడో ఒకప్పుడు విశేషముగా చేయవలసినది నైమిత్తికజపము. పూర్ణిమ నవమి అష్టమి ఇటువంటి పర్వదినములందును శుక్రవారమునందును ఉత్సవసమయములందును గ్రహణకాలమునందును నైమిత్తికజప మొనర్పవలయును.

ఆర్తులగువారు అర్థార్థులగువారు కామ కాములు కామ్యజపము చేయుదురు. నిత్యనైమిత్తికములకన్న కామ్యజపమునందు పవిత్రత, నియమపరిపాలనము, సావధానత, జాగరూకత, స్థైర్యము, మితాహారము, నియమరక్షణము, అత్యంతావశ్యకములు. నియమసముదాయమున వ్యత్యస్తమునన్ హానికల్గును. కామ్యజప ముచితముకాదు. క్షుద్రదేవతారాధనము అధికముగానుండును. దేవీసమారాధన చేయు మానవుడు దేవీప్రభావమును క్షుద్రములగు తన కోరికల పరిపూర్తికై వినియోగించుకొనరాదు.

అవిధిపూర్వకము, అనియమపూర్వకముగా, మంత్రశుద్ధిలేక, సద్భావనలేక, శ్రద్ధలేక, దేవారాధనలేక, చేయు జపము నిషిద్ధజపము. ఇట్టిదానియందు హాని అధికముగా కలదు. ప్రాయశ్చిత్తజపమని వేరొకటి కలదు. అది దురితనాశనమునకై చేయబడును. మానవస్వభావమున దోషములు సహజములు. దోషములకు తగినట్లుగా జపము చేయుట యుండును. అచల జపము మరియొకటి. సంకల్పపూర్వకముగా మానసస్వాస్థ్యము కల్గిన ఈ జపము నిర్వర్తింపబడును. దీనివలన గుప్తశక్తులు వికాసము పొందుచున్నవి. ఈ జపస్థానపిమ్మట నిశ్చలత పాలింపబడును. దీనివలన

మాధవ

ఆధ్యాత్మిక వికాసము కల్గుట ప్రసిద్ధము. ఇది ఉత్తమమైన జపవిధానము. చలజపమని వేరొకటి కలదు. ఏసమయమున నైనను తానెట్లున్నను నామకీర్తనమువలె జపముచేయుట చలజపము. సత్యశుద్ధి పవిత్రతాదులు దీనియందు నియమములు. ఈ చలజపమున సమయసార్థకత కల్గుచున్నది.

వాచికజపమని మరియొకటి కలదు. మంత్రాక్షరముల నుచ్చరించుటలోని విశేషము దీనియందున్నది. మంత్రోచ్చారణ విధానములలో వాచికమైన జపము అధమమని కొందరందురు. విధియజ్ఞముకన్న దశగుణితమైన ఫలము దీనియందున్నదని మనువు చెప్పుచున్నాడు. ఈ జపమునందు యోగశక్తుల లాభము కల్గును. షట్చక్ర వర్ణ బీజవినియోగ లాభము కల్గును. వర్ణబీజశక్తులకు జాగృతి కల్గును. వాక్కు పరిశుద్ధిపొందును. ఉపాంశుజపము తరువాతిది. ఇందులో మనోమూర్ఛనమున్నది. ఏకాగ్రత అంతర్ముఖత ఇందవసరము. నెమ్మదిగా తనకు మాత్రమే విన్పడునట్లుగా జపించుట దీని స్వరూపము. వాచికజపమువలన కల్గు లాభము దీనివలనకూడ కల్గును. తపస్తేజము సిద్ధించును. స్థూలమునుండి సూక్ష్మము నన్వేషించుట ఇచట భాసించును. మస్తకమునందును లలాటమునందును ఉపాంశు జపానుభవము సాధకునకు గోచరము కాగలదు. భ్రమర జపము అత్యుత్తమమైన వేరొకవిధానము. దీనియందు ప్రాణ గతి మందగించును. గుంజారవానుభవము దీనియందు కలదు. ఆధారమునుండి ఆజ్ఞాంతమువరకు నాదమనుసంధానింప

బడును. నాదసంగీతములైన చక్రముల విభేదనమున కిది ఉపయోగించును. ఇది చక్కగా అభ్యాసమునందున్న వారికి పూర్వజన్మస్మృతి కల్గును. తైజసపరమాణువులు గోచరించును. అనాహత సంగీతము వినబడును. చేతనశక్తి స్ఫుటభావము నొందును. దివ్యజగత్తు ప్రతిభాసించును. మానసజపము వేరొకవిధానము. మంత్రార్థచింతనము దీనియందుండును. సగుణము నుండి నిర్గుణమును సంధానించుట, నాదబ్రహ్మానుసంధానము చేయుట, దీనియందనుభూతము లగును. మొత్తముమీద మంత్రచింతనము నాదానుసంధానము ప్రకాశానుభవము దీని విశేషములని గ్రహింపవచ్చును. మహాత్యాగియగు సాధకుడు అఖండ జపమును చేయును. ధ్యానము చేయగా చేయగా శ్రాంతి గల్గునేని జపమొనరింపవలయును. జపమొనరింపగా శ్రాంతుడైనచో ధ్యానమొనరింపవలయును. జపధ్యానశ్రాంతుడగుచో ఆత్మవిచారము చేయవలయును. ఈ విధాన మీ జపమున కలదు. శరీరయాత్రకు తగిన భోజనమును కూడ మాని, త్యాగులు ఈ అఖండజప మొనరింతురు. అజపాజపమని వేరొకటి యున్నది. ఈ జపము సహజము. ఇదియే హంసజపము. "దేవియే జపముచేయును. నేను దివ్యత్వము ననుభవించెదను" అని ఈ జపసాధకుడు భావింపగలడు. రావిచెట్టునకు కాని దేవాలయమునకు కాని గురుదేవునకు కాని ప్రదక్షిణము చేయుచు జపించుట ప్రదక్షిణ జపము. సామాన్యముగా జపముచేయునపుడు మంత్రాక్షర నాదమును భావనచేయుట

మాధవ

శ్రీ

అత్యావశ్యకము. ఆవిధముగానే లక్ష్యమును నిరతముగ భావనచేయుచు అజప మొనరింప వలయుట ఆవశ్యకము. వీనియందు మంత్రనాదమునుకాని మంత్రార్థమునుకాని విడువ రాదు. లక్ష్యనాదాత్మలను అనుసంధానము చేయుచు జపించుట జపవిధానములలో అత్యుత్తమము. ఈ పైచెప్పిన జపపద్ధతులలో సాధకులు పూర్వాపరీభావమును భావింపవల యును. "జపాత్ సిద్ధిః జపాత్సిద్ధిః జపాత్సిద్ధిః నసంశయః" జపమువలన సిద్ధి కల్గుననుట నిస్సంశయము.

మంత్రోపాసనా విధానమంతయు భక్తియోగముల ధారణతో కూడుకొని యున్నది. ఒక్కొక్క సాధకునకు ఒక్కొక్క మంత్ర మభీష్టమగును. ఆతని జాతక విధానము ననుసరించి గ్రహకూటముల పరిస్థితులనుబట్టి జపమంత్రమును స్వీకరింపవలయుట సాంప్రదాయము. ఒక్కొక్క సాధకునకు జన్మనక్షత్రాదుల ననుసరించి కొన్నికొన్ని మంత్రములు అను కూలములగును. గ్రహకూటములయొక్క ఉచ్ఛ నీచ భావ ములను తెలిసికొని మంత్రస్వీకారమున ప్రయత్నింపవలయును. అట్టి నియమమును పరిపాలింపక మంత్రస్వీకార మొనర్చినచో ఆమంత్రము విపరీత ఫలప్రదమగును. యథావిధిగా సంప్ర దాయము ననుసరించి మంత్రదీక్షను పొందవలయును. జన్మాం తరసంస్కారఫలముగా ఒక్కొక్కనికి ఒక్కొక్క మంత్రము నందు ఆదరవిశేషము కల్గును. ఆయామంత్ర దేవతలందును అభిమానవిశేష ముదయించును. అట్టి మంత్రస్ఫురణకూడ ఒక్కొక్కని స్వప్నమునందు ఉపలబ్ధము కావచ్చును. మంత్రో

మును పరిపూర్తి మొనర్చుకొని తన చిత్తవృత్తి కనుకూలమగు నట్టి జపవిధానమును స్వీకరించి జపించు సాధకునకు అంతరాయములు కలుగవు. సక్రమముగా మంత్రదీక్షను స్వీకరించిన సాధకుడు తనజన్మమధ్యమున నెన్నడును మంత్రత్యాగ మొనరింపరాదు. ఆశౌచము సంప్రాప్తమైనను అల్పసంఖ్యగానైనను అనిత్యముగా జపింపవలయుట విధి. నిత్యానుష్ఠానమందు నిరతుడై ప్రవర్తించునట్టి మానవునకు ఎట్టి ప్రమాదపాటును లేదు. కాని అంతటితో పరిపూర్తి పొందరాదు. ఒకొక్క మంత్రము సిద్ధిప్రదమగుటలో కొంత జపసంఖ్య నియమింపబడియున్నది. దీక్షాసహితుడై నియమయుక్తముగా ఆయా మంత్రముల జపసంఖ్యను సమగ్రముచేయుటకై పురశ్చరణ జరుపవలయును. పురశ్చర్యావిధానము ముఖ్యముగా ఫలదాయకమున్నది. పురశ్చరణవిధానమునను మంత్రసిద్ధిని పొంది నిత్యానుష్ఠానమునను అత్యంతాసక్తుడు కావలెను. అట్టిసాధకుడే జపఫలములను పొందగలడు. జపము చేయునపుడు ఇతరులకుమాత్రము వినబడునట్లుగా జపించుట సముచితముకాదు. కేవలము తనకుమాత్రమే తెలియునట్లు సన్నదిగా ఉచ్చారణ చేయుచు జపించుట మధ్యమ పద్ధతి. కంఠతాల్వాదుల సంబంధమేమాత్రమును లేక తన హృదయాకాశమునందే మంత్రాక్షరముల నన్నిటిని భావించుచు మానసికజపము చేసికొనుట ఉత్తమమగు పక్షము. అట్టి ఉత్తమత్వమును సంపాదించినపిమ్మట క్రమక్రమముగా తనయందలి నాదమును అవగాహనము చేసికొనవలయును.

పరాపశ్యంతీ మధ్యమా వైఖరీ రూపమున ఉన్నట్టి వాక్సము దాయము భావనలో గోచరింపవలయును. తనలో మంత్రాక్షర బీజములు ఎచటనుండి వెలువడుచున్నవో యే యే విధమున ఆధ్వని శరీరమందు ప్రసారము పొందుచున్నదో ఎట్లు స్ఫుటభావము పొందుచున్నదో ఈ అంశవిశేషముల నన్నిటిని సాధకుడు తెలియవలసియున్నది. క్రమక్రమముగా ఇట్టి నాదాభ్యాసమున అభ్యాసమును పొందినవాడైనచో తన యందలి అంతర్నాదములను సాధకుడు గ్రహింపగలడు. అట్లు తనచే గ్రహింపబడిన ఆనాదము ప్రణవనాదైక్యమును పొంది శబ్దబ్రహ్మను అవగాహింపచేయును. శబ్దబ్రహ్మ నిష్ణాతుడైనవాడు పరబ్రహ్మను పొందునని ప్రామాణికులు చెప్పు చున్నారు. తనలోనుండి వెలువడిన మంత్రనాదము మన స్సంకల్పమందు అనుగతమై మహావిశ్వమునందు వాతావరణ మును యోగ్యము చేయగలదు. అట్లు విశ్వగోళమునందలి పరిస్థితి మంత్రపూతమైనచో మంత్రమయీ దేవతామూర్తి సాక్షాత్కారమును సాధకుడు పొందగలడు. జపాభ్యాసము నందు మానవుడాసక్తుడైయున్నప్పుడు ఆతనియందలి శక్తి ప్రసారము పొందుచుండును. ఆజ్ఞాచక్రమువరకు శక్తి ప్రస రించినపుడు సాధకునకు ఉన్మనీభావము కల్గుచున్నది. ఆ అవస్థలో తన మనోరూపమంతయు మంత్రనాదమునందు ఐక్యము పొందును. ఆసమయమున ఏదియు వివిక్తముగా గోచరింపదు. ఆ యనంతరము నాదప్రసారము తనయందంతట నదియే బ్రహ్మపథమును పొందుటకు ప్రవర్తించును. శ్రద్ధా

పూర్వకముగ జపించినను వేరొకవిధమున జపించినను మంత్ర నాదమువలన కలుగవలసిన ఉత్తమ ప్రయోజనము కల్గును. కాని శ్రద్ధాయుతమగునట్టి అర్థవిజ్ఞానపూర్వకమగు విధానమునందు మహాత్మ్యమున్నదని విజ్ఞులు పలుకుచున్నారు. జపశక్తియుంతయు ధ్యానమునకు సమర్థమగునది కావలయును. కావుననే జపముకన్న ధ్యానము ఉత్తమమని గీతావచనము చెప్పుచున్నది.

అర్చావిధి

శ్రీదేవీపూజాపద్ధతి సకల పూజాపద్ధతులందును విశిష్టమైనది. శ్రీవిద్యాసంప్రదాయమునందలి పూజావిధానమువలె రమణీయమగునట్టి పూజాపద్ధతి ఇతరములందు కన్పడదు. ప్రథమమున సచ్చిదానందాత్మకమగు బ్రాహ్మీశక్తి నాదరూపమున మంత్రస్వభావము పొందినది. ఆమంత్రమయీ దేవత సృష్టిక్రమమున యంత్రరూపిణి యగుచున్నది. కావున సాధకుడు యంత్రమునందు పూజచేయుట సముచితము. పారమేశ్వరశక్తి కొన్నికొన్ని స్వరూపవిశేషములందు సిద్ధస్వభావముతో నుండును. అట్టి స్వరూపవిశేషములను స్వీకరించియు పూజలను ఆచరించుట సంప్రదాయముగా నున్నది. నర్మదాది నదులందుత్పన్నమైన బాణలింగములందును, కేవల రమణీయమగు భూప్రదేశమందును, అగ్నియందును, ఉదకమందును, సూర్యునందును, గోడపైనను, పట్టువస్త్రాదులం

మను, శ్రీమండలమందును, ఫలకమునను, శిరః ప్రదేశము నను, హృదయమునందును, ఇట్టి స్థానవిశేషములందు, దేవి భావనచేసి పూజల నాచరించుట సంప్రదాయధర్మము. సామాన్యముగా యంత్రమునందు దేవీధ్యానము విధింపబడు చున్నది. "యంత్రణాత్ యంత్రమిత్యాహుః" కామక్రోధాది దోషముల వలన సముత్పన్నములైన దోషముల నన్నిటిని యంత్రణము చేయునది యగుటవలన యంత్రమను పేరు సార్థకమగుచున్నది. మంత్రదేవతానుసారమున యంత్రము భిన్నముగా నుండును. ప్రతియంత్రమునందును సృష్టియొక్క ప్రణాలిక కన్పడును. బిందుకోణవృత్తములు దళములు అన్నియు యంత్రములందు కూడుకొనియుండును. సర్వాధారమైన పరమాత్మ మహా బిందువు. మహాబిందువునుండి సృష్టియంతయు వెలువడు చున్నది. మహాబిందువునందు అంతర్లీనమై విమర్శస్వభావమున దేవీతత్త్వమున్నది. ఆతత్త్వముయొక్క స్ఫుటావస్థయే చక్రమునందు కోణాకృతులతో కన్పడును. పరస్పర సమ్మిశనాత్మకమైన వృత్తము మిశ్రబిందువు. ఇట్లు ప్రతియంత్రము నందును శివశక్తులయొక్క సమావేశమును అభ్యూహింపవల యును. విశ్వవిశ్వమునంతను పరమేశ్వరిగా భావించి ఆ మహా పరమేశ్వరిని శ్రీయంత్రముగా భావించి పూజించుట సర్వో త్తమభావము. విన్యాసపద్ధతిలో యంత్రమును అనేక విధముల విన్యసింతురు. నియతములైన కొలతలనుబట్టి ఆయా రేఖల నన్నిటిని విలేఖించి ప్రదర్శించునట్టి భూప్రస్తార మొక విధానము. యంత్రమునకు సంబంధించిన పొడుగు వెడల్పుల

వలె నియతమైన ఎత్తు కల్గినట్లుగాకూడ యంత్రనిర్మాణము చేయుట మేరుప్రస్తారమందురు. కైలాస ప్రస్తారమనునది వేరొకటికలదు. శ్రీయంత్రముయొక్క విన్యాసపద్ధతి ముందు స్పష్టము చేయబడును.

ఆయా నియతమైన ప్రదేశములందు యథావిధిగా గురుప్రతిష్ఠితమైన యంత్రమునుంచి పూజించుట ఉత్తమ సంప్రదాయము. తాను పూజించునట్టి యంత్రము గురుప్రదత్తము కావలయును. ఏది యేనివిధమున యంత్ర ముపలబ్ధమైనను దానిని గురుస్పర్శచేత పవిత్రము చేయవలయును. పూజాసంప్రదాయములందు అనేకాచారము లుండును. వామాచారుడు పూజించిన యంత్రమును దక్షిణాచారుడు స్వీకరింపరాదు అని మంత్రవిదులు పలుకుచున్నారు. ఇందలి విశేషరహస్యములను గురుసంప్రదాయ క్రమమున తెలియవలయును. సాధకులకు సౌలభ్య సంపాదనమునకై పూజ ఏర్పాటు చేయబడినది. పూజావిధానమువలన మనస్సునకు నిశ్చలత ఏర్పడును. స్థిరనిష్ఠ కల్గును. లోకసంగ్రహము కూడ సంపాదింపబడును. కేవలము ఆయా మూర్తియందే పరమేశ్వరసత్త ఉన్నదని ఎవరును అనరు. తద్రూపయంత్రములు ఆధారముగా విశ్వసదాత్మను గ్రహింపవలయునని తాంత్రికుల సిద్ధయప్రణాలిక. పూజావిధానమందు ఏదియేని స్థిరలక్ష్య ముండవలయును. పూజావిశేషము చక్షుః ప్రత్యక్షమగు బాహిరరూపమును కాంక్షించునది యగును. ఏదియేని రూపము నవలంబము చేసికొని యంత్రమయా

మాధవ

భావన చేయుచు దేవినిష్ఠను పొందుటయే పరమావధిగా చెప్పబడుచున్నది. ముఖ్యముగా పూజయందు రెండు విధము లున్నవి. ఒకటి బాహ్యపూజ. వేరొకటి అభ్యంతరపూజ. బాహ్యపూజయందే సామగ్రియొక్క అపేక్షయున్నది. అంతర పూజయందీ అపేక్ష లేదు. పామరులగువారు బాహ్య పూజలందు అధికాదరమును ప్రదర్శింతురు. అంతకన్నను ఉత్తమాధికారులు మానసపూజయం దభిలాషపడుదురు. మరికొందరు నిరంతర భావనా నిమగ్నులై పూజావిశేషమునే మరచిపోదురు. అంతకన్నను ఉత్తములగువారు అహంభావనతో పరితృప్తిని పొందుదురు. మొత్తముమీద ప్రజా సముదాయమునకు అభిమానవిశేష ముదయింప చేయుటకై బాహ్యపూజనుకూడ ఎంతటి ఉత్తమునకైనను ఆచరణీయముగా తలచినారు. బాహ్యపూజ నాచరించునట్టి అత్యుత్తమాధికారి తన యర్హతా సమర్థతా విశేషముల ననుసరించవలయునే కాని పూజావిశేషమును లోటుపరచరాదు. అట్టిది లోకసంగ్రహము కాజాలదు. బాహ్యపూజ పరతంత్రులగు వారలకు కాలదేశాది నియమము లనేకము లున్నవి. పరమేశ్వర పూజకు ఒకదేశమని ఒకకాలమని నియమమక్కరలేదు. శుచిగా నుండి ఏదేశమునన్నైన ఏ కాలముననైన పూజలను నిర్వహింపవచ్చును. కాని లోక ప్రరోచనాసముత్పాదనమునకు కొన్ని సవిశేష నియమములు బోధింపబడినవి. శ్రీదేవీప్రాదుర్భావాది విశేషములును అచట సంగతములు చేయబడినవి.

(శ్రీ)

శరన్నవరాత్రములందును వసంతనవరాత్రములందును (శ్రీ) దేవీపూజామహోత్సవములు సవిశేషముగా ఆచరింపబడును. ఈ రెండుసమయములకును యమదంష్ట్రికలని పేరు. ఇవ్వి అనేకారిష్టములను సంపాదించును. అట్టి అరిష్టములను నిలుగడుండ చేసికొనుటకై దేవీపూజల నాచరింప వలయును. ఈ పూజావిధానముల నవరాత్రములందాచరించుట సంప్రదాయసిద్ధమైయున్నది. ఇట్లే మాసమాసమందును అష్టమి, చతుర్దశి, అమావాస్య పూర్ణిమలయందును, శుక్రవారములందును, దేవీపూజలకు ప్రాధాన్యము తలచుచున్నారు. త్రిపురసుందరీదేవి చిదగ్నికుండమునుండి రాత్రిసమయమున ప్రాదుర్భావము పొందినది. కావున సాయంసమయములందు పూజను సవిశేషముగా నిర్వర్తించుచున్నారు. ఇంకను చంద్రసూర్యోపరాగసమయములందును విశిష్టకాలములందును పూజల నాచరింతురు. పరమేశ్వరీపూజకు రాత్రి తొమ్మిది గంటలనుండి తెల్లవార నాల్గుగంటలవరకు ఉత్తమమగు కాలమని పూజాధురంధరులు పలుకుచున్నారు. పరిపక్వ [illegible] మును భావింపగల్గిన మహాశయులు ఏసమయమైనను పూజకు సముచితమే అని చెప్పినారు.

పూజలందు సామాన్యముగా భేదమును పరిగణించుట అవసరముకాదు. [illegible] విశేషములను అనుసరించిన పద్ధతులు భిన్నములుగా నుండవచ్చును. ఆదృష్టితో వేరువేరుగా నిర్ణయించుటయు అసముచితముకాదు. దేవీపూజలో సంఖ్య అపేక్షితముకాదు. అయినను సాధకసౌలభ్యమునకు అదియు

మాధవ

అపేక్షితమగుచున్నది. ఎన్నివిధముల పూజ నాచరించినప్పటికి అన్ని విధానములునుకలసి ఒకటియే మహావిధానమగుచున్నది. అదియేమహాపూజ. సౌలభ్యసంపాదనమునకు అవాంతరభేదములనుకూడ పరిగణనచేయుట ఆవశ్యకమని తలచినారు. భేదప్రభేదములతో కూడుకొనినపూజను ఆచరించుటకు ఏ ఒక్కడో సమర్థుడగును. అట్టియాతడే పూజలను చేయుట సముచితము. ఆరాధనయందసమర్థుడగునేని అర్చనసాధనములనైనను సంపాదించి పూజచేయువాని కిచ్చుట సముచితమని చెప్పుచున్నారు. అర్చనసాధనముల నిచ్చుటకును సమర్థులు కాకపోయినచో అర్చాదర్శనమైనను ఒనరింపవలయునని సాంప్రదాయకుల నిర్దేశము. ఇతరదేవతలకు చేయబడునట్టి ఆరాధన పూజయనబడుచున్నది. శ్రీదేవి విషయమున ఇదియే ప్రధానముగా అర్చనయని, వరివస్యయని, చెప్పబడును. ఇట్టి ఈదేవీపూజావిశేషమందలి, ప్రవిభేదములు ఐదువిధములని, పదునారువిధములని, అరువదినాల్గువిధములని, చెప్పుచున్నారు. తాంత్రికములైన ఆయా విశేషములందు కూడుకొనిన అద్భుత విశేషములను నిరూపించుటకు ఈ చిన్నిఅవకాశము అపర్యాప్తము. ఏ పూజావిశేషమందైనను పంచభూతములకు సంబంధించిన పూజాద్రవ్యములు కన్పడును. వీనినన్నిటిని భావించగా ఈ భావము సుబోధము కాగలదు.

శ్రీశక్తిస్వభావమునుండి పంచభూతములు వెలువడినవి. సాధకుడును పాంచభౌతికవిలాసముతో కూడుకొనియున్నాడు.

ఆయాభాసముల సవిశేష సంబంధమువలన మానవునియందు అహంకారాత్మకమగు ప్రవృత్తి జనించుచున్నది. ఈ సర్వాహంకారములను శ్రీదేవీసన్నిధానమున ప్రవిలాపము చేసికొనవలయును. ఆ ప్రవిలాపన విధానమే ఈ పంచపూజలో చెప్పబడుచున్నది. "నాయందలి భౌతికాంశములను, తజ్జన్యములైన సర్వాహంకార ప్రకృతులను, ఓ దేవీ! నీయందు ప్రవిలాపము చేయుచున్నాను" అని పూజారహస్యము. ఈ అభిప్రాయము మూలముగా అంగోపాంగములు ఇతరపూజలలో కూర్చబడుచున్నవి. వానియందు కూడ ఇదియే అర్థము భావింపవలయును. సామాన్యముగా సాధకుడు నిష్ఠాయుక్తుడై ఆరాధన చేయునప్పుడు విశ్వమునంతను మరచిపోవలయును. తనయందలి స్త్రీత్వమునుగాని పురుషత్వమునుగాని మానవత్వమునుగాని, స్మృతిలో నుంచుకొనరాదు. అంతియేకాదు. శ్రీదేవికన్న అతిరిక్తముగా తనను సత్తకూడ భావింపరాదు. కేవల చిన్మాత్ర ప్రతిభతో ఆదేవియాగమునంతను నిర్వహింపవలయును.

వామాచారము

పూజాద్రవ్యములను స్వీకరించుటలో ఒక్కొక్క సాధకుడు ఒక్కొక్క అభిరుచిని కల్గియుండును. సామాన్యముగా ఆచార భేదము ననుసరించి సామగ్రి భేదము కల్గుచున్నది. తంత్రగ్రంథములందును వైదికములు కొన్ని వామములు కొన్ని కలవు. వాసిష్ఠసంహితాదులు వైదికములు. మత్స్యసూక్త

మాధవ

దులు వామములు. వామతంత్రానుసారమున వామాచారము ప్రచారమునకువచ్చినది. వామాచారము శీఘ్రఫలప్రదమనియు కొందరు భావించు అవివేకులున్నారు. అర్థవాదాత్మకమైన వచనములను భిన్నార్థములనుగా గ్రహించుటనుబట్టి అనేకు లకు విపరీతమతు లుదయించినవి. విశుద్ధబుద్ధిహీనులైన మానవులు స్వార్థాహంకారతత్వముల నూడుకొని లోకమునకు విపరీతప్రత్యయమును కలుగజేసినారు. వామాచారవిధాన మును సూచించునట్టి వచనములు తంత్రగ్రంథములందు లేక పోలేదు. కేవలము తత్తదాచారములందు అభినివేశమునకై ఇతర విశేషములను మరచిపోయిన పామరులనుకూడ పరమే శ్వరీపూజాతత్పరులను చేయుటకై ఆశాప్రత్యాశలను కలుగ చేసి తంత్రగ్రంథములు లోకోపకారమునుసంపాదించుచున్నవి. అంతియేకాని వానియందే పరమాభిలాష కలవారై ఇతరముల నన్నిటిని ఉజ్జగింపవలయునని గ్రంథములు బోధించుటలేదు. అట్టి ఆ వచనములను యథాశ్రుతముగా గ్రహించి అపార్థము చేయుచు లోకమును వ్యాకులపెట్టుట ఉచితకృత్యముకాదు. లలితాసహస్రనామములందు, కాదంబరీప్రియా, కౌళమార్గ తత్పరసేవితా, మాధ్వీపానాలసా, భగారాధ్యా, మధుమతీ, యోనినిలయా, సవ్యాపసవ్యమార్గస్థా, దక్షిణాదక్షిణారాధ్యా పంచమీ, బిందుదర్పణసంతుష్టా, యోనిముద్రా అనునట్టి నామము లున్నవి. వీని ఆపాతార్థమును చూచినచో వామా చారము దేవీపూజలో ప్రతికూలముకాదని తెలియును. కాని అట్టి మద్యమాంసాది వ్యవహారమే సముచితముకాదు. కావున

విజ్ఞులైన కొందరు ఆయాపదములకు అర్థాంతరమును కూడ అనుసంధానము చేయుచున్నారు. సామాన్యముగా మద్యము, మాంసము, మలము, మూత్రము, మైథునము అను ఈఐదును పూజాంగములని వామాచారులు తలంతురు. మలమూత్రములు మాత్రము ఏహ్యములుగానున్నవని కొందరాస్థానమున మత్స్యమాంసముల నేర్పరచినారు. "వినాలిపిశితాభ్యాంతు పూజనం నిష్ఫలం భవేత్" మద్యమాంసములు లేనిపూజనము నిష్ఫలము. "మద్యంతు భగవాన్ దేవః మద్యంశక్తిః సమీరితా" అని భగవాన్ భైరవులు మద్యస్వరూపులు "సురాశక్తిః శివామాంసం తద్భోక్తా భైరవః స్వయం। తయోః ఐక్యసముత్పన్నః ఆనందో మోక్ష ఉచ్యతే" మద్యము శక్తి. మాంసము శివుడు. వాని ననుభవించువాడు భైరవుడు. ఆ రెండింటివలన కల్గునట్టి ఆనందమే మోక్షము. అని ఈ అర్థమును ఉపబృంహింప చేయునట్టి అనేకవచనములున్నవి. పైన చెప్పబడిన ద్రవ్యములు మకారపంచకమని వారు వ్యవహరింతురు. ఐదవ విధానము సభ్యతకలవా రంగీకరింపతగిన విషయముకాదు. "బ్రహ్మా స్థితః పలలే విష్ణుః గంధే రుద్రశ్చ తద్రసే పరమాత్మా తదాస్వాదే" మాంసమున బ్రహ్మకలడు. దానిగంధమున విష్ణువుకలడు. తద్రసమున రుద్రుడున్నాడు. ఆ ఆనందమున పరమాత్మకలడు. కావున మాంసమును సేవింపవలయును అని చెప్పునట్టి కొన్ని వచనములు కలవు. ఇట్టి వచనములకు యథాశ్రుతార్థమును గ్రహించుట ప్రామాదికము. పామర జనులను ఉపాసనాపరులను చేయుటకై వారికి ప్రరోచన

కల్గచేయుటకై అట్టిఉపాయములు సాధనములు స్వీకరింపబడి నవి. ప్రథమమున అట్టి ప్రరోచనమును సంపాదనచేసి వాని కాధ్యాత్మికార్థమును బోధించి స్వరూప సంవేదనమున కగు ఉపాసనావిధిని వారలచే అనుసరింప చేయుటయే నామా చారముఖ్యాభిప్రాయము. అంతియేకాని వానినే అనుసరింప రాదు.

మానవునకు వైదిక విధానమే శ్రేయస్కరము. వైదిక తంత్రములందు బోధింపబడిన ఆచారములే స్వీకార్యములు. వామోక్తవిధానములు వివేక విజ్ఞానముకల సాధకునకు అంగీ కార్యములుకావు. వంగదేశమునందు శక్తిపూజాసంప్రదాయము విపుల ప్రచారములో నున్నది. అచటివారు సామాన్య ముగా మత్స్యభోజులు. దేవీపూజలలో వారు మద్యమాంస ముల నుపయోగింతురు. వారిసంప్రదాయమే దేశదేశముల వ్యాపించినది. కొందరు వైదికమ్మన్యులు తామును ఆ ఆచార విశేషములనే పాలించుచున్నారు. దినం దిన పూజలో అంద రకును మద్యమాంసములు దొరకక పోవచ్చును. నిత్య పూజకై అవి అపేక్షితములని భావించువారు తామ్రపాత్ర యందు క్షీరములనుంచి మద్యముగా భావింతురు. రాగిస్పర్శ యున్నచో క్షీరములు మద్యప్రాయము లగునని ప్రామాణికుల విశ్వాసము. అట్లే కొబ్బరినీటికిని రాగిస్పర్శయున్నచో మద్య ప్రాయత లోకప్రసిద్ధము. ఈవిశేషములను సంపాదించి పరమే శ్వరికి మద్యనివేదన మొనరించినట్లుగా తృప్తిపడుచున్నారు.

సారాయముయొక్క సారాంశమును సీసాలలో దాచియుంచుకొని, రోజున కొక్క బిందువును నివేద్యాంశమందు కలిపి మద్యభావన చేయుచున్నారు. జ్ఞానార్ణవతంత్రమునందు చెప్పబడిన ప్రకారమున ఆయా పదార్థములను సంపాదన చేసి వానిని పాకమొనర్చి అవశిష్టద్రవ్యమును చిన్న మాత్రలుగా చేసి ప్రతిదినమునందును విశేషార్ఘ్యమునందుంచి మద్యరూపమున భావనచేయుదురు. ఆ ద్రవ్యము మద్యశక్తుల యొక్క సమ్మేళనాంశమున సముత్పన్నమగుచున్నట్లు సుస్పష్టము. నిత్యమును మత్స్యమాంసాశనులై ప్రవర్తించు పామర జనులకు ప్రరోచనను కల్గచేయుటకై బయలుదేరిన ఈసంప్రదాయము ప్రాజ్ఞులలో ప్రసారము పొందుటవలననే లోకమున శక్తిపూజావిశేషములు కొందరిదృష్టిలో అవైదికములగు పాషండాచారములుగా పరిగణింపబడుచున్నవి. అట్లు రహస్యరూపమున మద్యమాంసభావనచేయుచు ప్రవర్తించువారు లోకవంచకులని తెలియవలయును. ప్రాజ్ఞులు లోకమునందు అనుచితము. అట్టివారుకూడ ఈ విశేషమునే అనుసరించుచు రహస్యముగా మద్యమాంసములను సేవించుచు, "శక్తిపూజా విశేష మత్యంతము రహస్యమని, ఇతరులేమాత్రమును తెలియుటకు శక్తులు కారని, అత్యంతమదిగోపనీయాంశమని" ప్రచారము చేయుచున్నారు. మాంత్రికపూజావిశేషమును అత్యంతము బహిరంగము చేయవలసినదని మేమును అనము. కాని అది అంతగా దాచనక్కరలేదని సత్యమును ధైర్యముగా చెప్పుదుము.

శ్రీ

శక్తిని పూజించుట కష్టమనియు, పూజావిశేషములందు శక్తిసాధకుని అణచివేయుననియు కొందరు జంకుచున్నారు.. శక్తి పూజకులకు హాని కల్గునని కొందరు లోకమునకు భయమును కలుగచేయుచున్నారు. జగన్మాతయగు శ్రీదేవీపూజావిశేషము యేమాత్రమును హానికరము కాదు. ఆవిషయమై ఎవరును ఏవిధమగు భయమును పడకూడదు. ఈ వ్యర్థభయములన్నియు నిష్కారణముగా లోకమున వ్యాపించినవి. అనుచితాచారములను స్వీకరించి, శౌచాది విధానములులేక, సంప్రదాయవిహీనులై, ఆభిచారికములను తలపెట్టుచు, ప్రవర్తించునట్టి అన్యాయగాములకు ఏవిధానములందైనను హాని యున్నది. మకారపంచకమునందు ఐదవదియగు మైథున విధానము పూజావిశేషములందు సంక్రమింపచేసి వామాచారులు అనేకానాచారములను అతిచారములను చేయుచున్నారు. పూజాసమయమున ప్రాప్తమైన సామాజికుల కందరకును మద్యపానమున ప్రోత్సాహోల్లాసమును కలుగచేయుదురు. అప్పటి ఆయావేశములో నొడలు తెలియక వస్త్రరహితముగా అందరును నర్తనము చేయుదురు. యథేచ్ఛావిధానమున స్త్రీపురుషులు ఉపభోగము ననుభవింతురు. అచట సంప్రాప్తమైన యువతులు పరమేశ్వరీబుద్ధితో చూడతగినవారు. అట్లు భావించుచును అచటి స్త్రీలను భైరవీరూపమున తలచి పురుషులు తమరిని భైరవీరూపముగా భావనచేయుచు ఆనందభైరవ ఆనందభైరవీ సముల్లాసమున అనుభవింపచూతురు. భైరవీ రూపిణియగు యువతికి సకలపరితృప్తులయందును ఉత్తమపరి

తృప్తిని కలుగ చేయుటకై మిథునకర్మయందు ప్రవర్తించు
చున్నారు. సువాసినీలనుగా పిలచి మిథునకర్మల ప్రసక్తి
యందు వారలనుకూడ చేర్చుచున్నారు. ప్రాణిసామాన్యమం
దును స్త్రీత్వసామాన్యమందును పరమేశ్వరీభావన యుండుట
ఎవరికిని కాదనరాదు. కాని లోకసంగ్రహమొనర్పజాలని విధా
నములను పూజావిశేషములుగా భావించి లోకమునకు విరుద్ధ
బుద్ధిని కల్గచేయుట అసమంచితమని భావింపవలయును.
వామాచారమును భావములో అనేక విరుద్ధాతిచారములను
చేయుచున్నారు. అవియేవియు ప్రాజ్ఞుల విషయమై క్షంతవ్య
ములుకావు. కొన్నికొన్ని యెడల స్త్రీ యోనిమండలమును
పూజించుటయు సంప్రదాయముగా నున్నదని కొందరందురు.
"యోనిమండలపూజిని భగారాధ్యా" అను పదమునకీయర్థమునే
చెప్పుచున్నారు. 'బిందుతర్పణ సంతుష్టా' అను పరమేశ్వరీ
నామములకు స్త్రీపురుష సమావేశ సంపాదిత మిశ్రబిందు
తర్పణసంతుష్ట అనియు నర్థము చెప్పుదురు. ఈ అనౌచిత్య
మును ఇచట విమర్శించుటయు సముచితము కాదు. పాఠ
కులే భావింపవలయును. వామమార్గమున ఇట్లు భావించుట
ఉచితముకాదు. వామానుసరణమున విష్ణులోకప్రాప్తి కల్గు
నని ప్రామాణికవచనము లున్నవి. వామపదమునకు ప్రశస్త్య
మని అర్థము. "వామో మార్గః పరమగహనః యోగినామప్య
గమ్యః" వామమార్గము అతికఠినము. యోగులకును అది
అగమ్యము. ఇంద్రియలోలత్వము కల్గిన మూఢజనులకు
ఇది గమ్యము కానేరదు. "లోలుపో నరకం ప్రజేత్" అని శివ

మాధవ

వచనము. జితేంద్రియులైన యోగులే వామమార్గమున ప్రవర్తింపవలయును.

"పరద్రవ్యేషు యోఽంధశ్చ పరస్త్రీషు నపుంసకః। పరాపవాదే యో మూకః సర్వదా విజితేంద్రియః తస్యైవ బ్రాహ్మణస్యాత్ర వామేస్యా దధికారితా" అని మేరుతంత్రము చెప్పుచున్నది. బ్రహ్మరంధ్ర సహస్రదళమునుండి సుధా ద్రవము స్రవించును. కులకుండలినీ ద్వారమున యోగి జనులు ఆ సుధారసము నాస్వాదింపగలరు. ఇదియే మద్య పానము. పుణ్యాపుణ్య పశువును జ్ఞానఖడ్గమున వధించి తనచిత్తమును పరతత్వమందు లయింపచేయువాడు మాంసా హారి.

యానాడీ సూక్ష్మరూపా పరమపదగతా సేవనీయా సుషుమ్నా సాకాంతాలింగనార్హా న మనుజరమణీ సుందరీ వారయోషిత్। కుర్యాత్ చంద్రార్క-యోగే యుగ పవనగతే, మైథునం నైవ యానం। యోగీంద్రో విశ్వకందే సుఖమయ భవనే తాం పరిష్వజ్యనిత్యం.

పరమానందమును పొందింపచేయునట్టి సుషుమ్నా నాడి బ్రహ్మదండమునందు కలదు. అదియే సేవనీయమగు కాంత. మనుజరమణిగాని వేశ్యకాని అచట ఉద్దిష్టముకాదు. సుషుమ్నను సహస్రారములోని బ్రహ్మతో కూడుకొనచేయు టయే మైథునము. ఇతరముకాదు. ఈవిధమున తంత్ర గ్రం థములందు ఆయాపదములకు ఆయా అర్థములను చెప్పు

చున్నారు. ఇట్టి ఈ వామాచారము ఆధ్యాత్మికముగా సమన్వయపరచినప్పుడు ఉత్తమమార్గమునే బోధించునుగాని దాని నామమాత్రార్థములో లోకము వ్యామోహపాటును పొంది భ్రష్టమగుచున్నది. సాత్త్విక రాజస తామస భేదమున, వామమార్గము త్రివిధము. కాలికము నామము చీనము సిద్ధాంతము శాంబరము అని వామము ఐదువిధములు. కౌలాదులందును అవాంతరభేదములున్నవి. వాని భేదప్రభేదములందు ఆధ్యాత్మికముగా సమకూర్చుకొనిన సమన్వయము మనోహరమైయుండును. ఇష్టపూజలో షోడశోపచారములందు బలిదానము మహా ప్రధానోపచారముగా నున్నది. ఇది లేక పూజకు సమగ్రత్వము లేదు. ఇష్టదైవమునకు ఆత్మార్పణము చేయుటయే బలిదానమని ప్రధానముగా చెప్పతగియున్నది. జీవాత్మను పరమాత్మభావమందు హోమము చేయుటయే తదర్థము. సాత్త్విక ప్రకృతికులైన మానవులకు పశ్వాదుల బలివిధానముచితము కాదు. సాత్త్వికుడగు వాడు ఎన్నడును జీవహత్య చేయరాదు. ఇక్షుదండము, కూష్మాండము, వన్యఫలములు, [illegible]గపిండములు, శాలిచూర్ణములు, ఆతని బలివిధానముగా ఉండతగినవి. కొన్నికొన్ని దేశసంప్రదాయములలో సుగుణవతియైన కన్యకను, పతివ్రతను, బ్రహ్మనిష్ఠుడైన సన్యాసిని, పండితుడైన బ్రాహ్మణుని, ఆటపాటల అందకత్తెయైన వేశ్యను, క్షీరకంఠుడగు బాలుని బలిగానిచ్చుట ప్రచారమందున్నది.

పూజాసంప్రదాయములలో ఉపయోగింప వలసిన ద్రవ్యభేదమునుబట్టి ఆచారభేదమును కొంద రూహింతురు.

క్షీరముల ఉపయోగింపవలయునని సామాన్యవచనము. సాత్త్వికమగు నిష్ఠతో సత్వాంశమును అభివృద్ధిచేయునట్టి హింసాకరముల ఉద్వేగకరములుకాని విధానములనే అవలంబించుట సముచితమని తంత్రజ్ఞుల యభిప్రాయము. వామాచారులును కౌళమార్గులును క్షీరముల ఉపయోగించినను మద్యముగా తలచి పూజను నిర్వర్తింతురు. సురాద్రవ్యమును శుక్రాచార్యు డొకప్పుడు శపించినాడు. ఆశాపోద్ధారవిధానమును వామ కౌళమార్గులు మంత్రమును జపింతురు. శుక్రశాపోద్ధార మంత్రమొకటి నియమితమై యున్నది.

దక్షిణాచారము

ఉత్తమద్రవ్యములను దేవీప్రయోగములనుగా గ్రహించుట ప్రామాణిక సమ్మతము వైదికమును అగుచున్నది. ఇదియే సమయాచారమని దక్షిణాచారమని చెప్పబడును. ఈఆచారవిశేషమే లోకమునకు ఆదర్శప్రాయము. ఆస్తిక మానవులకు అనుసరింపతగిన ఉత్తమవిధానము. బాహ్యపూజావిశేషమందు సామగ్రీకలాపముగొంత ఆవశ్యకత యున్నది. అభిషేకద్రవ్యములంగాను నానావిధరసద్రవ్యములు సమానీతములగును. నివేద్యాంశములలో అనేక విధములగు విశేషము లున్నవి. పూజాసమయమునందు పరమేశ్వరీబుద్ధితో ఆసంప్రదాయమంత్రదీక్షను పొందిన ఉత్తమ యువతిని కూర్చుండబెట్టి పరమేశ్వరీ బుద్ధితో యథాశాస్త్రముగా పూజలొనర్చుట సంప్రదాయ ధర్మము. సామా

శ్రీ

సామాన్యార్ఘ్య విశేషార్ఘ్యముల పద్ధతులలోని సుందరత కడుంగడు మనోహరము. పూజాసంప్రదాయము దక్షిణాచార పూజా ఖండములలో అత్యున్నతముగా రాణించుచున్నది. పూజాఖండము సంబంధించిన సవిశేషవిధానము అస్మద్గురుపాదులు శ్రీ కల్యాణానంద భారతీస్వామి పాదుల సన్నిధానమున సుప్రకాశితమైయున్నది. యంత్రారాధన చేయునపుడు తంత్రోక్తములైన విధానముల నన్నిటిని సంప్రదాయక్రమమున అనుసరింపవలయును. పూజ చేయుటలో ప్రధానముగా ఈ భావమును గ్రహింపవలయును. పూజ చేయునట్టి సాధకునియందును పరమేశ్వరశక్తి యున్నది. ఆ శక్తినే సంప్రదాయ ముద్రాక్రమమున బహిర్గతము చేసికొని సాధకుడు పూజించుచున్నాడు. తనయందలి చిచ్ఛక్తిని తానారాధన చేయుచున్నాడు. బాహ్యపూజకు సామగ్రి విశేషమును సంపాదించి పూజను నిర్వర్తించునట్లుగా మానసపీఠియందే సామగ్రి నంతయు భావింపచేసికొని పూజావిధానమును నిర్వర్తించుట శుభావహమగు ధర్మము. ఇట్టి నియతమైన పూజావిధానముతో పూజ సంపూర్ణమగుటలేదు. చక్కని పూజ నాచరించిన పిమ్మట శ్రీ దేవీరూపమును హృదయప్రతిష్ఠితము చేసికొని జపించి ధ్యానింపవలయును. పూజాప్రణాలిక యంతయు ధ్యానానుకూలము కావలయునని సంప్రదాయ విశేషవిదులు స్పష్టము చేయుచున్నారు. జపధ్యానవిధులచే లీలామయరూపము కన్నట్లుగా భావించిన పరమేశ్వరీ రూపమును హృదయమునం దనుసంధానము చేయుచు స్ఫూర్తి

గీతాది విధులను ప్రదర్శించి నామపారాయణ స్తోత్రాదుల ఆచరించుట ముఖ్యవిధానమై యున్నది.

పారాయణ చేయుటలో నానావిధములగు పద్ధతు లున్నవి. మానసికముగా కూడ పారాయణ చేయవచ్చునని భాస్కరరాయలు చెప్పుచున్నారు. అనంతరము పుష్పాంజలిని సమర్పించి దేవీ పాదోదకమును గ్రహించుట విశేష ధర్మము. ఇందలి అవాంతర విధానములు సంప్రదాయ విజ్ఞేయములు. తాను ఆరాధన చేయునట్టి ఇష్టదేవముసందే సకల దేవతల స్వరూప స్వభావములను భావించి పూర్వాంగోత్తరాంగ దేవతలనుగా నిర్ణయించుకొని ప్రధానదేవత నారాధించుట ఇష్టవిధానము. ఇదియే దక్షిణారాధన పద్ధతి యని ప్రామాణికులచే చెప్పబడుచున్నది. ప్రత్యక్షసిద్ధముగా బాణలింగాదులందు దేవీ చిదంశమును భావన చేయుచు ఆరాధించుట ఇచటి సంప్రదాయ ధర్మము. అంతియే కాక అవిశేషవిధానములబట్టి చంద్రమండలమునందు దేవీస్వరూప భావన చేయుచు ఆరాధించుటయు అనుభవికుల విజ్ఞానపథ మందున్నది. ఇంకనుకల పూజానుష్ఠాన విశేషములు సంప్రదాయ బోధలలో గురుముఖైకగమ్యములై యున్నవి.

శ్రీవిద్యోపాసనా పద్ధతికిని యోగాభ్యాస పద్ధతికిని సవిశేషసంబంధము కలదు. చిరకాలము మహానియమము కల్గి సక్రమముగా యోగమవలంబించినపుడు కల్గునట్టి సిద్ధులు శ్రీవిద్యారాధనవలన అనాయాసముగా కల్గును. దేవస్వభా

వమును పొందిన మంత్రేశ్వరి శ్రీవిద్యారూపిణియై ప్రకాశించుచున్నది. అక్షరాత్మకమగు ఆతత్త్వమును అవగాహన చేసికొనిన మహాసిద్ధులు పరమగమ్యమును పొందుదురు. ఆయా ఉపనిషత్తులందు చెప్పబడిన ఉపాసనలు మహాఫలమును సంపాదింప చేయజాలవు. శ్రీవిద్యోపాసన అట్టిదికాదు. ఇచట ఉపాసనయు సామాన్యోపాసనల వంటిదికాదు. పరాపర రహస్యాత్మకమైన అఖండబ్రహ్మతత్త్వము ఈ ఉపాసన వలననే తెలియును. కావున దీనిచే తెలియబడునది అల్పమని తలచరాదు. ఉపాసనాపదముచేత చెప్పతగిన మహోపాసన ఇదియే. దశమహావిద్యలలో షోడశీనామకమగు మహావిద్యయే శ్రీవిద్య. శ్రీదేవి సుందరి లలిత త్రిపురసుందరి మొదలగు పదములచే చెప్పబడునది ఇదియే.

ఈ ఉపాసనాతత్త్వములను చక్కగా తెలియుటకు దేవీ స్వరూపభూతమైన చక్రరహస్యమును తెలియవలయును. అధోముఖములైన శక్తి చక్రరూపములగు ఐదు త్రికోణములును ఊర్ధ్వముఖములైన శివచక్రమయములగు నాల్గుత్రికోణములును గూడి ఏకస్థలమున సమ్మిళితములైనచో శ్రీయంత్రము. ఇది అతివిస్తృతమైన మహాగహన విషయము. శ్రీచక్రమునందు నవచక్రములున్నవి. మొదటిది బిందుస్థానము ఆదియే మహాబిందువు. అది మూలకారణము. మహాకామేశ్వర మహాకామేశ్వరీ సామరస్యాత్మకము. సర్వజగన్మూల మైనది. ఆదియే శివభావము. రెండవచక్రము త్రికోణము. ఇది ఆద్యావిమర్శ శక్తి శబ్దార్థరూపసృష్టికి కారణాత్మికమైన

మాధవ

పరాశక్తియని, అహంభావమని, జీవతత్వమని, చెప్పబడు చున్నది. మూడవది అష్టారము. ఇందెనిమిది కోణము లుం డును. లింగశరీరమునకు కారణమైన ఇది కారణశరీరమన బడును. నాల్గవది అంతర్దశారము. ఇది ఇంద్రియవాసనాత్మ కమగు లింగశరీరము. ఐదవది బహిర్దశారము. తన్మాత్రలను పంచభూతములును అగు ఇంద్రియ విషయములు దీనిచే సూ చింపబడును. చతుర్దశారము ఆరవది. ఇది జాగ్రదవస్థలోని స్థూలశరీరము. ఏడవది అష్టదళము. అష్టారవాసనయే ఇందు సంక్రమించును. ఎన్మిదవది షోడశదళము. తొమ్మిదవది భూ పురము. బిందు, త్రికోణ, వసుకోణ, అష్టార, చతుర్దశార, అష్టదళ, షోడశదళ భూపురముల సమిష్టిరూపమున ఇది విరాజిల్లుచున్నది.

ఈనవచక్రములకు ప్రత్యేకముగా నామసంకేతము న్నది. అధిష్ఠానదేవతలున్నారు. మొదటిచక్రమునకు సర్వా నందమయమని పేరు. మహాత్రిపురసుందరి తధిష్ఠానదేవత. ఇట్లే క్రమముగా సర్వసిద్ధిప్రదము, త్రిపురాంబ; సర్వరోగహా రము, త్రిపురసిద్ధ- సర్వారక్షాకరము, త్రిపురమాలిని- సర్వార్థసాధకము, త్రిపురా శ్రీ- సర్వసౌభాగ్య దాయ కము, త్రిపురవాసినీ- సర్వ సంక్షోభణకారకము, త్రిపుర సుందరి- సర్వాశాపరిపూరకము, త్రిపురేశి - త్రైలోక్య మోహనము, త్రిపుర - అను వానిని ఆయా చక్రములకు నామములనుగా అధిష్ఠాన దేవతలనుగా భావింప వలయును. మతాంతరమున ప్రకట, గుప్త, గుప్తతర, పరాసంప్రదాయ,

కుల, కౌల, నిగర్భ, అతిరహస్య, పరాపరరహస్య నామ మున పిలుచుచున్నారు.

యంత్ర మనగా గృహము. శ్రీ దేవీగృహమగుట వలన శ్రీ యంత్రమని శ్రీ చక్రమని చెప్పబడుచున్నది. ఈ విశ్వమంతయు శ్రీ దేవీగృహము. ఇచట విశ్వశబ్దముచే పిండాం డమును బ్రహ్మాండమును గ్రహింపవలయును. మాయాం డము బ్రహ్మాండము ఇవియు స్థూలసూక్ష్మరూపమున వీని యందే అంతర్గతము లగుచున్నవి. "చక్రం త్రిపురసుందర్యాః బ్రహ్మాండాకారమీశ్వరి ! నవచక్రమయం" ఈ పదములు పిండాండ బ్రహ్మాండములయొక్క స్వరూపతత్వము శ్రీ దేవీ చక్రమునకు కలదని చెప్పుచున్నవి. "శ్రియతే యా సా శ్రీః" అను వ్యుత్పత్తివలన ఆశ్రయించునది శ్రీ యనబడును. ప్రాచీనపరంపరాగత వ్యవహారానుసారమున సత్ పదముచే చెప్పడు ఆత్మయే శ్రీకి ఆశ్రయము. కావున ఆత్మను ఆశ్ర యించునది అగుటచే శ్రీ యనబడును. ఆ శ్రీని ఆత్మశ్రీ అనుట సముచితమే. ఆత్మకు ఆత్మశ్రీకిని భేదములేదు. అగ్నికి అగ్నియందలి ఉష్ణత్వమునకు భేదము లేనట్లు బ్రహ్మకు శక్తికిని భేదములేదు.

"నశివేన వినాదేవీ నదేవ్యాచ వినాశివః"
నానయోరంతరం కించిత్ చంద్రచంద్రికయో రివ"

ఈ మహాశక్తి ప్రళయసమయమందు ప్రకాశమయ మగు పరబ్రహ్మరూపము పొందియుండును. ఈ అవస్థలో

శక్తికి పృథగ్రూపము లేదు. ఈ శక్తి బ్రహ్మయందు లీనమగు చున్నది. అదియే మహాబిందువని పరమాత్మయని గ్రంథములందు వర్ణింపబడుచున్నది. ప్రళయకాలమందు బ్రహ్మయందు అవి నాశినియైన అనంతశక్తి, బ్రహ్మయందున్నను లీనమైయుండుట వలన సృష్టి కల్గుటలేదు. అందువలననే బ్రహ్మ సృష్టిలో అశక్తుడగు చున్నాడు. నిరావరణాకాశమునందు సూర్యుని వెలుతురు మేఘము పక్షి మొదలగునవి యేవియు లేనపుడు ప్రకాశింపదు. బ్రహ్మయందలి ఈ విమర్శశక్తి సమున్ముఖముగా ఉండకపోయినచో ఆ నిర్గుణ నిష్కలనిరంజనాత్మయందు ఏ శక్తియు స్ఫురింపదు. శ్రీ దేవీస్వరూపమును ఈవిధముగా తెలియుట ప్రతి ముముక్షువునకును అవశ్యకర్తవ్యము. ఇట్లు తెలియువాడు మహాత్రిపురసుందరీ రూపుడు. ఇట్టి శ్రీ దేవీ చక్రజ్ఞానము పొందుటయు అత్యంత మావశ్యకము. త్రియంత్ర రూపమైన శ్రీ త్రిపురసుందరీదేవీ విగ్రహము జాగ్రత్స్వప్న సుషుప్తిమయముగా, ప్రమాతృ ప్రమేయ ప్రమాణారూపముగా, సూర్యచంద్రాగ్నిరూపముగా, చెప్పబడుచున్నది. ఈ విధమున శ్రీచక్రము విశ్వమయమైనట్లు శబ్దసృష్టిలో మాతృకారూపము మగుచున్నది. దీనియందు శబ్దార్థ భేదమున ద్వివిధ సృష్టి యున్నది. అర్థసృష్టి తత్వాత్మికము. శబ్దసృష్టి మాతృకారూపము. మాతృక, స్వరములని, స్పర్శలని, వ్యాపకమని చెప్పబడుచున్నది. ఇదియే చాంద్ర సౌర ఆగ్నేయ ఖండములుగా వ్యవహరింపబడుచున్నది. ఈశరీరమందును మూడు భాగములు సోమసూర్యాగ్నిరూపములు. "చతుర్భిః శివచక్రైశ్చ శక్తిచక్రై

శ్చ పంచభిః" "శివశక్త్యాత్మకం జ్ఞేయం శ్రీచక్రం శివయోర్వపుః" శ్రీచక్రము తేజస్త్రయాత్మకము. ప్రమాతృ ప్రమాణ ప్రమేయ రూపమగు పురత్రయాత్మకము. వీనియందు బిందు త్రికోణ అష్టార అష్టదళరూపమగు ఆగ్నేయఖండము మాతృపురము. దశారద్వయము చతురస్రరూపముఅగు సౌరఖండము ప్రమాణపురము. చతుర్ద్వారము షోడశదళరూపము అగు చంద్రఖండము ప్రమేయపురము. దీనినే ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తులనుగా నాదబిందుకళారూపముగా గ్రహింపవలయును.

లింగశరీరమున సుషుమ్నా నాడి ననుసరించి అనేక పద్మములున్నవి. అందునను నవచక్ర సాదృశ్యమున, నవ పద్మములు గ్రహింపబడుచున్నవి. సుషుమ్నకు రెండు ప్రదేశములందును ఊర్ధ్వముఖముగా అధోముఖముగా రెండు సహస్రారములున్నవి. ఈ రెంటిమధ్య తొమ్మిది చక్రములున్నవి.

౧	భ్రూమధ్యము	ఆజ్ఞ	ద్విదళము	బిందు
౨	లంబిక	ఇంద్రయోని	అష్టదళము	త్రికోణ
౩	కంఠము	విశుద్ధి	షోడశదళము	అష్టకోణ
౪	హృదయము	అనాహతము	ద్వాదశదళము	అంతర్దశార
౫	నాభి	మణిపూరము	దశదళ	బహిర్దశార
౬	వస్తి	స్వాధిష్ఠానము	షడ్దళ	చతుర్దశార
౭	మూలాధారము	మూలాధారము	చతుర్దళ	అష్టదళ
౮	తదధోదేశము	కులము	షడ్దళ	షోడశదళ
౯	తదధోదేశము	అకులము	సహస్రదళ	భూపుర

బ్రహ్మరంధ్రమందున్న మహాబిందువు సహస్రారము. ఇవ్విధముగా శ్రీచక్రమునకు శరీరచక్రమునకును ఐక్యసంపాదన చేయవలయును. మాతృకాచక్రమునకును ఐక్యమును సంపాదింపవలయును. ఏయే దళమునందు ఏయే వర్ణములు కలవో వానిని సంప్రదాయమున తెలియవలయును. శ్రీచక్రముయొక్క ఆకారము రెండు రెండు త్రికోణముల పరస్పర సంబంధముచే కల్గుచున్నది. ఈ విధమున ఇందులో తొమ్మిది త్రికోణములు కలవు. ఇట్టి రచనలవలన పిండాండమున బ్రహ్మాండమును, బ్రహ్మాండమున పిండాండమును సమావేశము పొందుట సూచింపబడుచున్నది. శ్రీచక్రము సృష్టిస్థితి సంహారాత్మకమని చెప్పబడుచున్నది. బిందుచక్రము ప్రకృతి స్వరూపము. మిగిలిన అష్టచక్రములు ప్రకృతి వికృత్యుభయాత్మకములు. బిందు త్రికోణాష్టారములు సృష్టిచక్రములు. దశారద్వయము చతుర్దశారము స్థితిచక్రము. అష్టదళము షోడశదళము భూపురము సంహారచక్రము. బింద్వాది భూపురాంతము సృష్టిక్రమమని భూపురాది బింద్వంతము సంహారక్రమమని చెప్పబడును. బిందువు మొదలు భూపురపర్యంతము కల విశేషచక్రముల వివరణమును ఈ క్రిందివిధమున తెలియవలయును.

సకల స్థూల సూక్ష్మజగత్తు లన్నియు పరమాత్మలో విలీనమైనప్పుడు బ్రహ్మ ఒక్కటియే స్వరూపావస్థితమై యుండును. ఆదశావస్థితి మహాబిందువుగా చెప్పబడును. అచట భాస్యభాసక భావము కాని యే ఇతర భావములు కాని

లేదు. ఇదియే శివవిశ్రామమని చెప్పబడును. ఆది విమర్శ మయి అగు మహాశక్తి శివునియందు అంతర్లీనమై ప్రకాశ మయముగా నుండును. మరల కొంతకాలమునకు విశ్వసృజ నేచ్ఛ కలుగగనే ప్రకాశాత్మకతను వేరుగా పరబ్రహ్మను సమున్ముఖమై యుండును. బ్రహ్మను తనను సమున్ముఖినిని చేసికొనును. ఇద్దరును దర్పణమువలె నిర్మలినభావము కల వారగుటవలన ఒకరియందొకరు ప్రతిబింబనము పొందుదురు. అప్పుడు శివశక్తి సంపుటరూపమైన అహంవిమర్శమయమగు ఆద్యశక్తి ప్రాదుర్భావము పొందును. సంపూర్ణ విశ్వమంతయు దీనియందిమిడియున్నది. బిందువు మహాబిందువులయొక్క- అంతర్గతమైన ఈ అవస్థలు యోగిమాత్ర గమ్యములు. ఈ బిందువు అహంభావ రూపము. అకారము సర్వ వర్ణములకు మొదటిది. అది ప్రకాశాత్మకము. అదియే పరమశివుడని చెప్పబడును. హాకారము అంత్యవర్ణము విమర్శయని చెప్ప బడుచున్నది. ఈ శ్రీ చక్రములోని బిందువు ప్రకాశవిమ ర్శాత్మకము. అందువలననే ఆ రూపాత్మకము ఈ బిందువు నందు బీజరూపమున ప్రపంచమంతయు నుండుటచే సమస్త చక్రమును దీని యంతర్గతమై యున్నది. కావుననే బిందు చక్రము ప్రధానచక్రము. ఈ బిందుచక్రమందు శ్రీ కామే శ్వరునితో శ్రీ కామేశ్వరి నిత్యానందమయ రూపిణియై విహార మొనర్చును. అందువలననే ఇది సర్వానందమయ చక్రము.

శ్రీ

త్రికోణచక్రము ననుసరించి ఈ క్రిందివిధముగ తెలియ వచ్చును. విమర్శశక్తి సృష్టిని కలుగచేయవలయు ననెడి ఇచ్ఛచే బిందురూపమున ప్రకటమగును. ఈ బిందు భావమందు సర్వప్రపంచ వాసన, జ్ఞేయ జ్ఞాతృ జ్ఞాన భావములు, సూక్ష్మభావమున లీనములై యున్నవి. తనయందు అంతర్లీనమై యున్న జగత్తును వ్యక్తము చేయ వలయు ననెడి ఇచ్ఛచే బిందువు త్రికోణరూపమున పరిణతమగునది. బిందురూపమగు పరావాక్కు నుండి పశ్యంతీమధ్యమా వైఖరీ రూపమగు త్రిపుటీద్వారమున త్రికోణాత్మకమగు శబ్దసృష్టి అభివ్యక్తమగుచున్నది. పశ్యంతి మొదలగునవి మూడును కార్యబిందువులు. బిందురూపమైన పరావాక్కు సకల శబ్దములకు జనని. అట్లే సకలార్థరూపములైన ముప్పదిఆరు తత్త్వములకును మాత. శాక్తత్రికమతానుసారమున తత్త్వములు ముప్పది ఆరు. పంచమహాభూతములు, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, పంచేంద్రియవిషయములు, మనోబుద్ధ్యహంకారములు, ప్రకృతిపురుషులు, కలా, అవిద్యా, రాగ, కాల, నియతి, మాయా, శుద్ధవిద్యా, ఈశ్వర, సదాశివ, శక్తి, శివులని ఆ తత్త్వములు. దేహముకూడ నవచక్రమయమగుటవలన దేహసృష్టికిని బిందువే కారణము. త్రికోణమే యోనిచక్రమని, శక్తి చక్రమని, జీవత్రికోణమని విసర్గమని చెప్పబడుచున్నది. జీవుడు త్రికోణము. జాగ్రత్ స్వప్న సుషుప్త్యవస్థలు ఈ మూడు కోణములు. ఈశక్తి అంతర్ముఖమై శుద్ధాహంభావమును పొంది శివరూపమున విశ్రాంతము పొందును. బహి

దృష్ట్యా స్వభావమున సంభవించును. వాస్తవముగా శివ శక్తులు భిన్నులు కారు. అంతర్ముఖ బహిర్ముఖ దృష్టి భేదమున మాయాశక్తికే ఆ రెండను చేయును. కావుననే బిందు త్రికోణముల సంగతిని విను. ఈ త్రికోణశక్తి మాతృమేయమానములని, జ్ఞాతృజ్ఞేయజ్ఞానములని, హరిహర హిరణ్యగర్భులు ఇచ్ఛాజ్ఞాన క్రియాశక్తులని, మనోబుద్ధ్యహంకారములని, సత్త్వరజస్తమో గుణములని, చెప్పబడుచున్నది. త్రిగుణాత్మికయైన శ్రీదేవి త్రికోణరూపమును పొందినది. అష్టారచక్రము ఈక్రింది విధముగా తెలియవలయును. దీనియందు శుద్ధవిద్య ఈశ్వర సదాశివులతో పాటు నాల్గుతత్త్వములున్నవి. ఈనాల్గు తత్త్వములును శివచతురస్రము లనబడును. జీవుడును శివరూపుడే. బహిర్దృష్టి స్వభావమున, కాలరాగ అవిద్యా కంచుకము కల్గి యున్నాడు. ఇవి జీవచతురస్రములు. ఈ రెండింటి సంబంధమున అష్టకోణాత్మకమగు అష్టారము సిద్ధమగుచున్నది. ఇదియే నవయోని చక్రమనబడుచున్నది. అష్టకోణమందు సిద్ధమగునట్టి అష్టయోని చక్రములును, మహాత్రికోణరూపమైన యోనిచక్రమును కలసి నవయోని చక్రాత్మకతను పొందుచున్నవి. ఈ చక్రత్రయము ప్రమాతృపురము. అగ్నిఖండమని చెప్పబడును. బిందుచక్రము ఇచ్ఛారూపము. త్రికోణము జ్ఞానరూపము. అష్టారచక్రము క్రియారూపము. త్రికోణమునకు సర్వసిద్ధిప్రదాయక చక్రమని పేరు. అష్టారమునకు సర్వరక్షాకరమని పేరు.

శ్రీ

పాశాంకుశ ధనుర్బాణములానాల్గు ఆయుధములు. కామేశ్వర కామేశ్వరీ తేజస్సుల పృథక్సంయోగమువలన ఎన్మి దాయుధము లుత్పన్నము లగుచున్నవి. ఇవియే అష్టాంగమం దున్నవి. అంతర్దశార బహిర్దశార చక్రములను యీసిధముగా తెలియవలయును. అంతర్దశార బహిర్దశార ద్వారమున లింగ శరీరప్రాదుర్భావము భాసించును. అంతర్దశారముయొక్క దశ కోణములలో పంచజ్ఞానేంద్రియములు పంచకర్మేంద్రియములు ఘటితములైయున్నవి. కామేశ్వర కామేశ్వరీరూపమైన తేజో యుగ్మము వశిన్యాదిరూపముననుండి అంతర్దశారమందు ఇంద్రి యరూపమున పదిగా విభక్తమగుచున్నది. దీనికి సర్వరక్షా కరచక్రమని పేరు. బహిర్దశారమునకు సంబంధించిన పదికోణ ములు దశేంద్రియ విషయములు. పూర్వము చెప్పబడిన తేజో యుగ్మము దశధావిభక్తమైన సర్వసిద్ధిప్రదాది దశదేవతల రూపమున పూజల పొందుచుండును. ఈ బహిర్దశారమందు నాల్గుకోణములందు నాల్గుమర్మస్థానములున్నవి. అంతర్భాగ మందు నాల్గుత్రికోణములను భావింపవచ్చును. ఈనాల్గు త్రికోణములందు ఒక చతురస్రమును భావింప వీలున్నది. ప్రకృత్యహంకారబుద్ధి మనస్సులు. అవటి నాల్గు తత్వములు. ఈదశారద్వయము సారఖండము. ప్రమాణపురము. జాగ రాత్మకము.

చతుర్దశారమును ఈ విధముగా తెలియవలయును. దీనికి సర్వసంక్షోభిణీశక్తియనిపేరు. పిండాండమునందు దశేం - ద్రియములు మనోబుద్ధి చిత్తాహంకారములు పదునాలుగుగా

నున్నవి. ఈ చతురస్రాకారము చంద్రఖండము. ఇది సుషుప్తి పురము. అష్టదళ షోడశదళ భూపురములను ఇట్లు తెలియవల యును. అష్టదళచక్రమందు అనంగకుసుమాది దేవీరూపమున నేత్రయుగ్మము పూజనుపొందును. సర్వసంక్షోభణ చక్ర మనిపేరు. ఈఅష్టదళము అష్టాంతరచక్రభూతము. అందు వలన అగ్నియు ఖండము. అష్టదళపద్మము అవ్యక్తద్వ్యష్టకా రణములతో నిర్మింపబడినది. షోడశదళము విసర్గరూపము, చంద్రుని షోడశకళాయుక్తము యున్నది. మొదట చెప్పిన తేజో మిథునమునకు కామాకర్షిణ్యాది రూపమున ఇచట పూజలు జరు గును. దీనికి సర్వాశాపరిపూరకమని పేరు. భూపురచక్ర మందు అణిమాదిసిద్ధులు బ్రాహ్మ్యాదిలోకమాతలు ముద్రలు కూడుకొని యున్నవి. తద్రూపమున తేజోమిథునము పూజల పొందును. దీనికి త్రైలోక్యమోహన చక్రమని పేరు. ఈ చక్రము గంగా యమునా సంగమరూపమున తీర్థరాజముగు ప్రయాగయని చెప్పబడినది. ఈ భూపురమున శివజీవుల సమష్టిరూపము.

షోడశదళాంతమందు రేఖాత్రయమును కొందరు పరిగ ణింతురు. కొన్ని సంప్రదాయములందు మర్యాదావృత్తమే కాని ఇతరవృత్తములులేవు. యంత్రలేఖనానుసారమున చూ చినచో ఇతరవృత్తలేఖనమున కవకాశమే కన్పడదు. ఈ దేవీ చక్రారాధనము సంప్రదాయ రహస్యముగా నున్నది. ఇచట బాహ్యాభ్యంతర పూజావిధానము గురుముఖైకవేద్యము. ఏక బిందువునందే శ్రీచక్రాంతర్గతములైన నవచక్రముల కంతర్భా

శ్రీ

వమున్నట్లు ఒక సహస్రారబిందువుసంబే శరీరములోని షట్చక్రములకును అంతర్భావమున్నది. వాని సన్నివేశము దీక్షానంతరకాలమందు గురూపదేశ పురస్సరముగా తెలియదగియున్నది.

శ్రీ చక్రము నారాధించుటలో అనేక సంప్రదాయభేదములు కలవు. భూపురము మొదలుకొని బిందువ్యంతము ఆవరణ పూజాక్రమమున తత్తన్మంత్రములతో పూజచేయుట ఒక విధానము. బింద్వాదిగా భూపురాంతము పూజచేయుట యు ఒక సంప్రదాయము. రెంటిని మేళనముసర్చి పూజించుట కొన్ని ఎడల సంప్రదాయముగా నున్నది. హాదికాది విద్యాయుగమున పూజచేయవలయు ననుట తాంత్రికుల నిర్దేశము. కకారాదిగా హకారాదిగా శ్రీ దేవిమంత్రము కలదని ప్రామాణికులు చెప్పుచున్నారు. సాంప్రదాయికులు ఆరాధించుచున్నారు. పాణిని మహర్షి హయవరట్ అను సూత్రములో హకారాదిగా వర్ణసమామ్నాయమును చెప్పుటచే ఆ అక్షర విద్యను హాదివిద్యగా స్వీకరించి తదక్షర సంపుటితో అర్చనచేయు విధానమును కలదు. ఆ యా విశేష సంప్రదాయ రహస్యములను గురుసన్నిధానమందు తెలియవలయునని మంత్రజ్ఞులు పలుకుచున్నారు.

దేవీగీత

శ్రీతత్వము శ్రీదేవీ భాగవతాది గ్రంథములందు కథోపకథనాదులచే విస్పష్టముగా నిరూపితమైనది. అనంత

విలాసములోనున్న శ్రీతత్త్వము సారాంశముగా తెలియుట మాస్తరమే. దేవీభాగవతమునందు సప్తమస్కంధములో దేవీ గీత కూర్పబడినది. అందు దేవీస్వభావము విశదముగా నున్నది. అందు శ్లోకవ్యాఖ్యానములు కలవు. మొత్తము మీద నాల్గువందల ముప్పదిమూడు శ్లోకములున్నవి. అందు హిమాలయము దేవతలు వ్యాసుడు శ్రీదేవి నల్గురుపాత్రలు. హిమవంతుడు ప్రశ్నింపగా శ్రీదేవి తత్త్వము నుపదేశించుట ఇందు నిబద్ధమైనది. గ్రంథము మొత్తముమీద హిమవంతుని శ్లోకములు ౮. వ్యాసుని శ్లోకములు ౨౧. దేవతల శ్లోకములు పదకొండున్నవి. మిగిలిన మూడువందల తొంబ్బదిమూడు శ్లోకములు శ్రీదేవీవచనములు. శ్రీదేవీ గీతా సారమును ఈ క్రిందివిధమున తెలియవలయును.

భక్తిసహితమైన యోగమును శ్రుతిసమ్మతమైన జ్ఞానమును ఉపదేశింప వలయునని హిమవాను డడుగగా ప్రసన్నముఖపంకజము గల జగదంబ శ్రుతినిగూఢమైన రహస్యమును ఇట్లుపదేశించుచున్నది. ఉపదేశించుచున్న నావచనమును అందరును సావధానులై వినుడు. శ్రవణమాత్రమున నారూపము కల్గును. పూర్వము నేనే యుంటిని. నాకన్న నతిరిక్తముగా నేదియు లేదు. చిత్సంవిత్ పరబ్రహ్మైక నామకమగు నా ఆత్మరూప మున్నది. అది అప్రతర్క్యము. అనిర్దేశ్యము అనౌపమ్యము అనామయము. అట్టి బ్రహ్మనుండి మాయ అనబడు శక్తి వెలువడినది. అది స్వతస్సిద్ధమే. సద్రూపముకాదు, అసద్రూపము కాదు. ఉభయరూపమునుకాదు.

మాధవ.

వీటియన్నిటికి విలక్షణముగా వస్తువుగా ఆశక్తికలదు. అగ్నికి ఉష్ణతవలె సూర్యునకు కాంతివలే చంద్రునకు చంద్రికవలే ఆశక్తిసహజము. అదినిత్యము సుషుప్తిలో సకలవ్యవహారములు విలీనమగునట్లు ఆమాయయందు జీవకర్మలు జీవులు సర్వ కాలములు అభేదమున విలీనములగును. మొదటి ఆత్మతత్వము శక్తి సమాయోగమున బీజత్వమును పొందును. ఆత్మాధార ఆవృతమగుటవలన శక్తిదోషములు ఆత్మయందు లగ్నము లైనవి. చైతన్యసమాయోగమున ఆ శక్తియే నిమిత్తము. ప్రపంచరూపమున అదియే పరిణమించుటనుబట్టి ఆ మాయా శక్తి సమవాయికారణమును అగుచున్నది. కొందరా మాయా శక్తిని తమస్సందురు. కొందరు జడమందురు. జ్ఞానము, మాయ, ప్రధానము. ప్రకృతి, శక్తి, అజ, విమర్శము అనియు నందురు. వీరందరును శైవశాస్త్రవిశారదులు. వేదతత్వార్థచింతకులగు మరికొందరది అవిద్యయనుచున్నారు. నిగమములలో ఆశక్తికి అనేక నామములున్నవి. అది దృశ్యమగుటవలన జడము. జ్ఞానముచే నశించును కావున అసద్రూపము. చైతన్యమెన్నడు దృశ్యముకాదు. దృశ్యత్వమున్నచో అదియు జడమగునుకదా చైతన్యము స్వప్రకాశము. అది ఎన్నడు పరప్రకాశముకాదు. తనచే తాను ప్రకాశింపబడుటయు అచటలేదు. అట్లే అయిన అనవస్థవాటిల్లునుగదా! కర్తృవిరోధము కల్గునుగదా! కావున ఆ ఆత్మచైతన్యము దీపమువలే స్వప్రకాశము. పరప్రకాశ మును అగును. ఓ హిమవానుడా! నేను సంవిన్మయపరా దేవిని. అందువలననే నాకు నిత్యత్వముసిద్ధము. జాగ్రత్స్వప్న

సుషుప్త్యాదులలో దృశ్యమంతయు వ్యభిచరితమై భాసించుట లేదు. సంవిత్తత్త్వముమాత్రము సర్వావస్థలందును ఏకవిధము గనేయున్నది. అది వేరొకదానిచే తెలియబడునదికాదు. అన్నిటిని తెలియునది ఏదికలదో అదియే సంవిన్మయమగు దేవీ తత్త్వము. కావుననే సచ్ఛాస్త్రకోవిదులు నిత్యత్వమును చెప్పు చున్నారు. పరమప్రేమాస్పదమగుటవలన ఆనందరూపత్వ మును నిశ్చయించుచున్నారు. సర్వము మిథ్య- కావుననే నాకు అసంగత్వము స్ఫుటము. ఈదృశ్యమానమంతయు పరి చ్ఛిన్నము. నాతత్త్వము అపరిచ్ఛిన్నము. ఈసంవిన్మయమగు జ్ఞానము ఆత్మధర్మముకాదు. అట్లైయైన ఆత్మజడము కావలసి వచ్చును. జ్ఞానము జడశేషమనుట ఎన్నటను సంభూతము కాదు. జ్ఞానము చిద్ధర్మమునుకాదు. చిత్తునకు చిత్తుధర్మము కాదుగదా. కావున ఆత్మ జ్ఞానరూపుడు, సర్వదా సుఖరూ పుడు, సత్యరూపుడు, పూర్ణరూపుడు, అసంగుడు, ద్వైతజ్వాల రహితుడు. ఆ ఆత్మ కామకర్మయుక్తమైన తన మాయచే పూర్వసంస్కారమున కాలకర్మవిపాకమున తత్త్వావివేకమున సిసృక్షు కలవాడగును.

ఓ హిమవానుడా! ఈసృష్టి అబుద్ధిపూర్వకము. నా యొక్క ఐశ్వరికరూపము అవ్యాకృతము అవ్యక్తము. సర్వ కారణకారణము అని సర్వశాస్త్రముల చెప్పబడుచున్నది. సర్వతత్త్వముల కిదియే ఆది భూతము. ఇది సచ్చిదానంద విగ్రహము. ఇచ్ఛాజ్ఞానక్రియలకు ఇది ఆశ్రయభూతము. హ్రీంకారమంత్రముచే ఇది చెప్పబడుచున్నది. అందువలన ఇది

ఆది తత్త్వము. దానినుండియే ఆకాశాది భూతము లుత్పన్న ములయినవి. అపంచీకృత మహాభూతములవలన సూక్ష్మ దేహముకల్గినది. పంచీకృతమహాభూతములవలన స్థూలమం తయు ఉత్పన్నమైనది. జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు ప్రాణమనోబుద్ధులతో కూడుకొనిన శరీరము లింగశరీర మన బడును. తనను ఆశ్రయించినవానిని రక్షించునది కావున మాయ అనబడుచున్నది. అట్టి సత్త్వ ప్రతిబింబము పొందిన పరమేశ్వరుడే ఈశ్వరు డనబడును. ఆతడు సర్వజ్ఞుడు. సర్వ కర్త. సర్వానుగ్రహాకారకుడు. అవిద్యాప్రతిబింబము జీవు డుగా చెప్పబడును. ఆతడు సర్వదుఃఖములకు ఆలయము. అవిద్యావశమున జీవేశుల కిద్దరకును దేహత్రయము కల్గినది. ఆదేహత్రయాభిమానమున నామత్రయము కల్గినది. ఈశ సూత్ర విరాట్ పదములచే ఈశ్వరుడు చెప్పబడును. ఈతడు సమష్టి రూపుడు. ప్రాజ్ఞతైజసవిశ్వభేదమున జీవుడు పరిగణింపబడును. ఈతడు వ్యష్టిరూపుడు. ఆ సర్వేశ్వరుడు జీవానుగ్రహబుద్ధితో నాశక్తిప్రేరితుడై నాయందు కల్పితమై నానాభావాశ్రయమైన ఈ విశ్వమునంతను సృజించుచున్నాడు. ఈదృశ్యమానమగు చరాచర ప్రపంచ మంతయు మాయాశక్తిరచితము. పరమార్థముగా మాయ యనునది బ్రహ్మకన్న వేరు కాదు. వ్యవహార దృష్టిలో అదియే మాయయని అవిద్యయని చెప్పబడును. మాయాభేదములు ఏయే విధముననుండునో కర్మభేదములు నట్లేయుండును. హిమవన్! ఈ జగత్తునంతను సృజించి దాని యందు నేను ప్రవేశించెదను. ఉపాధి భేదము వలన నేను



భిన్నముగా నుండను. ఎన్ని వస్తువుల భాసింపచేయు చున్నను సూర్యునకు వస్తుదోషము సంబాధింపదు. అట్లే ఏదోషమును నాకు లేదు. బుద్ధ్యాదుల కర్తృత్వమును అబుద్ధులు కొందరు నాయం దారోపించి నాకు కర్తృత్వమును చెప్పుదురు. ఘటాకాశమహాకాశములకు భేదము కల్పితమైనట్లు జీవేశ్వర విభేదమును కల్పితము. ఈ భేదమునకు అవిద్యయే హేతువు. నాయందీ సర్వమును ఓతప్రోతమై యున్నది. బ్రహ్మ విష్ణు మహేశ్వరులను నేనే. గౌరీ బ్రాహ్మీ వైష్ణవ్యాది రూపమున ఉండునది నేనే. పశుపక్షిస్వరూపమున సదసత్ కర్మరూపమున స్త్రీ పుం నపుంసకాకారమున ఉండునది నేనే. నాకతిరిక్తముగా నేదియు లేదు. అన్నిటియందు నేనే వ్యాపించి యున్నాను. సర్పాదిబుద్ధులు ఎన్ని కల్గినను రజ్జువొకటియే. కల్పితవస్తువేదియు అధిష్ఠానముకన్న అతిరిక్తముకాదు. ఆత్మ సత్తయే అన్నిటిని సత్తను ఆపాదించును.

ఇంతవరకు శ్రీదేవి ఉపదేశింపగా హిమవానుడు సమష్టిరూపమగు శ్రీదేవీస్వరూపము చూడవలయునని ప్రార్థించెను. దేవతలందరు ఆవచనములను అనుమోదించిరి. భక్తకామసంపూరిణి అగు శ్రీదేవి పరాత్పరమగు తనవిరాడ్రూపమును ప్రదర్శించినది. ఆకాశము మస్తకము. చంద్రసూర్యులు నేత్రములు. దిక్కులు శ్రోత్రములు. వేదములు వాక్కులు. వాయువు ప్రాణము. విశ్వము హృదయము. పృథివి జఘనము, ఆకాశము నాభి. నక్షత్రపథము వక్షస్థలము. మహర్లోకము కంఠము. జనోలోకము ముఖము. ఇంద్రాదులు బాహువులు.

మాధవ

ముఖము అగ్ని. యముడు దంష్ట్రలు. హాసము మాయ. శ్రీ జగదంబకు చంద్రుడు మనస్సు. అతలాదిమహాలోకములు కటి అధోభాగత్వమును పొందినవి. జ్వాలామాలికల సహస్రములతో ఉన్న జిహ్వతో ఆస్వాదించుచున్న దంష్ట్రల, కటకటారావములతో నేత్రద్వారమున అగ్నిని వెడలగ్రక్కుచున్న సహస్రశీర్షనయనము కోటిసూర్య ప్రతీకాశము విద్యుత్కోటి సమప్రభము అగు భయంకర మహాఘోరరూపమును చూచి దేవతలందరు హాహాకారము చేసిరి. ఈమె జగదంబ అని సదుస్మరణము పోయినది. నలుదిక్కుల ప్రసరించిన వేదనినాదములు వారలను మేల్కొల్పినవి. ప్రబోధముకల దేవతలు శ్రీదేవిని స్తవమొనరించిరి. జగదంబా! క్షమింపుము. నీ భయంకర రూపమును ఉపసంహరింపుము. నీ సుందరసుందరమగు ఆ దివ్య మధురరూపము దర్శింపుము. కృపాసముద్రురాలైన ఆజగన్మాత ఘోరరూపము నుపసంహరించగా పాశాంకుశవరాభీతిధరము, సర్వాంగ కోమలము, కరుణాపూర్ణనయనము, మందస్మిత ముఖాంబుజమునగు ఆసుందర రూపమునుచూచి దేవతలు భీతిరహితులైరి. శాంతచిత్తులై నమస్కరించిరి.

శ్రీదేవి మరల ఇట్లుపదేశించెను. మీరు మందభాగ్యులు. నావాత్సల్యమున మీకీరూపదర్శన భాగ్యము కల్గినది. వేదాధ్యయన యోగదాన తపఃప్రభృతు లెన్నియున్నను నా కృపలేకున్న ఈరూపదర్శనము కలుగదు. హిమవన్! మరల వినుము. ఉపాధియోగమువలన ఆత్మకర్తృత్వము పొంది

శ్రీ

ధర్మాధర్మ హేతువులగు నానాక్రియల చేయును. నానా యోనులపొందును. సుఖదుఃఖముల కూడుకొనును. సంస్కార వశమున నానాకర్మరతుడై నానాదేహముల పొందును. ఘటీ యంత్రమువలె రాకపోకల కూడుకొనునే కానివిరామము లేదు. అజ్ఞానము మూలముగా కామము కల్గును. కావున మూలనాశన మునకు ప్రయత్నింపవలయును. అజ్ఞాననాశనమున విద్యలభించును. విద్యఒక్కటియే అజ్ఞాననాశమున హేతువు. కర్మోపాసనలు సమర్థములుకావు. కైవల్యము జ్ఞానము వలననే కల్గును. ఆ జ్ఞానసంపాదనమునకును కర్మల నవశ్య మాచరింపవలయును. జ్ఞానకర్మలకు సంబంధములేదు. తమః ప్రకాశములవలే ఆ రెండును విరుద్ధములు. సర్వవైదికకర్మలు చిత్తశుద్ధికిసమర్థములు. శమము, దమము, తితిక్ష, వైరాగ్యము, కలుగువరకు కర్మల నాచరించి సన్యసింపవలయును. నిర్వ్యాజభక్తితో బ్రహ్మనిష్ఠుడగు శ్రోత్రియుడైన గురువును సేవింపవలయును. వేదాన్తశ్రవణము మహావాక్యార్థ విచారణము గురుసన్నిధానమున నొనర్పవలయును. "తత్వమసి" అను మహావాక్యము జీవబ్రహ్మల కైక్యము బోధించుచున్నది. దేహత్రయమందు పంచకోశములు అంతస్థములై యున్నవి. పంచకోశ పరిత్యాగము వలన బ్రహ్మపుచ్ఛము లభించును. ఆ బ్రహ్మయే ఆత్మ. దానికేవికారములును లేవు. అది అణువులలో అణువు. మహత్తులలో మహత్తు. అమనస్కుడు సంసారపదమునే పొందును. సమనస్కుడై సాధకుడు తత్పదమును పొందవలయును. విజ్ఞానసారథ్యుడు మనోనిగ్రహముకల మానవుడు అధ్వపారమును

మాధవ


పొందును. దేవీ ప్రణవరూపమగు అక్షరత్రయమును భావింప వలయును. ఇదియే శ్రీదేవీ ప్రణవము. ఇందలి హకా రము స్థూలదేహము. రకారము సూక్ష్మదేహము. ఈకారము కారణాత్మ. అనంతర బిందువు తురీయము. ఇట్లు వ్యష్టిదేహ మున భావించి సమిష్టిలోకూడ గ్రహింపవలయును. ముముక్షు తుడైనవాడు వ్యష్టిసమష్టిరూపముల కేకతత్వము చూచును. సమాధికాలమునకు పూర్వమిట్లు భావనచేసి నిమీలితనేత్రుడై శ్రీదేవినగు నన్ను నిర్వ్యాజభక్తితో ధ్యానింపవలయును. హ్రీం అనునట్టి దేవీ ప్రణవములోని ఆయా అక్షరములను చివరనున్న నాదాంతమందు లయింపచేయవలయును. అట్టి భావనలో వాచ్యవాచకతా హీనమైన ద్వైతభావరహితముగు అఖండసచ్చిదానంద భావము భాసించును. ఇట్లు భావింప గల్గువాడే అజ్ఞాననాశకుడు కాగలడు.

సంపత్ప్రదాయకమగు యోగములను ఉపదేశింపవల యునని హిమవానుడు కోరుకొనెను. శ్రీదేవి ఇట్లుపదేశించి నది. జీవాత్మలయోగమే యోగము. ఆయోగ విఘ్నకర ములు ఆరుకలవు. యమ, నియము, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణా, ధ్యాన, సమాధులతో ఆవిఘ్నములను పోగొట్టుకొనవలయుచు. ఈ యోగప్రణాలికయొక్క ప్రభా వమున మూలాధారమందున్న శ్రీశక్తి ప్రబోధమును సంపా దించి బిందుచక్రమును పొందింపవలయును. సహస్రారమం దున్న భవమహాలింగముతో కుండలినీరూపమగు పరాశక్తిని ఏకీభూతముగా చింతింపవలయును. లాక్షారసమువలె అచట

(శ్రీ)

అభ్యాసము ప్రసరించును. ఆ అభ్యాసప్రభావముచే శక్తిని తృప్తి పొందించి ఇష్టదేవతలనారాధించి మరల ఆశక్తిని మూలాధారమున ప్రవేశింప చేయవలయును. ఇట్లు నిత్యము అభ్యసించువానికి మంత్రములు సిద్ధప్రదములగును. (శ్రీ)దేవీసంవిత్ప్రధానమగు మనస్సునకు లయముకల్గు పర్యంతము ఏదియేని ఒకస్థానమున విశుద్ధచిత్తముతో అభ్యాసమొనరింపవలయును. ఈవిధమునసే జప హోమాదులు ఫలప్రదములు కాగలవు. యోగములేక మంత్రముకాని మంత్రములేక యోగముగాని సిద్ధిప్రదము కాజాలదు. ఇట్టి యోగయుక్తుడై బ్రహ్మస్వరూపిణియగు నన్ను ధ్యానింపవలయును. సర్వవిధానముల ఈతత్వమే పొందదగినది. ఇట్టి ఆరాధన చేయువాడు దివ్యబ్రహ్మాకాశమందు ఆత్మజ్ఞుడై సంప్రతిష్ఠితుడగును. పరావరమగు ఆతత్వము గోచరముకాగనే సర్వసంశయములు భిన్నములగును. అదియే బ్రహ్మ. అంతకన్న వేరుకలదని భావించినట్లైన ప్రమాదమున్నది. హిమవన్! జ్ఞాని హృదయాంభోజ మధ్యమందు నేనుందును. అభక్తునకీతత్వమును చెప్పరాదు. ఈవిద్యను ఉపదేశించునాతడే పరమేశ్వరుడు. ఆతడు బ్రహ్మజన్మప్రదాయకుడగుటవలన పితరులకన్న అధికుడు. బ్రహ్మదాతయే ఉత్తమగురువని శాస్త్రములు చెప్పుచున్నవి.

విరాగికానట్టి సామాన్యుడైన మధ్యమ మానవునకు భక్తినుపదేశింపుమని హిమవానుని ప్రశ్న. (శ్రీ)దేవి ఇట్లుపదేశించినది. మోక్షప్రాప్తిలో మార్గములు మూడుకలవు.



అవి కర్మజ్ఞాన భక్తియోగములు. మానవుల గుణభేదమున భక్తియు మూడువిధములు. సాత్వికభక్తి పరభక్తిని సంపాదింపచేయును. పరానురక్తితో అనన్యగతికుడై నన్నే చింతనముచేయు సాధకుడు నన్ను తెలియగలడు. ఆతడు నా రూపముననే జీవముల చింతనముల చేయును. చైతన్య మంతటను సమానమేగదా. అనన్య భక్తి భావముతో నాదు మంత్ర తంత్రములందాసక్తుడై సాత్వికభక్తుడు నన్ను పూజించును. నిత్యనైమిత్తికములగు నాదివ్యవ్రతముల నాచరించుచు విత్తశాఠ్యములేక నాయుత్సవముల చూచుచు నన్నే చింతనముచేయుచు గానము చేయువాడు పరభక్తుడు. ఇటుపరాభక్తికల్గినచో నాచిన్మాత్రలయము కల్గును. అట్టి భక్తిని ప్రదర్శించినను ప్రారబ్ధవశమున ఎవనికైన జ్ఞానము కలుగక పోయినచో ఆతడు నామణిద్వీపము పొందును. అచట అనేకభోగముల పొందగలడు. ఏకజన్మలో జ్ఞానముకలుగదు. అనేక జన్మసంశుద్ధి అచటనపేక్షితము. ప్రథమవర్ణజన్మ వేద ప్రాప్తి శమాది సంపత్తి యోగసిద్ధి ఉత్తమగురుప్రాప్తి ఇవి సాధారణముగా దుర్లభములు. శరీరములందు శ్రుతమువలే మానవునందు విజ్ఞానము గూఢముగా నుండును. ఆజ్ఞానమునకై మానవుడు ప్రయత్నింపడేని ఆతనిజన్మ నిరర్థకమగును. జ్ఞానమును పొంది సాధకుడు కృతార్థు డగునని సర్వవేదాంత డిండిమము.

పరమేశ్వరీ! ఏ ఏ స్థానములు భూతలమున చూడ తగినవి? ఎయ్యవి పవిత్రములు? ఏ ఏ వ్రతము లుత్తమ

ములు ? జగన్మాతా ! ఉపదేశింపుమని హిమవానుని ప్రార్థన. శ్రీదేవి ఇట్లు చెప్పినది. నా స్థానములన్నియు చూడతగినవి. నాదు సర్వకాలములును వ్రతాత్మకములు నేను సర్వవ్యాపిణిని. సర్వకాలములందును ఉత్సవము చేయవచ్చును. అయినను కొన్ని చెప్పెదను. కోలాపురము మాతృపురము తులజాపురము హింగుల జ్వాలాముఖి శాకంభరి, భ్రామరి రక్తదంతికా స్థానము దుర్గాస్థానము వింధ్యనివాసిని అన్నపూర్ణాస్థానము చంద్రలకౌళికి శ్రీనగరము నీలపర్వతి మణిద్వీపము ఇట్టివనేకములు కలవు. కామాఖ్యాయోనిమండలము ఉత్తమ స్థానము. ప్రతి మాసమును దేవి సాక్షాద్రజస్వలయై నివసించును. అచటిసర్వదేవతలును పర్వతాత్మకతను పొందును. పర్వతములందును అధిష్ఠానదేవత లున్నారు. అచటి పృథివి యంతయు దేవీస్వరూపము. కాశీనగరమందు సర్వక్షేత్రములును కలవు. శ్రీదేవీ భక్తితత్పరుడై మానవుడు నిత్యమచట వసింపవలయును. ఈ పైచెప్పిన దేవీనామములను ప్రాతస్సమయమున పఠించువాడు సర్వపాపరహితుడగును. స్త్రీలును పురుషులును ఆచరింపతగిన ఈ ఉత్తమ వ్రతములను వినుము. అనంతతృతీయ, రసకల్యాణీవ్రతము, శుక్రవారవ్రతము, కృష్ణచతుర్దశి, భౌమవారవ్రతము, ప్రదోషవ్రతము, ఇట్టి వ్రతములున్నవి. ప్రదోషవ్రతమందు మహాదేవుడు శ్రీదేవిని సింహాసనమున సంస్థాపించి నిజాముఖమున దేవతలతో నృత్యము చేయును. ఇట్టి సోమవారవ్రతము నవరాత్రవ్రతము మొదలగునవి అనేకములు కలవు. ఇట్టి నిత్యనైమిత్తిక వ్రతము

లను మాత్సర్యరహితుడై చేయు మానవుడు సాయుజ్య
మును పొందును. దోలోత్సవము, శయనోత్సవము, జాగ
రణోత్సవము, రథోత్సవము, పవిత్రోత్సవము, మొదలగునవి
అనేకములు కలవు. వీనియందు సువాసినీ స్త్రీలను కుమారిక
లను శ్రీదేవీ బుద్ధితో ప్రతివత్సరమును ఆరాధింపవలయును.
అట్టియాతడు కృతకృత్యుడు కాగలడు.

హిమవన్! జగదంబిక శ్రీదేవీ పూజావిధిని ఉపదేశింతు
దను వినుము. నాపూజ రెండు విధములు. ఒకటి బాహ్యము,
వేరొకటి అభ్యంతరము. బాహ్యముకూడ వైదికమని తాంత్రి
కమని రెండువిధములు. మూర్తిభేదమున వైదికమునందే
రెండువిధములు. వేదదీక్షాసమన్వితులు వైదికమును చేయ
వలయును. తాంత్రికదీక్షాయుక్తులు తాంత్రికము నాచరింప
వలయును. ఈపూజా రహస్యమును తెలియక విపరీతముగా
ప్రవర్తించువాడు పతితుడగును. ముందుగా వైదికమునువినుము.
నీ విప్పుడు చూచిన సర్వశక్తి సమాయుక్తమగు పరాత్పర
రూపమును నిత్యము పూజింపవలయును. నమస్కరింపవల
యును. ధ్యానింపవలయును. స్మరింపవలయును. దంభాహం
కార రహితుడై తత్పరుడై తద్యాజియై తచ్ఛరణుడై, తన్మన
స్కుడై తద్ధ్యానము చేయవలయును. యజ్ఞతపోదానాదులచే
ఆరూపమునే అనుసంధానింపవలయును. ముముక్షువగువాడు
ధర్మమునకై వేదము నాశ్రయింపవలయును. వేదధర్మమును
పరిత్యజించి ఇతరము నాశ్రయించువాడు పంక్తిగ్రాహ్యుడు
కాడు. వామకాపాలిక కౌలభైరవాద్యాగమములు మోహ

నాస్తికులు శిష్యులచే రచింపబడినవి. వాని ననుసరింపరాదు. యజ్ఞశాపమున భృగుశాపమున దధీచిశాపమున దగ్ధులైన వేదమార్గబహిష్కృత బ్రాహ్మణులు ఉద్ధరింపబడుటకై, శైవ వైష్ణవ సౌర శాక్త గాణపత్య ప్రభృత్యాగమములు ప్రణీతములైనవి. వానియందును వేదావిరుద్ధమైన వచనమును స్వీకరింపవచ్చును.

వేదాధికారములేని మానవుడు తంత్రాధికారమును పొందును. మూర్తియందుకాని స్థండిలమునకాని సూర్యచంద్ర మండలమునగాని, జలమున, బాణలింగమున, యంత్రమున, మహాపటలమున, హృదయాంభోజమున, పరాత్పరురాలగు, సగుణకరుణాపూర్ణతరుణి, అరుణారుణ, సౌందర్యసార, సీమాతీతసర్వావయవసుందర, శృంగారరస సంపూర్ణ, భక్తార్తిభంజని, కాతర ప్రసాదసుముఖి, చంద్రఖండశిఖండిని, పాశాంకుశ వరాభీతిధర ఆనందరూపిణి, అగు, శ్రీదేవిని ధ్యానించి నానా విధోపచారములచే పూజింపవలయును. ఆంతర పూజాధికారము కల్గునంతవరకు ఈ బాహ్యపూజ నాచరింపవలసినదే. ఉపాధిరహితమైన సంవిత్తే నేనే. నాదూపమైన సంవేదనమందు చిత్తమును స్థాపింపవలయును. సంవిద్రూపాతిరిక్తమగునదంతయు మిథ్య. సంసారనాశనమునకై ఆత్మరూపిణి అగు శ్రీదేవిని, యోగయుక్తుడై ధ్యానింపవలయును.

బాహ్యపూజావిస్తారమును మరల చెప్పెదను. సావధానముగా వినుము. ప్రాతఃకాలమున మేల్కొని తనశిరస్సునందు ఉజ్వల పద్మమును సంస్మరింపవలెను. ఆసముజ్వల పద్మములో తనసమీపమునందు కర్పూర సదృశుడైన శ్రీ

గురువును భావింపవలయును. సుప్రసన్నుడైన శ్రీగురువును సంస్మరించి దేవీరూపమగు కుండలిని స్మరింపవలయును. "ప్రథమ ప్రయాణమున ప్రకాశమానయై ప్రతి ప్రయాణమున అమృతాయమానయై సుషుమ్నా పదవిలో సంచరించునట్టి ఆనందరూప అబలను శరణు పొందెదను" అని ధ్యానించి కుండలినీ శిఖామధ్యమున సచ్చిదానందరూపిణి అగు నన్ను ధ్యానింపవలయును. అనంతరము శౌచాది క్రియలను సమాప్తి పొందింప వలయును. పిమ్మట అగ్నిహోత్రహోమము నొనరించి హోమాంతమందు పూజాసంకల్పము చేయవలయును. భూతశుద్ధి, మాతృకాన్యాసము, హృల్లేఖా మాతృకాన్యాసము నిత్యము సమాచరింపవలయును. మూలాధారమున హకారమును, హృదయమున రకారమును, భ్రూమధ్యమున ఈకారమును, శిరమున హ్రీంకారమును, న్యసింపవలయును. ఆయా మంత్రోదితములైన ఇతరన్యాసములను కూడ ఆచరింపవలయును. బ్రహ్మ, విష్ణు రుద్రేశ్వరసదాశివులు పంచమహాప్రేతములు శ్రీదేవి పాదమూలము నాశ్రయించి యుందురు. వారు పంచభూతాత్మకులు. అచట శ్రీదేవి అవ్యక్తచిద్రూపిణియై యున్నది. శ్రీదేవికి వారు విమర్శత్వమును పొందిరి. అట్టి పంచప్రేతాసనాసీన అయిన శ్రీదేవిని హృదంభోజమున ధ్యానింపవలయును. మానసోపచారములతో పూజించి జపించి ఆజపమును శ్రీదేవి కర్పింపవలయును. అర్ఘ్యస్థాపనము, పాత్రాసాదనము, పూజాద్రవ్యములు, తగిన ప్రదేశములందుంచుకొని వానిని పరిశుద్ధియొనర్చి, దిగ్బంధ మొనర్చి

గురువందనము చేసి, అనుజ్ఞను స్వీకరించి, బాహ్యపీఠమందు హృదయభావిత దివ్యమనోహర సుందరరూపముకల శ్రీదేవిని ఆవాహింపచేయ వలయును. అనంతరము భక్తితో పాద్యాద్యుపచారముల నాచరించి ఆవరణపూజ చేయవలయును. ప్రతిదినమును ఆవరణపూజ చేయుట కశక్తులైనచో శుక్రవారమునైన ఆవరణార్చన చేయవలయును. శ్రీదేవీ ప్రభాపటలవ్యాప్త మైనట్లుగా త్రైలోక్యమును భావింపవలయును. యథావిధి పూజచేయుచు సహస్రనామములతో కవచసూక్తములతో దేవి అథర్వశిరోమంత్రములతో మహావిద్యా మహామంత్రములతో మాటిమాటికిని జగద్ధాత్రి, శ్రీదేవీ క్షమాపణము కోరుకొనవలయును. నృత్యగీతాదులతో సంతోషపెట్టవలయును. వేద పారాయణములు పురాణవాచనములు ప్రతిపాదింప వలయును. సువాసినీపూజ యొనర్చి దేవీబుద్ధితో బ్రాహ్మణాదుల భుజింపచేసి తన హృదయమునందు మరల శ్రీదేవిని ప్రతిష్ఠితము చేసుకొనవలయును. హృల్లేఖ సర్వమంత్రములకును నాయిక. హృల్లేఖాదర్పణమున శ్రీదేవి నిత్యము ప్రతిబింబించును. శ్రీగురువును పూజించి కృతకృత్యత్వమును పొందవలయును. ఇట్లు పూజించుసాధకుడు దేహాంతమున మణిద్వీపమును పొందును. ఆతడు శ్రీదేవీస్వరూపుడు. దేవతలాతని వందింతురు. అధికారానురూపముగా నాపూజన మొనర్పుము. నీకు కృతార్థత్వము కలుగును.

ఈ శ్రీదేవీగీతాశాస్త్రమును అభక్తునకు అశిష్యునకు ధూర్తునకును జెప్పరాదు. అనర్హునకు దీని ప్రకాశము చేయుట

మాతృవక్షోజోద్ఘాటనమగును. భర్తృడు శిష్యుడు జ్యేష్ఠ పుత్రుడు సుశీలుడు సువేషుడు శ్రీదేవి భక్తిభరితాంతరంగుడు ఈగీతోపదేశాధికారి. ఇట్లుపదేశించి శ్రీదేవి యచటనే యంత ర్హితురాలయినది. దేవి దర్శనమున దేవతలందరును అపార ముదమును వహించినారు.

యత్రాస్తి భోగో న చ తత్ర మోక్షః
యత్రాస్తి మోక్షో న చ తత్ర భోగః
శ్రీసుందరీసేవనతత్పరాణాం
భోగశ్చ మోక్షశ్చ కరస్థ ఏవ॥

శ్రీదేవీసముపాసనమె మానవునకు సంసారసాగర తరణోపాయము. శ్రీతత్త్వము బ్రహ్మతత్త్వము నొకటి. చక్కని యర్హత కలిగినప్పుడె శ్రీఉపాసనామతి యుదయించును. శక్తివిలాసమును ప్రతిపాదించు గ్రంథము లనేకములున్నవి. వానివలన విషయమును దెలియుట ఉచితము. శక్త్యుపాసనము దేశ దేశాంతరములందు వ్యాపించియున్నది. యోగ్యసంప్ర దాయములందే శ్రీ ఉపదేశమును పొందవలయును. అట్టి సంప్రదాయము భారతభూమియందె నిలచియున్నది. అట్టి దైన ఉత్తమకళ్యాణదేశికుని సన్నిధానమున శ్రీముఖ మంత్రరాజమును గ్రహించి సాధకుడు చక్కగా జపింపవల యును. దీక్ష శ్రీవినయసంపాదకము. దీక్షాపవిత్రుడైన సాధ కుడు శ్రీప్రకాశము ననుభూతిలో తెలియగలడు. దేవ్యర్చ నము నానావిధములనున్నను దక్షిణాచార పద్ధతియందే

సాధకుడు అఖిలాండములగల వాడుగు కావలయును. అప్పుడాతనికి చక్ర తత్త్వము గోచరము కాగలదు. శ్రీదీక్షా పవిత్రతవలన సాధకుడు తన దేహమును చక్రముగా భావించి అంతర్యాగ మొనరించును. ఇదియె తరణోపాయము.

విష్ణుమాయాస్వరూపిణియగు శ్రీదేవి సర్వభూతము లందును చేతన యనబడుచున్నది. ఆ చేతన శ్రీజగమంతయు నిండియున్నది. బుద్ధి, నిద్ర, క్షుధ, ఛాయ, శక్తి, తృష్ణ, క్షాంతి, జాతి, లజ్జ, శాంతి, శ్రద్ధా, కాంతి, లక్ష్మి, వృత్తి, స్మృతి, దయ, తుష్టి, మాతృ, భ్రాంతిరూపములతో ప్రకాశించుచున్నది. ఆయా స్వరూపముల నారాధించుట శ్రీదేవి నారాధించినట్లు యగును. దయాసత్యశౌచాదులు లేక ఎంతగా ప్రార్థనలొనర్చినను ఫలము లేదు. కావున సాధకుడు సత్యదయాశక్తి బుద్ధిజాత్యాదిభావములతోనుండు శ్రీశక్తినారాధింపవలయును. ప్రపంచగతి ప్రసారము పొందుచున్న మానవుడు ప్రపంచ ధర్మస్వరూపముననున్న శ్రీదేవి నారాధించి ధన్యుడగును.

శ్రీదేవీం నత్వా ధ్యాయే స్వపరిస్పందసుందరీం
నిఖిల నిగమవచోముద్రాగలాభావాస్పదాంపరాం॥
శ్రీదేవీమతిచింతయా మనసిజప్రధ్వంసిరూపోహరః
దృష్ట్వా తాన్ సతతం విభాస్యతి గతి క్రీం రూపం సదా భావయే
యోనోర్ధ్వగతరంగగంగపవినాభాసం మదీయం మనః
తత్త్వసంగ్రహాలాలసం పరిలసద్భావాదిభూషాస్పదం॥

శ్రీ

బ్రహ్మీభావమఖండమాద్యమఖిలం శబ్దాఖ్యమూర్జస్వలం
ప్రఖ్యోపాఖ్యవిధావిభావితమహం యంత్రాత్మతామాగతం
దేవీరూపముపాత్తరాసమబుధాహంకారనాశాత్మకం
కళ్యాణం గురుమాత్మనీనమనిశం స్వాభిన్నమారాధయే॥

శ్రీదేవీం మనసా విభావ్యనిరతం సోహం సముద్యోగవాన్
దేవీరూపమఖండవిశ్వమనిశం ధ్యాయామి దేశీధియా
విశ్వారాధనమాత్మనా కలయితుర్నాస్తి క్షతిః కాపి చే
త్వాప్తోదీరితభారతీమధురతాప్యాత్మశ్రియోలాసికా॥

"కళ్యాణస్తవము"



భారతీ ప్రెస్, తెనాలి.